

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 226 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, నవంబర్, 19, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## ఢిల్లీలో ప్రమాదకరస్థాయికి వాయు కాలుష్యం...

# స్టేజ్-4 ఆంక్షలు

- దేశ రాజధాని ఢిలీలో క్షీణిస్తున్న గాలి నాణ్యత
- నేటి నుండి మరి కొన్ని ఆంక్షలు అమలు..!
- తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ పాఠశాలల తరగతులు ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని సీఎం ఆదేశం...

ఢిల్లీ,నవంబర్,18 : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ ప్రమాదకర స్థాయికి చేరుకోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ (సీఏక్యూఎం) తాజాగా మరిన్ని కఠిన ఆంక్షలు అమలు చేయాలని నిర్ణయానికి వచ్చింది. ఢిల్లీ - ఎన్‌సీఆర్ పరిధిలో గ్రేటెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్‌ఏపీ)-4 కింద మరిన్ని నిబంధనలను సోమవారం నుండి అమలు చేయనున్నట్లు వెల్లడించింది. ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ రాత్రి 7 గంటల సమయానికి 457కి పెరుగుతోంది. దీంతో తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ ఢిల్లీలోని పాఠశాలల్లో కేవలం ఆన్‌లైన్ తరగతులే నిర్వహించను న్నట్లు సీఎం అతిశీ ప్రకటించారు. నేటి నుండి అమలు అవుతు న్న నిబందనలు ఇవి ఢిల్లీలోకి ట్రక్కుల (నిత్యావసర వస్తువులు, సర్వీసులు అందించే ట్రక్కులు మినహా) కు ప్రవేశాన్ని నిలిపివేస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## ఎలక్ట్రిక్ వాహనాలపై రెండేళ్లపాటు

## రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీల

# మినహాయింపు

- తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన.. ఎలక్ట్రిక్ వాహనదారులకు బంపరాఫర్
- 100 శాతం ఉపశమనం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం
- డిసెంబర్ 2026 చివరి వరకు అవకాశం
- ద్విచక్రవాహనాలతో పాటు కార్లు, ట్యాక్సీలు, క్యాబ్‌లు సహా అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు వర్తింపు
- కాలుష్య నియంత్రణే లక్ష్యంగా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం...



**హైదరాబాద్,నవంబర్18,తెలంగాణ పత్రిక:** ఎలక్ట్రిక్ వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. 2026 చివరి దాకా అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ ట్యాక్స్‌ను మినహాయిస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో కొనుగోలు చేసే అన్నిఎలక్ట్రిక్ వాహనాలపై రిజిస్ట్రేషన్ ఫీజు 100శాతం మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కాలుష్య నియంత్రణే లక్ష్యంగా ఈ కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు గతంలో ఉన్న పరిమితులను రద్దు చేసి మరో రెండేళ్ల వరకు ట్యాక్స్‌లను రద్దు చేస్తూ జీవోను కూడాజారీ చేసింది.
దీంతో ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు, కార్లు, ట్యాక్సీలు, క్యాబ్‌లు,ఆటోరిక్షాలు,తేలికపాటి రవాణా వాహనాలు, బస్సుల కొనుగోలు చేసిన వారికి భారీ ఉపశమనం లభిస్తుంది. రాష్ట్రంలో కొనుగోలు చేసిన ఎలక్ట్రిక్ ట్రాక్టర్లకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుంది.
సోమవారం నుంచి రాష్ట్రంలో నూతన ఈవీ పాలసీని అమలు చేయడంపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ తరహాలో హైదరాబాద్‌లో కాలుష్యాన్ని నివారించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. సోమవారంనుంచి ఎలక్ట్రిక్ వాహనాల నూతన విధానం అమల్లోకి వస్తుందని వెల్లడించారు. అన్ని రకాలఎలక్ట్రిక్ వాహనాలపై 100శాతం పన్ను మినహాయింపులు ఉంటాయని వివరించారు. ఇకడిసెంబర్ 31,2026 వరకు తెలంగాణలో కొనుగోలు చేసి రిజిస్టర్ చేసిన ఎలక్ట్రిక్ బస్సులపై లైఫ్ టైమ్ రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి ఉపశమనం ఇవ్వనున్నట్టు పొన్నం ప్రభాకర్ వివరించారు. అయితే ఈ బస్సులను తప్పనిసరిగా నడపాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.
టీజీఆర్టీసీ బస్సులతో పాటు తమ సొంత ఉద్యోగుల రవాణా కోసం కంపెనీలు కొనుగోలు చేసే ఎలక్ట్రిక్ బస్సులకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అయితే ప్రైవేటు కంపెనీలు వాణిజ్య అవసరాల కోసం ఎలక్ట్రిక్ బస్సులను ఉపయోగిస్తే ప్రయోజనాలు దక్కవని క్లారిటీ ఇచ్చారు. అలాగే కాలుష్య స్థాయిలను నియంత్రించేందుకు హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న మూడు వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రూ.10 లక్షల లోపు ధరతో కారు కొనుగోలు చేసినవారికి రూ.1.40 లక్షల నుంచి రూ.1.90 లక్షల దాకా ట్యాక్స్‌మిగులుతుంది. ఇక బైక్‌లు, కార్లకు రిజిస్ట్రేషన్ ఫీజు రూపంలో రూ.1500-రూ.2,000 వరకు మిగులుతుంది.

## హైదరాబాద్‌లో

# ఐటీ దాడులు

- రూ. 300 కోట్ల విలువైన భూమిని అమ్మిన కంపెనీ
- లెక్కల్లో చూపకపోవడంతో ఐటీ అధికారుల రెయిడ్




**హైదరాబాద్,నవంబర్,18, తెలంగాణ పత్రిక :**
హైదరాబాద్‌లోని ఓ రియల్ ఎస్టేట్ సంస్థలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. సోమవారంఉదయం నగరంలో మూడుచోట్ల ఏకకాలంలో రెయిడ్స్ చేశారు. ఇటీవల జరిగిన విలువైన భూమి అమ్మకానికి సంబంధించిన సొమ్మును లెక్కల్లో చూపకపోవడంతో అధికారులు ప్రస్తుతం సోదాలు చేపట్టినట్లు తెలుస్తోంది. సిటీకి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ స్వస్తిక్ గ్రూప్ కార్యాలయంలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. షాద్ నగర్‌ప్రాంతంలో రూ.300కోట్లవిలువైన భూమిని మల్టీ నేషనల్ కంపెనీకి అమ్మింది. అయితే, ఈ లావాదేవీకి సంబంధించిన సొమ్మును స్వస్తిక్ గ్రూప్ తన బ్యాలెన్స్ షీట్ లో చూపించలేదు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఐటీ అధికారులు తాజాగా స్వస్తిక్ గ్రూప్ యజమానులు కల్పన రాజేంద్ర, లక్ష్మణ్‌ల నివాసాలతో పాటు షాద్ నగర్, చేవెళ్ల, బంజారాహిల్స్ లోని ఇళ్లు, ఆఫీసులలో తనిఖీలు చేపట్టారు.

## అదానీ ప్రయోజనాల కోసమే

# బీజేపీ 'ఏక్ హై తో సేఫ్ హై'

## మీడియా సమావేశంలో రాహుల్

న్యూఢిల్లీ,నవంబర్ 18: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఏక్ హై తో సేఫ్ హై' నినాదంపై కాం గ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శలు ఎక్కుపెట్టారు. మహారాష్ట్ర ప్రయో జనాల కంటే బిజినెస్ టైకూన్ గౌతమ్ అదానీ ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమని అన్నారు. నవంబర్ 20న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారంనా డిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడారు. తన వాదనకు బలం చేకూర్చే రెండు పోస్టర్లను ఆయన ప్రదర్శించారు.
మొ దటి ఫోటోలో ప్రధాని మోదీ, అదానీ ఉన్నారు. దానిపై 'ఏక్ హై తో సేఫ్ హై' అనే క్యాప్షన్ ఉంది. ఒకరితో ఒకరు కలిసి ఉన్నంత వరకూ వారిద్దరూ సేఫ్‌గా ఉంటారని రాహుల్ ఈ ఫోటోపై వ్యాఖ్యానించారు. సురక్షితం గా(సేఫ్) ఉండటం అంటే ముంబై సంపదకు సంబంధిం చిన విషయమని, బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వం మద్దతుతో ఆ సంపదను అదానీ టార్గెట్ చేసుకున్నారని ఆరోపించారు.




# ఇద్దరు గుజరాతీలది దోపిడి ప్లాన్..

- మోదీ, అదానిపై సీఎం రేవంత్ ఫైర్
- రాష్ట్రాన్ని కోవర్ట్ ఆపరేషన్ల అడ్డా చేశారు
- ఆదమరిస్తే.. ఆర్థిక రాజధాని ఆగమైతదన వ్యాఖ్య
- 12 కోట్ల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న.. ఇది ఎన్నిక కాదు.. ధర్మయుద్ధం
- మూడు రాష్ట్రాల్లో గ్యారెంటీలు అమలు చేశాం
- పుణెలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్



**ముంబయి,నవంబర్ 18:**
ఇద్దరు గుజరాతీలు దేశంలోనే రెండో అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రను దోచుకునేందుకు ప్లాన్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇవాళ పుణెలోఆయన మీడియాతో మాట్లాడారు. దేశ ఆర్థిక రాజధాని ముంబై అడ్డాగా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ..కోవర్ట్ ఆపరేషన్‌తో మహారాష్ట్రను విద్రోహుల అడ్డాగా మార్చారని అన్నారు. 11 ఏండ్లలో మహారాష్ట్రకు మోదీ సర్కారు చేసిందేమీ లేదని అన్నారు. ఒకప్పుడు అంబానీ, అదాని కోసం పనిచేసేవారని,ఇప్పుడు కేవలం అదానీ కోసమే పనిచేస్తున్నారంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లలో గ్యారెంటీలన్నీ అమలు చేశామని పునరుద్ఘాటించారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఓ కమిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్ వస్తే తాను సచివాలయంలో కూర్చోబెట్టి ప్రతి విషయాన్ని గణాంకాలతో సహా వివరించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తప్పుని నిరూపిస్తే క్షమాపణ కోరుతానని అన్నారు. అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారని, తాము రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని, శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌కు మంత్రి పదవులు ఇస్తేఆయనను మోదీకి గులాంగా మారారని ఆరోపించారు.

## ఆరు గ్యారెంటీల అమల్లో

# రేవంత్ రెడ్డి డకౌట్..

### - విమర్శించిన హరీశ్‌రావు

**హైదరాబాద్,నవంబర్18,తెలంగాణ పత్రిక :**
కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి డకౌట్ అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పేదోళ్ల ఇండ్లు కూలగొట్టడమే రేవంత్ హిట్ వికెట్‌అని పేర్కొన్నారు. తుర్కయాంజల్ జేబీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గెలిచినటీం కాదు, ఓడిపోయిన టీం కూడా బాగాఆడారు. గెలుపోటములు చాలా సహజం. భవిష్యత్తులో గెలుపు కోసం పోరాటం చేయాలి. ఆరు గ్యారెంటీలు బంద్ పెట్టి మూసీ దుకాణం మొదలు పెట్టిండు రేవంత్ రెడ్డి. 31 ఎస్టీపీలు, రూ. 3800 కోట్లతో మూసీ అభివృద్ధిని కేసీఆర్ ప్రారం భించాడు. కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను రూ. 1100 కోట్లతో మూసీలో పోయాలని ప్లాన్ చేశారు. మూసీ శుద్ధి చేయాలంటే గోదావరి నీళ్లు తేవాలి. అంతేగాని గరీబోళ్ల ఇల్లు కూలగొట్టడం కాదు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అంటే బీఆర్ఎస్ ఊరుకోదు అని హరీశ్‌రావు హెచ్చరించారు.



## ఎవరు అడ్డుపడినా దేశంలో

# కులగణన జరిగి తీరుతుంది

### బీసీ బీజేపీ నేతలకు మంత్రులు పొన్నం, సీతక్క కీలక సూచన

**హైదరాబాద్,నవంబర్18,తెలంగాణ పత్రిక :**
మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో తెలంగాణ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం దేశంలో ఎవరు అడ్డుపడినా కులగణన జరిగి తీరుతుందని అ న్నారు. ప్రధాని మోడీ, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అడ్డువచ్చినా ఆగదని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే సీఎంరేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ కులగణన ప్రారంభమైందని.. ఇది దేశానికే ఆదర్శంగా నిలుస్తోం దని అన్నారు. ఇప్పటికే 50 శాతం సర్వే కూడా పూర్తయిందని తెలిపారు. ప్రజలే ముందుకు వచ్చి సర్వేలో తమ వివరాలు చెబుతున్నారని అన్నారు. అధికారులను ఇంటికి ఆహ్వానించి మరీ వివరాలు ఇస్తున్నారని చెప్పారు. ప్రజలంతా సహకరిస్తుంటే కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.
మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లు



అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ఐక్యత కాంగ్రెస్ నేతలు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తుచే శారు. రాజుర నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం ఖాయ మని జోస్యం చెప్పారు. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహారాష్ట్రలో నూ కాంగ్రెస్ కూటమి కులగణన చేస్తుందని హామీ ఇచ్చారు.
'సామాజిక న్యాయాన్ని కాంక్షించే బీసీ బీజేపీ నేతలు ఆ పార్టీ నుంచి బయటకు రండి..మేమెంతో మాకు అంత నిజం చేసుకోవడానికి బీజేపీ నాయకత్వాన్ని ప్రశ్నించండి' అని మంత్రులు పిలుపునిచ్చారు. హిందూ, ముస్లింల పేరుతో ప్రజలను చీల్చి బీజేపీ రాజకీయాలు చేస్తుందని అన్నారు.

## మేనిఫెస్టోలో లేకపోయినా

# మూసీ ప్రక్షాళన చేస్తున్నాం

### - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్,నవంబర్18,తెలంగాణ పత్రిక్:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళనపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎన్ని కల మేనిఫెస్టోలో లేకపోయినా తాము మూసీ నది ప్రక్షాళన చేపడుతున్నామని అన్నారు. మూసీ నది మురికి వలన ఆ నది పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పం టలు విషంగా మారాయని.. కాబట్టి మూసీని శుద్ధి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మూసీ నది ప్రక్షాళన చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుందని ఓర్వలేక బీఆర్ఎస్, బీజేఏనేతలు ప్రక్షాళనకు అడ్డుపడుతన్నారని మండి పడ్డారు. మూసీ పరివాహక ప్రాంతాలు బాగు పాడకూడదా.. ఖర్మకు వదిలేయాలా అని కోమటిరెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేకపోతే అప్పు చేసైన సరే మూసీని బాగు చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు మూసీ ప్రాంతాల్లో నిద్రించి దానిని గొప్పగా చెప్పుకుంటున్నాయి కాని, సకల సదుపాయాలు ఏర్పాటు చేసుకొని బస చేసినట్టు బీజేపీ నేతలు డ్రామాలు ఆడారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్రమ శిక్షణకు మరో పేరు ఎన్ సి సి

### -భారత్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-**క్రమ శిక్షణకు మరో పేరు ఎన్ సి సి అని భారత్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పపహడ్ గ్రామంలో భారత్ ఇంజనీర్ కలశాల ఏన్ సి సి ఆద్వర్యంలో స్కూల్ ఆవేర్ నేస్ ప్రోగ్రామ్ సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు ఎన్ సి సి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు అదేవిధంగా ట్రాఫిక్ రూల్స్ ఏ విధంగా పాటించాలి . అని,నేటి సమాజంలో సోషల్ మీడియా ప్రభావం విద్యార్థుల పైన,సమాజం పైన ఏ విధంగా ప్రభావం చూపుతో వివరించారు. అంతేకాకుండా విద్యార్థులకు సమాజం పట్ల ఏ విధంగా ఉండాలి భవిష్యత్తులో విద్యార్థులు ఎలా నేర్చుకోవాలి అనే అంశాల పైన మోటివేషన్ క్లాసులు వివరించారు. ఎన్ సి సి విద్యార్థులకు వివిధ రకాలైన ఉమెన్ ఎంపవర్మెంట్ పైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలో ఎన్ సి సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి శ్రమదాన కార్యక్రమం,అదేవిధంగా గ్రామంలో ఏ విధంగా అయితే పచ్చదనం పరిశుభ్రత పైన గ్రామ ప్రజలకు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య,ఉపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్,ఆనంద్ కుమార్,కల్పన ,పారిజాత,పాఠశాల చైర్మన్ బూడిద మంజుల బాల్ రెడ్డి,మాజీ స్కూల్ చైర్మన్ సిపిఎం మండల కమిటీ సభ్యులు పల్లపు విగ్నేష్,సిపిఎం గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాస్,భారత్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ సి సి ఇన్చార్జి ప్రవీణ్ చౌహన్,భారత్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ సీ సి ఫార్మసీ ఇంచార్జ్ రేచల్ ఎన్ సీ సీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వల్బాపూర్ లో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సు పాస్ ల పంపిణీ..

### -హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్..



**హుజురాబాద్ నవంబరు 18 (తెలంగాణ పత్రిక)**వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో యువ నేత ఎట్టెప్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ హాజరై,80 మంది దివ్యాంగులకు బస్సు పాసులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో 50 శాతం సబ్సిడీతో రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూ,ప్రతి ఏటా బస్సు పాసులను అందజేయడం జరుగుతుందని, సురక్షితమైన రవాణా సౌకర్యం కోసం, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సూపర్ లగ్జరీలలో లేదని, కావున సూపర్ లగ్జరీ బస్సులలో కూడా 50శాతం సబ్సిడీతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించవచ్చునని, ఆర్టీసీ లాభాల బాటలు ప్రయాణించడానికి, ప్రజలందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి మీ గమ్యాన్ని సురక్షితంగా చేరాలన్నారు. దివ్యాంగులకు బస్సు పాస్ ల కోసం హుజురాబాద్ కు రానక్కర్లేకుండా, వల్బాపూర్ గ్రామంలో ఇవ్వడానికి ఏర్పాట్లు చేసిన, మహేష్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దివ్యాంగులు మాట్లాడుతూ.. దివ్యాంగులకు శ్రమ లేకుండా ఊర్లో బస్సు పాసులు అందజేయడానికి సహకరించిన మహేష్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వల్బాపూర్ గ్రామంలో బస్సు పాసుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కి శాలువా కప్పి, ఘనంగా సన్మానించి,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ దివ్యాంగుల బస్సు పాసుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ డిపో ఉద్యోగి తాళ్లపల్లి శ్రీనివాస్, మారముల కొమురయ్య, దొమ్మటి రాయమల్లు,కామెడీ శ్రీపతిరెడ్డి, న్యాలి సంపత్, సత్యనారాయణ, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ లేని ఎఫ్ సి ఐ మిల్లులపై చర్యలు తీసుకుంటాం

### జిల్లా ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీనాథ్



**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**బీమహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోనీ ఎఫ్ సి ఐ మిల్లుల,యాజమాన్యాలు ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే, ఆ మిల్లర్లపై, చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారి శ్రీనాథ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. మిల్లుల యజమానులకు పలుమార్లు ఈ అంశంపై, హెచ్చరించినప్పటికీ, పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, మిల్లర్ల తీరు చూస్తుంటే, ప్రభుత్వ ధాన్యం నిల్వ ఉంచే గోదాంలలో ఏ అగ్ని ప్రమాదం జరిగినా, మాకేం సంబంధం అన్నట్లుగా, ఉండడం బాధాకరమన్నారు. ప్రభుత్వ కొనుగోలు చేసిన ధాన్యాన్ని, ఎఫ్ సి ఐ మిల్లులు బియ్యం చేసి తిరిగి ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం తిరిగి ప్రజలకు అందించడం జరుగుతుంది. కానీ ఎఫ్ సి ఐ మిల్లర్స్ ప్రభుత్వ నిబంధనలకు నీళు పోస్తూ, వారి ఇష్టానుసారంగా ప్రభుత్వం కొనుగోలు చేసి ఎఫ్ సి ఐ మిల్లులకు పంపిన ధాన్యానికి భద్రత లేకుండా పనిచేస్తున్న మిల్లు యజమానులకు త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఎఫ్, సి ఐ మిల్లుల యజమానులు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఫైర్ సేఫ్టీ ని వారి మిల్లులో ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు, లేనియెడల నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న మిల్లు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడ బోమని ఆయన హెచ్చరించారు.

# వరంగల్ ఎన్ఐటి ని సందర్శించిన మోషన్ కాలేజీ విద్యార్థులు

### విద్యార్థులు ఆలోచన శక్తిని పెంచడానికి క్షేత్ర సందర్శన మోషన్ కాలేజ్ చైర్మన్ వద్లకొండ వేణు గోపాల్ గౌడ్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)** విద్యార్థులలో ఆలోచన శక్తి పోటీ తత్వాన్ని పెంచేందుకై మోషన్ కాలేజీ విద్యార్థులు దేశంలోనే ప్రతిష్టాత్మకమైన వరంగల్ ఎన్ఐటి సందర్శించడం జరిగిందని మోషన్ కాలేజ్ చైర్మన్ వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. భారత దేశంలో పేరొందిన ఐఐటి ఎన్ఐటీ లలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉంటుందని అన్నారు. దేశంలో 23 ఐఐటీలు, 31 ఎన్ఐటీలు కలవు అని వీటిలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు భారతదేశంలో గానీ, ప్రపంచ వ్యాప్తంగా గాని పెద్ద కంపెనీ లలో ఎక్కువ మొత్తం ప్యాకేజీలతో జాబ్ లు వస్తున్నవి అని తెలిపారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులలో సృజనాత్మకత, పోటీతత్వం ఆలోచన శక్తి పెంపొందుకై వరంగల్ ఎన్ఐటి కి విద్యార్థులు తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనూజ్ కపూర్, సాహిల్ కత్యాల్, సురేందర్, రామన్, అవినీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు రహదారిలో ప్రమాదకర బావి పూడ్చివేత

### పనులు దగ్గరుండి మట్టి పోయించిన పోలీసు అధికారులను సన్మానించిన ఎమ్మెల్యే.





కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 18. (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం- కొండగట్టు వెళ్లే రహదారి మార్గమధ్యం లో గల ప్రమాదకరమైన బావినీ పూడ్చివేత సోమవారం రోజున పూర్తి అయినది ఇట్టి పనులను దగ్గరుండి చూసుకొన్న మల్యాల సిఐ నీలం రవి మరియు ఎస్సై సౌడం సందీప్, నరేష్ లను అలాగే బావి పూడ్చివేతకు సహకరించిన బావి యాజమానిని సన్మానించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వచ్ఛందంగా పూడ్చివేతకు ఓప్పుకొన్న బావి యాజమానికి బోరు వేపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి నాయకులు గాజుల శంకర్, అంజగౌడ్, తిరుమలేష్, అజయ్ గౌడ్,బర్ల లింగయ్య,గోల్కొండ రాజు,రమేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు ఆపండి..

### ముంపు బాధితుల ప్రాణాలు కాపాడండి.. నల్లబెల్లి తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత



**నర్సంపేట నవంబర్18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలంలోని రంగాయ చెరువు, ఎర్ర చెరువులతో రిజర్వాయర్ చేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరుతూ నల్లబెల్లి తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. రిజర్వాయర్ ఏర్పాటుతో దాదాపు 10పైగా తండాలు కాలగర్భంలో కలిసిపోయే అవకాశం ఉన్నట్లు రంగాయ చెరువు రిజర్వాయర్ వ్యతిరేక పోరాట కమిటీ బాధ్యులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత కొన్ని నెలలుగా వివిధ పద్ధతుల్లో తమ నిరసనను వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా గ్రూపుగా చేరిన ముంపు గ్రామాల ప్రజలు నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తమ ఆందోళనను చేపట్టారు. ఈ క్రమంలోనే తహశీల్దార్ కి తమ ఆవేదనను వినతిపత్రం రూపంలో అందజేశారు. నల్లబెల్లి మండలం గోవిందాపూర్ శివారులోని రంగాయ, ఎర్ర చెరువులను కలిపి 1టీ.ఎం.సీ నీటి నిల్వ సామర్థ్యం గల రిజర్వాయర్ ని రూ. 305 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం సంకల్పించినట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ రిజర్వాయర్ ఏర్పాటుతో శివారు గ్రామాలైన పాత గోవిందాపురం, కొత్త గోవిందాపురం, లైన్ తండా, ముదుచెక్కలపల్లి, ఎర్ర చెరువు తండ, బుల్యతండ, కొండాపురం, మురళి నగర్, గణేష్ నగర్, ఆసరవెల్లి, లక్ష్మి తండ గ్రామాలతో పాటుగా 3194 ఎకరాల భూమి, ముంపుకు గురై సుమారు 10 వేల మంది ప్రజల నిల్వ నీడ లేకుండా పోయి నిర్వాసితులు గా మారే ప్రమాదం ఉన్నట్లు స్పష్టం చేశారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చేయాలి

### కలెక్టర్ కు వినతి...కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 18:**బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పెండింగ్ లో ఉన్న 175 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ఎంపికైన విద్యార్థులకు ప్రవేట్ పాఠశాలలో అడ్మిషన్ అవకాశం కల్పించిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల అధికారులు. అట్టి ఎంపికైన బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాల కాలం నుండి నిధులు రాలేకపోవడంతో సంబంధిత ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, డ్రస్సులు పంపిన విషయంలో చొరవ తీసుకోవడం లేదు కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు మంజూరు చేసి అర్హులైన విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కంభంపాటి శంకర్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి నరేష్ లు ఉన్నారు.

## 1వ వార్డ్ లో అభివృద్ధి పనులు ప్రారంభించిన

# కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

### ఎమున్సిపల్ నిధుల నుండి 20 లక్షల రూపాయల నూతన సీసీ రోడ్ల పనుల ప్రారంభం



**నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**1) గుంటి సంజీవ ఇంటి నుండి కొల్లాపురం రాజేష్ ఇంటి వరకు సీసీ రోడ్డు. 2) గద్దె కనకయ్య ఇంటి నుండి వరికల భాస్కర్ ఇంటి వరకు సీసీ రోడ్డు. 3) సాధబోయిన రమేష్ ఇంటి నుండి నంది ఉపేందర్ ఇంటి వరకు సీసీ రోడ్డు.. 4) గుంటి సురేందర్ ఇంటి నుండి ఎండి ముషరద్ ఇంటి వరకు సీసీ రోడ్డు..వార్డు ప్రజల చేత కొబ్బరికాయలు కొట్టించి.. సీసీ రోడ్ల పనులు వేగవంతం చేసి..ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్ ను కోరిన స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం . ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసినారు.. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణి లో అంబులెన్సు కోసం దరఖాస్తు



**కొడిమ్యాల మండలం. తెలంగాణ పత్రిక. నవంబర్ 18.**జగిత్యాల లో సోమవారం జరిగిన ప్రజావాణి లో కొడిమ్యాల మండలం మరియు గ్రామీణ ప్రాంతాల నివాసితుల కోసం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి మచ్చ రాజు కుమార్ అంబులెన్సు కోసం దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా రాజు కుమార్ మీడియా తో మాట్లాడుతూ, మేజర్ గ్రామపంచాయతీ అయిన కొడిమ్యాల మండలం చుట్టూ 24 గ్రామాలు ఉన్నాయి. మారుమూల గ్రామాల నుండి కొడిమ్యాలకి చేరుకోవడానికి రవాణా సౌకర్యము ఇబ్బందిగా ఉంటుంది. ఏదైనా అపద సంభవించినప్పుడు గ్రామీణ ప్రాంతాల వారు సరైన సమయంలో ఆసుపత్రి కి చేరుకోలేక పోతున్నారు. చాలా సార్లు మరణాలు కూడా సంభవించయని తెలిపారు. కొడిమ్యాల ప్రజలకు మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని అంబులెన్సు సేవాలు ప్రారంభించాలని దరఖాస్తు లో పేర్కొన్నానాని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**మందమర్రి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-**మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన లబ్దిదారులు ఉప్పులపు భూమయ్య, రాంటెంకి సత్యనారాయణ లకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ అండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఉప్పులపు భూమయ్యకు 50 వేల రూపాయలు, రాంటెంకి సత్యనారాయణకు 15వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. పేదరికంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యం అందని పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటూ, వారికి ఆసరా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, చిర్రకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య, నాయకులు ఓదెలు, సంపత్ రావు, దుర్గం సుధాకర్ లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**గంగాధర టౌన్, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)** గంగాధర మండలం కురిక్యాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆకస్మికంగా తనిఖీ చేసారు . ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్య%శీ% ఆమ్మి మద్దతు ధర పొందాలి అని తప్ప, తాలు పేరుతో ఎక్కువ ధాన్యం తూకం వేయకుండా నిబంధనల మేరకే ధాన్యం తూకం వేయాలి అని కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి అని సూచనలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలి ధాన్యం అమ్మిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి త్వరగా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలి. ధాన్యం తీసుకోకుండా మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే తగిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# మాంద్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగం 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత తగ్గిందన్నది నిస్సందేహం. అమెరికాలోని కొందరు మితవాద ఆర్థికవేత్తలు సైతం 'ఇది దీర్ఘకాలిక మాంద్యం' అంటున్నారు (ఆ పదానికి వారిచ్చే నిర్వచనం వింతగా ఉంటుంది). ఈ అంశాన్ని కొన్ని గణాంకాల ద్వారా వివరించడం ఈ వ్యాసం ఉద్దేశం. జిడిపి ని (స్థూల జాతీయోత్పత్తి) లెక్కించే విధా నాలు ఆ యా దేశాల్లో చాలా వరకూ విశ్వసనీయత కలిగినవి కావు. ఇక మొత్తం ప్రపంచానికి సంబంధించి ప్రత్యేకంగా చెప్పనవసరమే లేదు. భారత దేశంలో అధికారిక లెక్కలను అనేకమంది పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులేమో 7 శాతం, ఆ పైబడి వృద్ధిరేటు ఉన్నట్టు చూపుతున్నారు. కాని ఈ పరిశోధకులు అది 4 శాతం నుండి 4.5 శాతానికి మించదని, ఈ పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మాదిరిగా ఉంటోందని గట్టిగా చెప్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన గత కాలంతో పోల్చి నయా ఉదారవాద విధానాల కాలంలో జిడిపి వృద్ధిరేటు గురించి చంకలు గుద్దుకోవడం అర్థం లేనిది. గత కాలంతో పోల్చితే వృద్ధిరేటు పెరిగింది పెద్దగా లేదు. పైగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయి. పోషకాహార లభ్యత గురించి లభిస్తున్న గణాంకాలను బట్టి శ్రామిక ప్రజానీకపు స్థితిగతులు బాగా క్షీణించాయని స్పష్టంగా చెప్పవచ్చు. అంత నిలకడ లేని ఈ జిడిపి గణాంకాలను పక్కనపెట్టి ప్రపంచ జిడిపి సంగతేమిటో చూద్దాం. ఇందుకోసం నేను ప్రపంచబ్యాంక్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటున్నాను. 2015 నాటి ధరలు ఆ యా దేశాల్లో ఎలా ఉన్నాయో, పరిశీలించి, వాటిని 2015 నాటి డాలర్‌తో ఆ యా దేశాల కరెన్సీ మారకపు రేటును లెక్కలోకి తీసుకుని ఆ ప్రాతిపదికన జిడిపి లెక్కలను అంచనా కట్టారు. 1961 నుంచీ గడిచిన కాలాన్ని కొన్ని ఉప కాలాలుగా విభజించి ఆ యా ఉప కాలాలలో వృద్ధి ఏ విధంగా ఉన్నదీ పరిశీలించడం కొంచెం చిక్కులతో కూడుకున్న విషయమే. ఒక దశాబ్ద కాలాన్ని ఒక ఉప కాలంగా విభజిస్తే గనుక దానిలో ఒక సమస్య వస్తుంది. ఆ దశాబ్దపు మొదటి ఏడాది గనుక వృద్ధి రేటు బాగా తక్కువగా ఉంటే, దాంతో పోల్చినప్పుడు తక్కిన దశాబ్దకాలం యావత్తూ వృద్ధిరేటు చాలా ఎక్కువగా జరిగినట్టు లెక్క వస్తుంది. అందుచేత సరైన అంచనాలకు రావడానికి వీలుగా నేను 1961 నుంచీ గడిచిన కాలంలో బాగా ఎక్కువ వృద్ధిరేటు సాధించిన సంవత్సరాలను ఎంచుకున్నాను. ఆ విధంగా చూసినప్పుడు 1961, 1973, 1984, 1997, 2007, 2018 సంవత్సరాలలో అత్యధిక వృద్ధిరేటు జరిగినట్టు తేలింది. ఇప్పుడు వీటిలో ప్రతీ రెండింటి మధ్య కాలంలోని వృద్ధిరేటును పరిశీలించాను. ఆ రేట్లు ఈ విధంగా (పట్టిక) ఉన్నాయి. పట్టికలోని అంకెలను బట్టి మూడు నిర్ధారణలు చేయవచ్చు. మొదటిది: మొత్తంమీద చూసినప్పుడు ప్రభుత్వాల నియంత్రణలో దేశాల ఆర్థిక వ్యవస్థలు నడిచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు నయా ఉదారవాద కాలంలోని వృద్ధిరేటు కన్నా చాలా ఎక్కువగా ఉంది. "మార్కెట్టే సర్వ శక్తి సంపన్నం" అంటూ ఇప్పుడు జరుగుతున్న చర్చల్లో నయా ఉదారవాద కాలంలోనే జిడిపి వృద్ధిరేటు బాగా ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు. వాస్తవానికి నయా ఉదారవాద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు గణనీయంగా మందగించింది. రెండవది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థలు నడిచిన కాలానికి, నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన నాటికి మధ్య కొంత వ్యవధి ఉంది. ఈ కాలంలో వృద్ధిరేటు 5.4 శాతం నుండి 2.9 శాతానికి పడిపోయింది. 1967 నుండి ద్రవ్యోల్బణం వేగవంతం అయి 1973–74 వరకూ కొనసాగింది. దానిని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ వ్యయాన్ని కుదిస్తూ, భారీ స్థాయిలో నిరుద్యోగాన్ని పెంచే వ్యూహాన్ని అనుసరించింది. ఈ వ్యూహం ఫలితంగా 1973 నుంచీ వృద్ధిరేటు మందగించింది. అప్పటి నుంచీ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద ప్రభుత్వాల నియంత్రణ ఉండే విధానం నిలిచిపోయింది. ఇలా వృద్ధిరేటు మందగించిపోవడం నయా ఉదారవాద విధానాలను ప్రవే శపెట్టడానికి కావలసిన భూమికను కల్పించింది. అప్పటికే పెరుగుతూ అంతకంతకూ అంతర్జాతీయ స్వభావాన్ని సంతరించుకుంటున్న ద్రవ్య పెట్టుబడి అంతకు ముందునుంచే నయా ఉదారవాద విధానాలకు మళ్ళాల్సిందేనంటూ ఒత్తిడి పెంచుతోంది. సరిగ్గా ఆ సమయానికే పాత విధానాల పర్యవసానంగా ముందు ద్రవ్యోల్బణం, తర్వాత వృద్ధిరేటు మందగించడం జరిగాయి. మూడవది: పైన ఇచ్చిన అంకెలను చూస్తే అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతర కాలంలో వృద్ధిరేటు మందగమనం కొనసాగుతూనే వుంది. హౌసింగ్ బుడగ బద్దలైపోవడంతో పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా సంక్షోభంలో పడింది. అప్పుడు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకుంది (ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదనే నయా ఉదారవాదం బండారం దీనితో బైటపడింది). కాని వాస్తవ ఆర్థిక వ్యవస్థకు దాని నుంచి ఎటువంటి ప్రేరణా లభించలేదు. వృద్ధిరేటును పెంచడానికి ప్రభుత్వాల వ్యయం పెరగడం గాని, హౌసింగ్ బుడగ వంటి మరేవైనా బుడగలు ఏర్పడి తాత్కాలికంగా వృద్ధిరేటు వేగాన్ని పెంచడానికి దోహదం చేయడం వంటివి కాని జరగలేదు. మనం 2018 సంవత్సరాన్ని ఆఖరి గరిష్ట వృద్ధి సంవత్సరంగా తీసుకున్నాం. ఆ తర్వాత చూస్తే వృద్ధిరేటు మరీ అన్యాయంగా పడిపోయింది. 2018 నుంచి 2022 మధ్య వృద్ధిరేటు సాలుకు 2.1 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా వృద్ధిరేటు సుమారు 1 శాతంగా ఉంది (మన దేశ జనాభా లెక్కలు 2021లో సేకరించి వుండాల్సింది. కాని ఇంతవరకూ ఆ పని ప్రారంభం కానేలేదు.). దీనిని పరిగణనలోకి తీసుకుంటే ప్రపంచ తలసరి ఆదాయం ఒక శాతం చొప్పున మాత్రమే పెరుగుతున్నట్టు భావించాలి. ఐతే, ప్రపంచంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరుగుతున్నాయి. దానిని బట్టి ప్రపంచ జనాభాలో అత్యధిక మెజారిటీ ఆదాయాలలో పెరుగుదల లేకుండా స్తంభించిపోవడం కాని తరిగిపోవడం కాని జరుగుతోంది. దీనిని వివరించడానికి దిగువ విషయాన్ని ఉదహరిస్తాను. ప్రపంచ ఆదాయం మొత్తంలో సగభాగం కన్నా ఎక్కువ జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం ప్రజలు పొందుతున్నారు. వీరి ఆదాయాలు ఏటా కనీసం 2 శాతం చొప్పున పెరుగుతున్నాయనుకుంటే అప్పుడు తక్కిన 90 శాతం మంది ఆదాయాలూ ఏ పెరుగుదలా లేకుండా స్తంభించిపోయినట్టే కదా. అంటే నయా ఉదారవాదం చివరి దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ జనాభాలో అత్యధిక ప్రజానీకపు ఆదాయాలు పెరుగుదల లేకుండా స్తంభించిపోయేట్టు చేసిందని స్పష్టం అవుతోంది. ఇది పాత వలస పాలనా కాలాన్ని గుర్తుకు తెస్తోంది. అప్పుడు కూడా ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజల నిజ ఆదాయాలు పెరగకపోగా తరిగిపోయాయి. ఇలా వృద్ధిరేటు మందగించడం అనేది కొద్ది కాలంపాటు మాత్రమే ఉండే తాత్కాలిక సమస్య అని, త్వరలోనే దీనిని అధిగమిస్తామని అనుకోలేం.

# సీఎం రాకకు ముమ్మర ఏర్పాట్లు

**-వేములవాడలో వేగంగా సిద్ధమవుతున్న సభా ప్రాంగణంలి**

**ఉదయం 09.30 గంటలకు జిల్లా పర్యటన మధ్యాహ్నం 01.40 గంటల వరకు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్18: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకకు వేములవాడ పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 20 వ తేదీన బుధవారం ఉదయం 09.30 గంటలకు జిల్లా పర్యటన మొదలై, మధ్యాహ్నం 01.40 గంటల వరకు కొనసాగనుంది. ముందుగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం ఆలయంలోని కార్యాలయంలో అభివృద్ధి పనులు ఇతర అంశాలపై అధికారులతో చర్చించనున్నారు. అక్కడి నుంచి వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సభా ప్రాంగణం వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం లోగా హెలీప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్ %డ% బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. వీఐపీ, డయాస్, డ్యూటీ, రిసెప్షన్, మీడియా, తదితర పాస్ లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్ హౌస్ లో సదుపాయాలు, శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి,హా ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసే ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా చూడాలన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన అలం చంద్రమ్మ, తోౖశం కొండమ్మ తమకు గ్రామ శివారులో ఉన్న భూమిలో గిరి వికాస్ పథకం కింద బోర్ వేశారని, విద్యుత్ కనెక్షన్, మోటార్ అమర్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన మేడి రాజయ్య తాను గ్రామ శివారులో గల భూమిలో గత 50 సంవత్సరాల నుండి వ్యవసాయ సాగు చేసుకుంటూ జీవిస్తున్నానని, తనకు ఇట్టి భూమిని ధరణిలో నమోదు చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన అజ్మీర ఈశ్వర్ నాయక్ తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిని కొందరు తప్పుడు కోర్టు డిక్రీలతో రెవెన్యూ కార్యాలయంలో తమ పేరిట పట్టా మార్చుకొని విక్రయించారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన బి శంకర్, బి కార్తీక్ తమకు మైలారం గ్రామ శివారులో పట్టాభూమి ఉందని, ఆన్లైన్ లో ఇట్టి భూమి లావునిపట్టాగా నమోదు చేయబడిందని, ఈ పొరపాటును సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన పోలెంపల్లి సత్తయ్య తాను ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి పథకానికి అర్హుడనని, తాను ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నానని, తనకు పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీనగర్ కు చెందిన జాడి శ్రీలత తన మామకు నస్పూర్ శివారులో భూమి ఉ



ందని, ఇట్టి భూమి నందు ఏర్పాటు చేసిన నస్పూర్ పోలీస్ స్టేషన్ కు సంబంధించి నష్టపరిహారం ఇప్పించడంతో పాటు మిగిలిన భూమికి తన మామ, భర్త మరణించినందున తన పేరిట పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన తిరుమల తన భర్త నస్పూర్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందారని, ఇట్టి ఉద్యోగాన్ని తన కుమారుడికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఆర్డిఓ

**చదువుతోపాటు విద్యార్థులు క్రీడలను ప్రోత్సహించాలి**

**తూప్రాన్ ఆర్డీవో జయప్రద రెడ్డి**

**తెలంగాణ పత్రిక నవంబర్ 18:** చేగుంట గత మూడు రోజుల పాటు మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల గ్రౌండ్ లో జరుగుతున్న అండర్ 14 బాల, బాలికల పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుండి పది బాలికల జట్లు పది బాలుర జట్లు పాల్గొనగా అత్యంత ప్రతిభ చూపి బాలుర విభాగంలో ఖమ్మం జిల్లా జట్టు మొదటి స్థానం సాధించగా రంగారెడ్డి జిల్లా రెండవ స్థానం, వరంగల్ జిల్లా మూడో స్థానం సాధించింది బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా మొదటి స్థానం సాధించగా,మెదక్ బాలికల జట్టు రెండవ స్థానం, ఆదిలాబాద్ జిల్లా జట్టు మూడో స్థానం సాధించింది. ఉమ్మడి పది జిల్లాల నుండి 120 మంది బాలికలు 120 మంది బాలురు పాల్గొనగా 16 మంది రిఫరీలు. అలాగే వివిధ జిల్లాల నుండి కోచ్ మేనేజర్లుగా 46 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తూప్రాన్ ఆర్డిఓ జయప్రద రెడ్డి మాట్లాడుతూ. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అయిన విద్యార్థిని విద్యార్థులు చదువుతూపాటు క్రీడల్లో రాణించి రంగాల్లో ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని. ఆ దశలో ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె అన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా చదువును ఇష్టపడి చదవాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తూప్రాన్ ఆర్డీవో అన్నారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించిన ఉపాధ్యాయులను తూప్రాన్ ఆర్డీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యస్. జి.ఎఫ్ సెక్రటరీ రమేష్, చేగుంట యం.ఆర్.ఓ నారాయణ,మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పరంజ్యోతి,స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, జిల్లా పి.ఈ.టి ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు,మాజీ యస్.జి.ఎఫ్ కార్యదర్శి కిషోర్,అథ్లెటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్,ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,రాష్ట్ర వాలీబాల్ రిఫరీస్ బోర్డు కన్వీనర్ రవీందర్ రెడ్డి,రాష్ట్ర వాలీబాల్ అబ్జర్వర్లు సాయినాథ్,శ్రీనివాస్,వివిధ జిల్లాల నుండి వచ్చిన పి.డి లు పి.ఈ.టీలు తదితరులు పాల్గొన్నారు.





# సహకార సంఘాలకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వికసిత భారత్

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-** గ్రామీణ స్థాయిలో ఉన్న సహకార సంఘాల సభ్యులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వికసిత భారత్ కు పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని యూనివర్సల్ అర్బన్ సహకార బ్యాంక్ సమావేశ మందిరంలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా సహకార శాఖ అధికారి బి.సంజీవరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నూతనంగా సహకార మంత్రిత్వ శాఖ ద్వారా 56 అంశాలలో సహకార రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పించడం జరిగిందని, అన్ని రకాల సహకార సంఘాలకు సరైన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని, సంఘాలు పరస్పర సహకారంతో ప్రగతి పథంలో రాణించాలని తెలిపారు. ప్రభుత్వం నుండి అందించవలసిన అన్ని రకాల సేవలను అందించేందుకు జిల్లా సహకార శాఖ సిద్ధంగా ఉందని, గోదాములు, పెట్రోల్ బంక్ లు, ఖాళీ స్థలాలు అందించేందుకు అనుకూలంగా ఉన్నామని, మహిళా సంఘాలకు సోలార్ పరిశ్రమలు, క్యాంటీన్లు తదితరాలు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రగతి కనబరిచిన సంఘాలకు జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సహకార శిక్షణ కేంద్రం-వరంగల్ ప్రిన్సిపల్ లూనావత్ యాకూబ్ నాయక్, బ్యాంక్ చైర్మన్ వినయ్ కుమార్, సి.ఈ.ఓ మూర్తి, సహకార శాఖ అధికారులు కె రవీందర్ రావు, మల్లారెడ్డి, హన్మంతరెడ్డి, రవికిషోర్, సందీప్ కుమార్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, కార్యదర్శులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగపతిరావు విగ్రహ ఏర్పాటు స్థలం కేటాయింపుకై సుడా చైర్మన్, కాంగ్రెస్ నాయకులకు వినతి

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)** :ప్రజాసేవయే పరమావధిగా తుది శ్వాస విడిచే వరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసిన మహోన్నత నేత, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం కరీంనగర్ లో ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించేలా సహకరించాలని కోరుతూ సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ నేత వహజుద్దీన్ కు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతిపత్రాలు అందజేశారు. అలాగే స్మార్ట్ సిటీ లో భాగంగా నిర్మించిన కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టేలా కృషి చేయాలని కోరారు. పేదల పెన్నిధిగా ప్రజల మన్ననలు పొందిన మహా నాయకుడు జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం, మానేరు రివర్ ఫ్రంట్ కు ఆ మహానేత పేరు పెట్టేలా తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ కార్యం నెరవేర్చేలా చూస్తామని వారు పేర్కొన్నారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, ఎంతోమంది పేదలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు ఎంతో కృషి చేసిన మహానేత అని వెలిచాల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా కరీంనగర్ ను తీర్చిదిద్దారని తెలిపారు. రెండుసార్లు మార్క్ ఫెడ్ చైర్మన్గా పనిచేసి దేశంలోనే మంచి గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు జగపతి రావు అని చెప్పారు. జగపతిరావుకు పిన్నవయసులోనే హైదరాబాద్ స్వతంత్ర పోరాటంతో ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. కవిగా, రచయితగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, గతంలో మూడు విశ్వవిద్యాలయాలకు సెనేట్ మెంబర్గా పనిచేసి ఎంతో ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. అంత గొప్ప నేత సేవలను ప్రజలు స్మరించుకోవడానికి గుర్తుగా కరీంనగర్లో జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు ప్రజా బంధు, టైగర్ అనే పేరును సంపాదించుకున్నారని పేర్కొన్నారు.







## రావవ్ విద్యార్థినులు-ఆధునిక ప్రదర్శనలు..

### అభినందించిన కెవిపి శాస్త్రవేత్తలు-వెంకన్న పటేల్..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 18:మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం(రావవ్) కోసం..ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వరంగల్ కళాశాల విద్యార్థినిలు వచ్చారు. ఈ క్రమంలో కేసముద్రం మండలం కల్వల గ్రామంలో రైతులకు ఆధునిక పద్ధతులైన హైడ్రో ఫోనిక్స్ మెథడ్ ఆఫ్ కల్టివేషన్,పాలీ హౌస్,షెడ్ నెట్ హౌస్,పేర్డ్ రోమేజ్, డ్రోన్ ఇన్ అగ్రికల్చర్ లపై ప్రదర్శన పూర్వక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రావవ్ విద్యార్థినులైన టి.అంజలి,డి.చరిత,డి.దీప్తి కిరణ్, ఎస్.జ్యోతి,వి.నందిని, పంజాల పూజితలను కెవికే శాస్త్రవేత్తలు కిషోర్,రాంబాబు క్రాంతి,జిల్లా ఉత్తమ రైతు పెండెం వెంకన్న పటేల్ అభినందించారు.కార్యక్రమంలో వరంగల్ అగ్రికల్చర్ కాలేజ్ అసోసియేషన్ డ్రీమ్ బలరాం, ఏడి రిప్రెజెంటేటివ్ సంతోష్ కుమార్, స్వాతి రైతులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులతో రైతులు వ్యవసాయం అలవర్చుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 18( తెలంగాణ పత్రిక)**వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు ఐక్యత ముఖ్యమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కల్వల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం (రావెప్ 2024-25) లో భాగంగా అన్నదాత రైతు పొదుపు మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం సహకారంతో నిర్వహించిన రైతు సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులందరూ పట్టుదల, క్రమశిక్షణ, ఐక్యమత్యంతో శ్రమించాలని, పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. ప్రస్తుతం రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులను తప్పనిసరిగా అవలంబించాలని సూచించారు. గతంలో ఇంటికి, ఆరోగ్యానికి అవసరమైన ప్రతి ఒక్క పంట పండించుకునే వారమని, ప్రస్తుతం అలాంటి పంటలు గాని విధానాలు గాని లేవని విచారం వ్యక్తం చేశారు. కనీసం రైతులకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించిన రైతులు అంతగా ఆసక్తి చూపకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు రైతు శ్రేయస్సు కోసం నిర్మించిన రైతు వేదికలను సైతం రైతులు తమ అభివృద్ధికి ఉపయోగించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు వ్యవసాయ విద్యార్థులు ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనలు మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ మాలతి, శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి పరిశీలించారు. వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు గత మూడు నెలలుగా వివిధ గ్రామాల్లో రైతులతో మమేకమయి వారి అనుభవాలను మెరుగుపరుచుకున్నారని కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల సమన్వయకర్త మాలతి అన్నారు. విద్యార్థులకు అండగా ఉంటూ సహకరించిన ప్రతి హోస్ట్ రైతులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ



కళాశాల అసోసియేట్ డాక్టర్ బలరాం, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వాతి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్ కిషోర్ కుమార్, డాక్టర్ ఈ రాంబాబు, బి క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న, ఏ ఈ ఓ లు లావణ్య, రాజేందర్, అన్నదాత రైతు సంఘం బాధ్యులు ఆకుల సుధాకర్, చింతనూరి రమేష్, సామల రమేష్, పెరటి వెంకట్రామ్ నరసయ్య, కూన శ్రీను, కొంతం శ్రీనివాస్, గండి శ్రీనివాస్, లక్కాకుల మల్లయ్య, బోడకుంట్ల వేణు, పులిగిల్ల గుట్టయ్య, సేంద్రియ వ్యవసాయ సాగు రైతులు గంట దామోదర్ రెడ్డి, పెండెం వెంకన్న, బొబ్బల యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే సిపిఐ పార్టీతోనే సాధ్యం



హనుమకొండ జిల్లా ప్రతినిధి :నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామం లో బీసీ హక్కుల నేత ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ఆధ్వర్యంలో సిపిఐ సభ్యత్వాలను నూతనంగా సిపిఐ లో చేరిన ఎర్ర శ్యాముందర్, ఎర్ర భాస్కర్, మర్రి శ్రీనివాస్ లకు సిపిఐ సభ్యత్వాలను అంద చేయడం జరిగింది సిపిఐ సభ్యత్వం తీసుకున్న శ్యాంసుందర్ ,భాస్కర్, శ్రీనివాస్ లు సంయుక్తంగా మాట్లాడుతూ బడుగు బలహీన బహుజన వర్గాలు న్యాయం జరగాలంటే సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులమై సిపిఐ పార్టీలో చేరామని అన్నారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26 కు శతాబ్ది ఉత్సవాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో శ్రామిక ప్రజల, దళిత బహుజనుల, బడుగు బలహీన వర్గాల హక్కుల కొరకు సమ సమాజ వ్యవస్థ ఏర్పడాలని సమాజంలో కుల వివక్షత, ఆర్థిక సాంఘిక అసమానతలు తొలగిపోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ నిర్విరామ పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి నీదునూరి రాజమౌళి, ఎర్ర శ్యాంసుందర్, మర్రి శ్రీనివాస్, ఎర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ మైక్రో బయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) మీద అవగాహన సదస్సు

## - డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు



**హుజురాబాద్ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)**సోమవారం రోజు హుజురాబాద్ డివిజన్ పరిధిలోని వావిలాల, ఇల్లంతకుంట, చెల్పూరు, వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సూపర్వైజర్స్ మరియు ఏఎన్ఎం లకు సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంట లో (ఏఎంఆర్)మీద డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏఎంఆర్ నవంబర్ 18 తేదీ నుండి 24 తేదీ వరకు ఉంటుందని ఈ సంవత్సరం కూడా ఈనెల 18న తేదీ నుండి 24వ తేదీ వరకు ఈ వీక్ క్యాంపెయిన్ లో వైద్య సిబ్బంది ప్రజలకు మితిమీరిన యాంటీబయాటిక్స్ వాడడం వల్ల జరిగే దుష్ప్రభావాలు గురించి ప్రజలకు వివరించాలని బ్యాక్టీరియా వైరస్లు శిలీంద్రాలు కాలక్రమంలో మారుతుంటాయి కావున అనవసరంగా ఆంటీ బయోటిక్స్ వాడొద్దని గ్రామాలలో సరైన శిక్షణలేని వారిని సంప్రదించవద్దని అర్హత ఉన్న వైద్యుడు సూచించిన మందులు మాత్రమే వాడాలని ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించాలని వైద్య సిబ్బందికి సూచించారు.లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి డి సి హెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్వావిలాల,వీణవంక,చెల్పూరు ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సూపర్వైజర్స్ ఏఎన్ఎం లకు జమ్మికుంట మరియు హుజురాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని డి సి హెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ కోరడం జరిగింది ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగితే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ



ప్రోత్సాహకాలు ఉంటాయని గర్భిణీలకు వివరించాలని ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ,సివిల్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ప్రణీత గైనకాలజిస్ట్, శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ అరుణ, సదానందం ,విజయ మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ..మత్స్యకారులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం..

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుతారి బాలవ్వ

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 17**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ నాయకురాలు సుతారి బాలవ్వ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూమత్స్యకారులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని జూలై, ఆగస్టు నెలలో లో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ నెలలో చేప పిల్లలు పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రజా పాలన అంటే ఏమిటి అర్థం అవుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2016 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు నెలలో చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు అప్పర్ మానేరు, అన్నపూర్ణ రిజర్వాయర్, మిడ్ మానేరు మానేరు మరియు 440 చెరువులుఉన్నాయని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఒక కోటి నలభై లక్షల చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లాకు కేవలం 75 లక్షలు చేప పిల్లలను మాత్రమే పంపిణీ



చేసి, మత్స్యకారుల నోట్లో మట్టి కొట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలోని పదివేల మంది మత్స్య కార్మికులు మత్స్య సంపదపై పదివేల మంది మత్స్యకారులు ఆధారపడి జీవిస్తున్నారని గత ప్రభుత్వం ఏ విధంగానైతే ఒక కోటి 40 లక్షల చేప పిల్లలు పంపిణీ చేసిందో, ఈసారి కూడా అదేవిధంగా పంపిణీ చేయాలని, చేప పిల్లలతో పాటు రొయ్య పిల్లలను కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారుల విషయంలో ప్రభుత్వం మత్స్యకారులను చిన్నచూపు చూస్తుందని చేప పిల్లలను తక్కువ వేయడం వల్ల మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోలిస్తే 65 లక్షల చేప పిల్లలు తక్కువ పంపిణీ చేశారు వెంటనే వాటిని పంపిణీ చేసేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు

# స్వాములకు అన్నప్రసాద వితరణ

**సుల్తానాబాద్,నవంబర్-18 (తెలంగాణ పత్రిక):**సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. స్థానిక నీరుకుల్ల రోడ్డులో గల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో అయ్యప్ప స్వాములకు మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి అయిల రమేష్ రాధా దంపతులు వారి కుమారుడు గోకుల్ బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అయిల రమేష్ లు మాట్లాడుతూ, మండల కేంద్రంలో గల అయ్యప్ప దేవాలయంలో జనవరి మాసం వరకు నిత్య అన్న ప్రసాధ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, భక్తులు అయ్యప్ప స్వాములు భిక్ష ఏర్పాటు చేసేవారు దేవాలయంలో సంప్రదించాలని కోరారు.రానున్న రోజుల్లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు అందరి సహాయ సహకారాలతో కృషి చేస్తామన్నారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అబ్బు బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, కోశాధికారి అల్లం



సత్యనారాయణ,ముఖ్య సలహాదారులు మిట్టపల్లి మురళీధర్ గురుస్వామీ, ఉపాధ్యక్షులు టి.కే. ప్రభాకర్, నాగుల కుమారస్వామి, ఆరేపల్లి రత్నం, కమిటీ బాధ్యులు లెక్కల గంగాధర్, సముద్రాల విష్ణు, దుగ్యాల సంతోష్ రావు, టి.కే. తిరుపతి, చేపూరి రవీందర్, గరిగే శ్రీనివాస్, నల్లవెల్లి సతీష్, డాక్టర్ రామిడి శ్రీనివాస్, పిడుగు పోచాలు, ఎల్లే శాంతయ్య, టి.కే.రాజు, వేగోళం శంకర్ గౌడ్, కొయ్యడ చిరంజీవి, చిన్నాల రమేష్, ఆరెపల్లి ప్రవీణ్, రామిడి రవీందర్, తాండ్ర శ్రీధర్, బండారి సూర్యం, వెంకటేష్, గెల్లు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్ష

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):**-ఈ నెల 17, 18 తేదీలలో జిల్లాలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష ఆఖరి రోజు సోమవారం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ బి హెచ్ వి, ఎస్ ఆర్ డి జి పాఠశాలలు, హాజీపూర్ మండలం వేంపల్లిలోని ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్-3 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.



పరీక్షల నిర్వహణలో భాగంగా అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని,
48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష ఆఖరి రోజు 8 వేల 185 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు బంద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-18-తెలంగాణ పత్రిక:-** మహారాష్ట్ర లో ఈ నెల 20 వ తేదీన జరుగబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మహారాష్ట్ర కి 5 కీలోమీటర్ల సరిహద్దులో గల తెలంగాణ రాష్ట్రంలోని వైన్ షాప్, కల్లు డిపోలు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్ బార్, 18 వ తేదీ నవంబర్ సాయంత్రం 6 గంటల నుండి 20 వ తేదీ నవంబర్ ఎన్నికలు ముగిసే వరకు మరియు 23 వ తేదీ నవంబర్ రోజు పూర్తిగా ఎన్నికల ఫలితాలు తెలిపే వరకు తెరువకూడదని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పత్రిక ప్రకటన లో తెలియజేసారు. సరిహద్దులో గల దుకాణాల వివరాలు ఇలా ఉన్నాయి-బాసర లో శారద వైన్ షాప్ తో పాటు కుబీర్ మండలంలోని లో గల హల్దా, రంగశివిని, పార్డి (బి), మర్లగొండ, బేలగాం, పల్సి, సిర్పల్లి, నిగ్వ, సాంవ్లి,




మహాలింగి, బామ్ని కల్లు దుకాణాలు మరియు
తానూర్ లో గల బేళ్తరోడా, బోరిగావ్, మొగిలి, తొండాల, దౌలతాబాద్, జౌల, ఎల్వత్, మరియు బాసర లో మండలంలోని బిద్రెల్లి, లాబ్ది కల్లు దుకాణాలు అని తెలిపారు.

# ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు...

**- కాంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి.**



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబరు 18.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... కంచనపెల్లి .టు .ఎర్రంబెల్లి వయా ఏడుమట్ల బాయి. ఐదు కిలోమీటర్ల మేరకు. బీటీ రోడ్డుకు మూడు కోట్ల. 36 లక్షల రూపాయలు నిధులు తో కంచనపల్లి వద్ద శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్శకుర్తి ఇంచుమించు 50% ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి



గంగాధర తెలంగాణ పత్రిక నవంబర్ 18: గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో గ్రామ కార్యదర్శి మాదాస్ తిరుపతి మాట్లాడుతూ సర్వే నమూనాలో పొంద పరిచిన ప్రతి అంశాన్ని పూరించాలి కాబట్టి గ్రామ ప్రజలు మాకు సహకరించాలి,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ,ఆర్థిక ,విద్య, ఉపాధి రాజకీయ కుల సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కొరకు నిర్దేశించిన నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలని మండల ఎంపీడీవో వారు మాకు సూచించారు సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమనేర్ తమకు కేటాయించిన బ్లాక్ లోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలు పొరపాటు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు సర్వే కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోని ప్రతి అంశాన్ని సంబంధించిన వివరాలు సేకరించాలని తెలిపారు కాబట్టి గ్రామస్తులు తమ ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని ప్రజలందరూ సర్వేకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్యు మనేర్, కంప్యూటర్ ఆపరేటర్ గంగాధర రమేష్, కారోబార్ మనోహర్ ,అశోక్, గ్రామ సిబ్బంది , ఆశవర్కర్ బూరుగు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామగిరిలో ముగిసిన ధార్మికోపన్యాసాలు..




( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 18:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధార్మిక ప్రవచనాలు ఆదివారం రాత్రి ముగిశాయి. కార్తీక మహోత్సవములు పురస్కరించుకొని ఈనెల 11 నుంచి 17 వరకు శ్రీరామగిరికి చెందిన ప్రముఖ ధార్మిక ప్రవచకులు బొమ్మిడి వినోద్ రెడ్డి రామాయణ పారాయణం, కార్తీకదీపం విశిష్టతపై అనర్గళంగా ప్రవచించారు.ఖమ్మం జిల్లాకు చెందిన ధార్మికోపన్యాసకులు వి.వెంకటేశ్వర్లు క్షీరసాగర మదనం, భారతీయ సాంప్రదాయ విలువలను ప్రబోధించారు. గ్రామస్తులు వీరి ప్రవచనాలను ఆసక్తిగా విని భక్తిపారవశ్యముతో ఉప్పొంగిపోయారు.కార్యక్రమంలో శ్రీరంగం అంబరీష,ఆధూరి కళాధర్ రాజు,గుట్టయ్య,హైమ, మమత,నరసయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రజల ఇక్కట్లు...

**- మహిళ పై తెగిపడిన కరెంటు తీగ**
**- యమపాశంగా మారిన ట్రాన్స్ఫార్మర్.**



సుల్తానాబాద్,నవంబర్-18 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలోని ట్యాంక్ రోడ్ లోని జన నివాసంలో గల ఎస్ ఎస్ 1 ట్రాన్స్ఫార్మర్ నుండి ఆ పక్కనే నివసిస్తున్న పెంట రేణుక అనే మహిళ మీద పొద్దున వాకిట్లో ముగ్గు వేస్తుండగా కరెంటు తీగ తెగిపడడంతో, ఆమె చీర కొంత కాలిపోయి, తృటిలో ప్రమాదం నుండి తప్పించుకుంది. ఈ సంఘటనతో కాలనీ వాసులు ఈ ట్రాన్స్ఫార్మర్ ఎప్పుడు ఎవరి ప్రాణాలు బలిగొంటుందో అని భయపడుతూ నివసిస్తున్నామని తెలిపారు.ఇలాంటి సంఘటనలు ఇది వరకు కూడా జరిగాయని, ఆ పరిస్థితిని దాటవేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు పట్టించుకుని ఈ ట్రాన్స్ఫార్మర్ ను వేరే సురక్షిత ప్రాంతానికి తరలించాలని విద్యుత్ ఎస్ఈ ని, ఏఈ ని, సంబంధిత అధికారులను వేడుకుంటున్నామని అన్నారు.

# ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 18,తెలంగాణ పత్రిక.వివాహ శుభకార్యాలకు వివిధ రకాల కార్యక్రమాలను జరుపుకోవడానికి ఫంక్షన్ హాల్ అందుబాటులో ఉండడం ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో సోమవారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మహాలక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జడ్పీటిసి నీరటి తన్వి రాజ్ ముదిరాజ్ , మాజీ ఎంపీటీసీ సందనవేల్లి శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ హెచ్ శివాజీ, మాజీసర్పంచ్ ఇస్తారి , మాజీ ఎంపీటీసీలు రవీందర్ నాయక్, యాట సిద్దేశ్వర్ ముదిరాజ్, అమ్మ పల్లి ఆలయ డైరెక్టర్ గుండాల విశ్వనాథం, మామిడి శ్రీనివాస్ గౌడ్,నీర టి వెంకటేష్ ముదిరాజ్,పర్వతం ప్రభు, పర్వతం బలవంత్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- రెండవ రోజు 4514 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు**
**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-18 (తెలంగాణ పత్రిక):జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 8 వేల 947 మంది అభ్యర్థులకు 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆదివారం ఉదయం జరిగిన మొదటి పేపర్ పరీక్షకు 4557 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4390 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 4440 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4507 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, సోమవారం ఉదయం మూడో పేపరు పరీక్షకు 4514 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4433 ది అభ్యర్థులు గైరహాజరయ్యారని,జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ద్విచక్ర వాహనాల తనిఖీ ప్రజలు బాగుండాలని కోరుకుంటున్న పోలీస్ సిబ్బంది

**- లారీలను రోడ్లమీద పెట్టి లోడింగ్ చేయవద్దు**
**- ఎస్సై రతీష్ కుమార్**



తెలంగాణ పత్రిక:నవంబర్:18 .ఆళ్లపల్లి: మండల పరిధిలో ద్విచక్ర వాహనాలను తనకి చేసిన పోలీస్. ఈ సందర్భంగా ఎస్సై రతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రజలు ఎప్పుడూ బాగుండాలని కోరుకునే వారిమని యువత యువకులు సరైన దారిలో నడిచి మీ తల్లిదండ్రుల మనల్ని పొందాలని తెలిపారు నాటసారాలు గుట్కాలు మాదకద్రవ్యాలు ప్రజలను యువతను చెడుదారి పట్టిస్తున్నాయని వాటిని మండలంలో తీసుకొచ్చి అమ్మిన నాటు సారా బట్టీలు పెట్టిన చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బండ్లు నడుపుద్దని హెల్మెంట్ పెట్టుకొని నడపాలని తల్లిదండ్రులు చిన్న పిల్లలకు బైకులు ఇవ్వకూడదని సూచించారు ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా మా దృష్టికి తీసుకు వస్తే సమస్యలను పరిష్కరించేటట్టు చూస్తామని తెలిపారు.మండలంలో ఆళ్లపల్లి సెంటర్లో మర్కోడు కరకగూడెం సెంటర్లో వాహనాలను మ్యాజిక్ లను లు రోడ్ల మీద పెట్టి వాహనాలకు పాదాచారులకు అంతరాయం కలిగిస్తున్నారని ఇలాంటి పద్ధతిలు మళ్లీ జరగకుండా చూసుకోవాలని లేదంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండలంలోని వ్యాపారస్తులు మొక్కజొన్న లారీలు పత్తి లారీలు వడ్ల లారీలు రోడ్లమీద బండ్లను పెట్టి లోడు చేయవద్దని వీటివల్ల వాహనదారులకు ప్రజలకు ప్రమాదమని లారీలను రోడ్లమీద నుంచి తీసి వేయించాలని హెచ్చరించారు మ్యాజిక్ డ్రైవర్లు చెప్తే వినకుంటే చట్టప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిపి ఉపేందర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కటింగ్ లేకుండా ప్రతి గింజకు మద్దతు ధర చెల్లిస్తాం





**- సన్న వడ్లు క్వింటాలుకు రూ.500 బోనస్**
**- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**
**- రైతులు సెంటర్లలో రషీదులు తీసుకొని వెళ్ళండి.**
**- ఎమ్మెల్యే విజయరమణా రావు.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-18 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి మండలం, రాంపెల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్ ను సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సన్న వడ్లు సాగు చేసుకున్న రైతులకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానకాల పంటకు రైతులకు క్వింటాలకు 500 బోనస్ రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడుతున్న కూడా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడడం ప్రారంభమైందని రైతులెవరు అదేర్య పడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందన్నారు.రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అలాగే ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తనదని అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. నాణ్యమైన నిర్ణీత తేమశాతం 17 తో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు పొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఏలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామిడి నర్సింహా రెడ్డి, సంపత్ రావు,మాజీ సర్పంచ్ కనపర్తి ప్రభాకర్ రావు,గన్నమానేని తిరుపతి రావు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-18 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పెద్దపల్లి మండలం పెద్ద కల్వల గ్రామానికి చెందిన అర్నకొండ నర్సయ్య తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన ఎం.శ్రీకాంత్ తన తండ్రి రామయ్య కు అనారోగ్యం ఉంటే తన ఊరిలోని డాక్టర్ కు చూపిస్తే ఇంజక్షన్ చేయడం వల్ల కాలు స్పర్ష, నడక కోల్పోయారని, కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేస్తే 26 వేల ఖర్చు జరిగిందని, ఆర్.ఎం.పి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగిరి మండలం, కల్వచర్ల గ్రామానికి చెందిన కుర్రొళ్ళ వాడ వీధి సభ్యులు కుర్రొళ్ళ వాడ సందులో తాత ముత్తాతల నుంచి ఉన్న దారిని సదానందం అనే వ్యక్తి మూసివేస్తూ అడ్డంగా గోడ కడుతున్నాడని, దీనివల్ల దాదాపు 15 కుటుంబాలకు దారి ఉండదని, దీనిని నివారించేలా చూడాలని కోరుతూ దాకా వస్తే చేసుకోగా రామగిరి తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏపిఓ.కు నాన్ ట్రైబల్స్ కమిటీ వినతి పత్రం అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబరు 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- సోమవారం రోజున, ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ. చిత్ర మిశ్రా కు, గూడూరు నాన్ ట్రైబల్స్ కమిటీ వినతి పత్రం అందజేశారు. గూడూరు, అయోధ్యాపురం, గాజులగట్టు, గ్రామాలను ఏ సంవత్సరంలో షెడ్యూల్ గ్రామాలుగా ఏర్పాటు చేసినారు. అలాగే షెడ్యూల్డ్ ప్రాంతాల భూమి బదిలీ నిషేధ చట్టం 1959 ప్రకారం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ మండలాలలో ఏజెన్సీ గ్రామాలుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 1950 గెజిట్ ప్రకారం. ఏ గ్రామాలు షెడ్యూల్ గ్రామాలుగా ఉన్నాయో, రాతపూర్వకంగా ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా ఇవ్వాలని, గూడూరు నాన్ ట్రైబల్స్ కమిటీ పక్షాన దరఖాస్తు అందజేశారు. ప్రస్తుతం గూడూరు లో నివసిస్తున్నటువంటి నాన్ ట్రైబల్స్ కి రక్షణ కల్పించాలని, ట్రైబల్స్ తో పాటు సమాన హక్కులు కల్పించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ యుద్ధం కమిటీ కన్వీనర్ కత్తి స్వామి, కో కన్వీనర్స్ మేరెడ్డి సురేందర్, నూకల ఉపేందర్ యాదవ్, పాండవుల మల్లయ్య, పడాల నాగరాజు, తాళ్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి,నవంబర్18(తెలంగాణ పత్రిక):పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజాపాలన విజోత్సవ సభ నేడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ సుబేదారిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరి పైన ఉందని, పాలకుర్తి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కూడా మొదలయ్యాయని, ఇది ఆరంభం మాత్రమే ఇంకా చాలా పనులు ఉన్నాయని, ప్రతి పనిని నేను పూర్తి చేస్తానని, వెనకడుగు వేసేది లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి 10 లక్షలకు పరిమితి పెంచడం, సీఎం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,



పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరామ్, సురేష్ నాయక్, మండల కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ అధ్యక్షుడు నాగన్న, మాజీ మార్కెట్ చైర్మన్ రాఘవరావు, మాజీ సర్పంచ్ ఏకాంతరావు, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో గిరిజన నాయకుల ఆగ్రహం...

**- సిఎం రేవంత్ రెడ్డి గిరిజనులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి**

**- కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులతోనే సహకారమైందని చెప్పిన తెలంగాణ సీఎం**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి**

పాలకుర్తి నవంబర్18(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని చౌరస్తాలో, కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామ గిరిజన రైతులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ.. పాలకుర్తిలో భారీ ఎత్తున నిరసన తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గిరిజన నాయకులు ఈకార్యక్రమంలో,ధరావత్ గాంధీ నాయక్ టీస్ జిసిసి మాజీ చైర్మన్ ,రాజేష్ నాయక్ఓయూ జెఏసి వైస్ చైర్మన్ ,పసునూరి నవీన్బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి,పుస్కూరి శ్రీనివాసరావు ,పాలకుర్తి మాజీ జడ్పీటీసీ,జ్యోతి నాయక్మాజీ ఎంపీపీ కోడకండ్ల,ధరావత్ యాకుబ్ నాయక్ పాలకుర్తి ఎస్టి సెల్ మండల అధ్యక్షులు,బానోత్ మహేందర్ నాయక్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు,మాచర్ల ఎల్లయ్యటిఆర్ఎస్ పార్టీ మండల



ప్రధాన కార్యదర్శిజరుపుల బాలు నాయక్ జిల్లా గిరిజన నాయకులు లాకవత్ నాగరాజ్ నాయక్ లకవత్ వెంకట్ నాయక్ మండల యువజన నాయకులు మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మహిళ నాయకురాలు ,బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, గిరిజన నాయకులు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు స్రవంతి నృత్య కళానికేతన్ సేవా సంస్థ...

సృజన వెల్ఫేర్ సోసైటి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సద్భావనా పురస్కారాలు-2024... జగిత్యాల జిల్లా నవంబర్ 18(తెలంగాణ ప్రతిక): మెట్ పల్లి పట్టణంలో స్రవంతి నృత్య కళా నికేతన్ సేవా సంస్థ, సృజన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి సద్భావనా అవార్డు పురస్కారాలు 2024 అందజేస్తున్నట్టు సంస్థ గౌరవ అధ్యక్షులు కోటగిరి వెంకటస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు అందె మారుతి బాపూజీ, అధ్యక్షురాలు భవితా రాణి సంజీవ్ కుమార్ తెలిపారు.



## బాలుడి పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు...

**-పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-18 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల చికెన్ సెంటర్ సమీపంలో అమర్ నగర్ కు చెందిన గౌస్ బాబా అనే 14 సంవత్సరాల బాలుడిని, బండారికుంట కు చెందిన ఎస్ డి. చాంద్ అను అతను, గౌస్ బాబా తండ్రి గురించి వాకబు చేస్తూ అతనితో గొడవపడి చంపే ఉద్దేశంతో, అక్కడే చికెన్ సెంటర్ లో గల కత్తితో గౌస్ బాబా మెడపై పొడిచి గాయపరిచినాడని, గౌస్ బాబా తల్లి అగు సనీయ బేగం ఫిర్యాదు పై కేసు నమోదు చేసి నేరస్తుడైన ఎస్ డి చాంద్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పెద్దపల్లి ఎస్ ఐ లక్ష్మణ్ రావు తెలిపారు.



## ఈశ్వర కృప అనాధ ఆశ్రమానికి పదివేల రూపాయలు అందజేత

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,18) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామం సామాజిక కార్యకర్త, ప్రముఖ విద్యావేత్త పి. టి.స్వామి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహిస్తున్న ఈశ్వర కృప అనాధ వృద్ధాశ్రమం నకు రామగుండం (గోదావరిఖని) విశ్రాంత మండల విద్యాధికారి చెన్న మాధవుని రామరాజు లక్ష్మి దంపతులు సందర్శించి పది వేల నగదు రూపాయలు విరాళం అందజేశారు



## ఓ అభాగ్యుని జీవితం ఆరిపోకుండానేతలు,దాతలు ముందుకు వచ్చి సాటి మనిషికి సాయం చేయండి

తెలంగాణ పత్రిక ప్రతినిది19 .జడ్చర్ల నియోజకవర్గంలో ని రాజాపూర్ మండలం ఇదిగానిపల్లిలో సిటీకేబుల్ ఆపరేటర్గా జీవనం సాగిస్తున్న రామని గణేష్/తోటకాడి గణేష్ తీవ్ర అస్వస్థతతో జిల్లా కేంద్రంలోని డాక్టర్ శ్యాముల్ హాస్పిటల్లో చికిత్స పొందుతు న్నాడు. ఇతను మధుమేహంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.చాలా బీదవాడు సిటికేబుల్ పై ఆధారపడి జీవిస్తున్నాడు. అతని తల్లి లక్ష్మమ్మ కూడా రెండేండ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందింది. పెద్దగా ఆస్తిపాస్తులు లేని గణేష్ కు గ్రామంలో ఎకరా పట్టా,అరెకరం గైరాన్ భూమి మాత్రమే వుందని గ్రామస్తులు తెలిపారు.అతనికి తండ్రి వెంకటయ్య, భార్య మంజుల, ముగ్గురు చిన్నారులు జెషిక,



జశ్వంత్,జైశాన్ ఇలా చిరుప్రాయుల తో ఎలాగోలా బ్రతికేస్తుంటే మాయదారి రోగంతో ఆ నిరుపేద కుటుంబం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గతనెలలో కూడా ఇదేవిధంగా అనారోగ్య సమస్య తలెత్తడంతో దాదాపు 2లక్షల రూపాయలు అప్పు తెచ్చి మరీ ఆస్పత్రి ఖర్చులు భరించి చికిత్స చేయించినట్లు కుటుంబీకులుతెలిపారు.దయగల వారెవరైనా పెద్ద మనసుతో తోచినంత సహాయం చేసి మా నాన్న గణేష్ని కాపాడాలని చిన్నపిల్లలు,భార్య ,తండ్రివెంకటయ్యలుదాతలను,నేతలను, అధికారులను వేడుకుంటున్నారు. మీరంతా పెద్ద మనసుతో ఆదుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.స్పందించే ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ.గూగుల్ పే,ఫోన్ పే నెంబర్ 9603324182.

## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 18 (తెలంగాణ పత్రిక) హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం చింతగట్టు గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం బిఆర్ఎస్ నాయకులు నదునూరి నాగరాజు అక్క కన్నం జ్యోతి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం దశ దినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేస్తూ నివాళు లర్పించారు. వీరిలో సొసైటీ వైస్ చైర్మెన్ పాడి మల్లారెడ్డి. 66వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్, బిఆర్ఎస్ నాయకులు సంగాల విక్టరీబాబు, పొలంపల్లి మల్లేశం, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సాగర్, బొక్క కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్ నవంబర్ 18(తెలంగాణ పత్రిక): రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్ గార్డెన్లో జరిగిన కాకర అరుణ్ అర్చన వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, గంగారెడ్డి, రాజారెడ్డి, రమేష్,చిన్న భూమయ్య, నాగరాజు, మహిపాల్ రెడ్డి, దివాకర్ రెడ్డి, రాకేష్ నాయక్, రాజీవ్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్ హాస్పిటల్‌లో యోగ టీచర్‌గా కంచర్ల ఆంజనేయులు

పాలకుర్తి,నవంబర్18 (తెలంగాణ పత్రిక): ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజిఎం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయుష్ విభాగంలో యోగా టీచర్ గా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన కంచర్ల ఆంజనేయులు నియామకం కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయుష్ రీజినల్ డైరెక్టర్ కు రిపోర్ట్ చేసి విధుల్లో చేరానని ఆంజనేయులు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు జీవన శైలి కూడా మారాలని, యోగాతో అన్ని సమస్యలు పరిష్కరించవచ్చు అన్నారు. యోగా టీచర్ గా జాయిన్ కావడం పట్ల వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు బంధువులు వర్షం వ్యక్తంచేస్తున్నారు.



## విద్య, వైద్యం, ఉపాధిని ప్రభుత్వమే అందించాలి

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)భారత రాజ్యాంగం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా డీఎస్పీ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం కల్పించిన మానవ మౌలిక అవసరాలైన విద్య, వైద్యం, ఇల్లు, భూమి, ఉపాధి ని వెనుకబడిన అణగారిన మధ్యతరగతి ప్రజలందరికీ ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా జెసి (జాయింట్ కలెక్టర్) కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్, ప్రధాన కార్యదర్శి మైదం రవి, కోశాధికారి కొట్టే యేసేబు కార్యదర్శి కోకిల, రూప, జిల్లా కన్వీనర్ బి. ఠాగూర్ నాథ్, మండల అధ్యక్షులు ఎల్ల స్వామి, ప్రవీణ్ , రజనీకాంత్, మండల నాయకులు రాజేందర్, కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన ధర్మ సమాజ్ పార్టీ

కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 18: కరీంనగర్ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, మరియు సాగునీటితో కూడిన ఎకరం భూమి, అలాగే అర్హులైన వారందరికీ 200 గజాల్లో నాలుగు గదుల ఇల్లు నిర్మించాలని, ఈ ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పు ను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిలువేలు శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్, ఉపాధ్యక్షుడు గాజుల రవి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోశాధికారి అన్నారం బాబు, రాష్ట్ర స్టూడెంట్ వింగ్






బాధ్యులు సదానందం, సందీప్, రవితేజ, రమేష్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18: తెలంగాణ పత్రిక నిజాంపేట్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే సోమవారం మెదక్ జిల్లా నిజాంపేట మండలం రాంపూర్ గ్రామానికి చేరుకొని శంకరయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శంకరయ్య చనిపోవడం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొని పార్టీకి చురుకైన కార్యకర్తగా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు.వీరి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు. సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్,



మాజీ సర్పంచ్ విజయ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు.యాదగిరి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్,నాయకులు దుబ్బరాజ గౌడ్ అంజా గౌడ్, ఎల్లం దుర్గయ్య, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రేగులకుంట బక్షికుంట చెరువులను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 18,(తెలంగాణ పత్రిక)చందానగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్ కాలనీ లోని రేగులకుంట బక్షికుంట చెరువులలోకి చుట్టుపక్కల ఉన్న గేటెడ్ కమ్యూనిటీల నుండి మురుగునీరు చెరువుల్లోకి వదులుతున్నారని స్థానికులు ఫిర్యాదు ఇవ్వడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్,మరియు లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుచుకునే పర్యావరణవేత్త ఆనంద్ మల్లిగా, మరియు హైడ్రా బృందం ఇరిగేషన్ అధికారులు కలిసి రేగులకుంట బక్షకుంట చెరువులను సందర్శించిస్థానికుల నుంచి మరిన్ని సమస్యలను వివరంగా అడిగి తెలుసుకోగా దీప్తి శ్రీ నగర్ కాలనీ లేఅవుట్ ఏదైతే ఉందో దాంట్లో 5400 గజాల స్థలానీ గతంలో లేఅవుట్ అనుమతుల సమయంలో పబ్లిక్ పర్పస్ స్థలం గా అంటే ఆ స్థలంలో స్కూల్లు ,లేదా హాస్పిటల్ వంటి కాలనీలోని ప్రజావసరాలకు ఉపయోగపడే వాటిని నిర్మించుకోవడానికి అని కేటాయించిన స్థలాన్ని ఇప్పుడు ఆ వెంచర్ కి సంబంధించిన బిల్డర్లు ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు అంటు హైడ్రా కమీషనర్ రంగనాథ్,కి వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్నహైడ్రా కమిషనర్ రంగనాథ్, మాట్లాడుతూకచ్చితంగా సమస్యలను పరిష్కరిస్తాం అంటూచెరువులు కుంటల్లోకి డ్రైనేజ్ నీరు వదిలే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఎవరైతే చెరువులు కుంటల్లోకి డ్రైనేజ్ నీరు నేరుగా వదులుతున్నారో



వారందరూ మరో ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలి లేదంటే మునుముందు చర్యలు కఠినంగా ఉంటాయి అని తెలుపుతూ మీ చుట్టుపక్కల ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు చెరువులు కుంటలను ఎవరైనా ఆక్రమిస్తున్నట్టుగా తెలిస్తే హైడ్రా కు ఫిర్యాదు చేయాల్సిందిగా తెలిపారు ప్రభుత్వ స్థలాలు చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు కృషి చేయాలి అన్నారు..

# దుబాయి రామాజిపేట్ వారధి సంఘం చేయూత...

రాయికల్ నవంబర్ 18(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలం లోని రామాజి పేట్ గ్రామానికి చెందిన న్యావ నంది మధు అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కాగ మృతుని కుటుంబం పేదరికం తో ఉండడంతో ప్రవాస భారతీయులు దుబాయ్ లో వారధి సంఘం మృతుని కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక చేయుతనందించారు. ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశం వెళ్లిన రామాజి పేట్ యువకులు 56 మంది కలిసి దుబాయ్ వారధి సంఘం ను ఏర్పాటు చేశారు.కాగ వీరు గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల తోపాటు,సేవ కార్యక్రమాలకు ఆర్థిక చేయూత అందజేస్తున్నారు.దీనిలో భాగంగానే మృతుడు మధు కుటుంబానికి 10,000 పది వేలు ఆర్థిక సాయం అందజేసి తమ సేవ భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా దుబాయ్ వారధి



సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

# జాల కథల సంపుటికి కువెంపు భాషా భారతి అనువాద పురస్కారం

కరీంనగర్ ప్రతినిధి,నవంబర్ 18,తెలంగాణ పత్రిక: కర్ణాటక ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాష్ట్రస్థాయి కువెంపు భాషా భారతి పురస్కారాలలో అనువాద విభాగంలో పురస్కారానికి 'జాల' కథల సంపుటి ఎంపికైనట్లు ప్రసిద్ధ రచయిత పెద్దింటి అశోక్ కుమార్ తెలిపారు. ఆయన రాసిన 12 కథలను బెంగళూరుకు చెందిన రచయిత్రి ఎంజి శుభ మంగళ కన్నడలోకి అనువదించగా 'జాల' పేరుతో వంశీ పబ్లికేషన్స్ వారు పుస్తకంగా ప్రచురించారు. దీనికి అనువాద విభాగంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ కువెంపు భాష పురస్కారం ప్రకటించింది. పురస్కారం కింద అనువాదకురాలికి 25వేల నగదు తో పాటు ప్రశంసపత్రము జ్ఞాపిక అందజేస్తారు




# రామాజీపేట్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ...

రాయికల్ నవంబర్ 18(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలంలోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిజమాబాద్ కు చెందిన స్వచ్ఛంద సేవ కార్యకర్త ధనుంజయ యాదవ్ క్రీడ సామాగ్రిని అందజేశారు.పాఠశాల విద్యార్థులు క్రికెట్ ఆడెందుకు కావలసిన క్రీడ సామాగ్రిని ధనుంజయ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుని పాఠశాల అధ్యాపక బృందం నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్,ప్రతాప్ రెడ్డి,గ్రామ నాయకులు కోల రాజు,హరీష్ రావు, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మర్కోడు గ్రామంలో ఆర్థిక పరిస్థితి మనస్థాపంతో ఉరి పెట్టుకొని మహిళ ఆత్మహత్య

తెలంగాణ పత్రిక:నవంబర్.18 .ఆళ్లపల్లి:మండలం లోని మర్కోడు గ్రామపంచాయతీలో ఆర్థిక పరిస్థితులు మనస్థాపనతో జల్లారపు సాగరిక.(26) ఉరి పెట్టుకుని ఆత్మహత్య. వివరాల్లోకి వెళితే భార్య భర్త ఇద్దరూ కష్టజీవులు సాగరిక రంజిత్ కుట్టు మిషన్ ద్వారా వచ్చే ఆదాయంతో కూలి పనికి పోయి వచ్చే డబ్బుతో వారి ఇద్దరు పిల్లలను పోషించుకొని జీవనం సాగించే వారని స్థానికులు తెలిపారు.హఠాత్తుగా ఈరోజు18 వ తారీఖున ఉదయం ఎవరి పనిలో వారు నిమగ్నమై ఉండగా ఎవరు లేని టైం చూసి జల్లారపు సాగరిక (26) సంవత్సరాలు.ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకుందని చూసిన తన భర్త రంజిత్ తమ్మునికి అక్కకు అమ్మకు కుటుంబ సభ్యులుకు వెంటనే సమాచారం అందించానని ఏడుస్తూ ఆవేదన చెందుతూ తెలిపాడు.సాగరిక కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా ఏడుస్తూ గ్రామంలో అందరి వారితో ఒక కుటుంబ సభ్యురాలుగా ఉండేదని ఆవేదన గురయ్యారు. జల్లారపు సాగరికకు భర్త ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఆళ్లపల్లి పోలీస్



స్టేషన్లో పిటిషన్ ఇవ్వగా పంచనామా చేసి పోస్టుమార్టం కొరకు ఇల్లందు పంపించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ రతీష్ కుమార్ తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలి

## -అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18:సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన



ప్రజల సమస్యలపై సమర్పించిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణిలో (66) అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ మెట్ పల్లి పట్టణ కార్యశాల సమావేశం...

మెట్టుపల్లి, 18, నవంబర్, ( తెలంగాణ పత్రిక ) మెట్ పల్లి పట్టణంలోని బిజెపి ఆఫీసులో బీజేపీ పట్టణ కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉప అధ్యక్షులు మరియు మెట్ పల్లి సభ్యత్వ ఇంచార్జ్ రుద్ర శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెంబర్షిప్ డ్రైవ్ ని విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో అత్యధికంగా 7000 ల పైచీలుకు మెంబర్షిప్ జరిగాయని అందుకు పట్టణ బిజెపి శాఖకు మరియు పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ అభినందనలు తెలియజేశారు. అలాగే రానున్న సంస్థ గత ఎన్నికలలో ఇలాగే కష్టపడుతూ మున్సిపల్ ని కైవసం చేసుకొని బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు బోడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా రాష్ట్ర బీజేవైయం కార్యవర్గ సభ్యులు దొని కెల న నవీన్, జిల్లా బీజేవైయం అధికార ప్రతినిధి బోడ్ల నరేష్, దేవరాజం



సత్యనారాయణ ,పట్టణ ఉపాధ్యక్షులు బోడ్ల నగేష్, మద్దేల లావణ్య, కలికోట శ్రీకాంత్, సుంకే అశోక్, పుల్ల సౌజన్య, రజిని రాజయ్య కలాలి రాజారెడ్డి లింగేశ్వర్. శ్రీనివాస్. లక్ష్మణ్ సత్యనారాయణ గౌడ్, జూంగోని అనిల్, బాతు భాస్కర్, మర్రి నందాకిశోర్, అరిగేలా రాకేష్, సాయి ప్రసాద్, రాజయ్య, రజిని తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న జరగబోయే మాలల సింహాగర్జన కరపత్రం ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 18 డిసెంబర్ 1న జరగబోయే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని నిజామాబాద్ జిల్లా మాల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ.. డిసెంబర్ 1న జరగబోయే మాలల సింహగర్జనకు ఉద్యోగులు విద్యార్థులు, మహిళలు, మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలికారు. రాజ్యాంగ హక్కులు కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరు కోవద్దు మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించదం



బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మగౌరవని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వాములు అవుదం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం జేఏసీ చైర్మన్ నిజామాబాద్ గైనిగంగారం, మాల సంఘం ల కామారెడ్డి జేఏసీ చైర్మన్ బంగారు సాయిలు, మాల మహాసభ జిల్లా అధ్యక్షులు కేశ్ పల్లి రవి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుంకరి మోహన్, మాల సంఘం పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, దళిత మహా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ పై చర్యలు తీసుకోవాలి...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 18 మాక్లూర్ మండలంలోని కేజీబీవీ విద్యార్థినినీ మంత్ర దగ్గరికి తీసుకెళ్లిన టీచర్ పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ.. కేజీబీవీలో ఆరో తరగతి విద్యార్థినిని మంత్ర దగ్గరికి తీసుకెళ్లిన ఘటనలో సీఆర్టీ గౌతమిరెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనకు సంబంధంలేని అమాయకులైన ముగ్గురిని బదిలీ చేయడం అన్యాయమన్నారు. నాయకులు అషూర్, సృజన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రవేట్ పాఠశాలల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిని సన్మానించిన ఎంఏ. హకీమ్

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్18. కోటగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తెల్ల రవికుమార్ ను మాజీ మండల కోప్షన్ మెంబర్ ఎంఏ. హాకీమ్ ఘనంగా సత్కరించారు. తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెల్ల రవికుమార్ ను నియమించినందుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఎంఏ.హకీమ్ మాట్లాడుతూ... పని చేసే వారికి గుర్తించి పదవులు ఇవ్వాలన్నారు. పనిచేసే వారికి గుర్తించి పదవులు ఇచ్చినట్లయితే ఆ పదవులకు న్యాయం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 25 ఏళ్లుగా ఉన్న ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయునిగా పాఠశాల నిర్వాహకునిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని గుర్తు చేశారు. సీనియర్ జర్నలిస్టుగా 25 సంవత్సరాల పాటు సమాజ సేవలో కొనసాగారని ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కథనాలు రాసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. పనిచేసే వారికి ఎ రంగంలో అయినా పదవులు లభిస్తే వాటికి న్యాయం జరుగుతుంది అన్నారు. గ్రామీణ



ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థ అధిపతికి రాష్ట్రస్థాయి పదవి లభించడం అభినందనీయమన్నారు. కాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ అర్షద్ సో హెల్ సమీర్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు...

## - పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-18-తెలంగాణ పత్రిక:- రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాగా, కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 8124 మంది అభ్యర్థులకు గాను, 4,665 మంది హాజరు కాగా, 3,459 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. సగటున 57.42 శాతం హాజరు నమోదయ్యిందని తెలిపారు. ఈ పరిశీలనలో రీజినల్ కోఆర్డినేటర్ పిజి రెడ్డి, డిపార్ట్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, పట్టణ తహసిల్దార్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఆపదలో ఆప్తుడిలా ఆర్థిక సాయం అందిస్తున్న అభిమన్యు రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి 19 మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలో సింగమ్మగూడ తాండ గ్రామపంచాయితీలో సభవత్ భద్రు నాయక్(60) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది . నియోజకవర్గంలో తన దృష్టికి ఏ ఆపదలో ఉన్న తనవరకు వస్తే మాత్రం తన వంతు సహాయం చేస్తున్నారు చించోడు అభిమన్యు రెడ్డి.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రంజిత్ నాయక్, నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ నర్సింహా నాయక్, బాబ్య నాయక్, బాల్ కోటి నాయక్, బాబు, మరియు గ్రామ పెద్దలు హిర్య నాయక్, వెంకటేష్ నాయక్, బాలు నాయక్ తండావాస్తవ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ



నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల జిల్లా కార్యదర్శి గా రుద్ర తిరుపతి...

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- సోమవారం రోజున వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పి ఎస్) వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మహబూబాబాద్ జిల్లా వికలాంగుల పోరాట సమితి (విహెచ్ పి ఎస్) సమావేశంలో అబ్బూరి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా పాత కమిటీని రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. తధానంతరం నూతన జిల్లా కమిటీ ని ఏర్పాటు చేశారు. వికలాంగుల జిల్లా కమిటీలో, వికలాంగుల హక్కుల పోరాట సమితి గూడూరు మండల నాయకులైన రుద్ర తిరుపతి, (వి హెచ్ పి ఎస్) స్థాపించినప్పటి నుండి నేటి వరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ, మండలంలోనే స్థానికంగా ఉంటూ వికలాంగుల సమస్యలను జిల్లా నాయకులకు, పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, అమలు అయ్యే దిశగా పనిచేస్తున్నారు. వారి శ్రమను, కృషిని గుర్తించి మరల అవకాశం కల్పిస్తూ, మహబూబాబాద్ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి.హెచ్.పి.ఎస్) జిల్లా కార్యదర్శిగా రెండవసారి రుద్ర తిరుపతిని నియమించినట్లు వారు తెలిపారు. ఈ పదవి నాకు రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఎండి. పాషా,




ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గుగ్గిళ్ళ పీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెలగోల వెంకన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ కుమార్ రెడ్డి, ఎం ఆర్ పి ఎస్. నాయకులు రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్య, నాలం రమేష్, జిల్లా నాయకులు గుర్రం ప్రభాకర్, బుడిగె శ్రీరాములు మిత్రులందరికీ, వి హెచ్ పి ఎస్. జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతాం

శేరిలింగంపల్లి నియోజకవర్గం,నవంబర్ 18,తెలంగాణ పత్రిక,గోపనపల్లి లో గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో రూ 49.75 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి,పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో రూ 49.75 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల



కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, సీనియర్ నాయకులు,కిరణ్, భను ప్రకాశ్,కిరణ్ కుమార్,లోకెందర్ రెడ్డి,రమేష్ ,ధీరజ్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్‌షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన సాయి మన్విత, సంకీర్తన

నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాష్ట్ర స్థాయి "కరాటే ఛాంపియన్‌షిప్-2024" మానుకోట కరాటే అకాడమీచే-నవంబర్ 17, ఆదివారం రోజున పాత కలెక్టర్ కార్యాలయం, మహబూబాబాద్ నందు నిర్వహించిన పోటీలో నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డిజీ స్కూల్ సాయి మన్విత,సంకీర్తన విద్యార్థులు ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్ ,శ్రీవర్షిత ద్వితీయ స్థానం పొంది %ా%సిల్వర్ మెడల్,అశ్వితతేజ్,స్నేహిత,భవిత మూడవ స్థానంలో నిలిచి బ్రౌన్జ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ,పాల్గొని విజేతలను,కరాటే మాస్టర్ వెంకన్న నాయక్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ ,సీనియర్ ఉపాధ్యాయులు రాజేందర్,మహేష్,గణేష్,పిఇటీలు



అజయ్,వసుంధరలు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు**
**- వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

సుల్తానాబాద్, నవంబర్-18 (తెలంగాణ పత్రిక): జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిన్నింగ్ మిల్లులో పత్తి రైతులు తమ యొక్క పత్తిని సిసిఐ కు అమ్ముకునే విధానంలో కంప్యూటర్ సాఫ్ట్వేర్, జిన్నింగ్ ప్రాసెస్, జిన్నింగ్ మిల్లులో గల పత్తి స్టాక్స్ విచారించి తెలుసుకున్నారు. పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, జిన్నింగ్ మిల్లులో మంచినీరు, టాయిలెట్లు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర



వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని కలెక్టర్ తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కలవకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మనోహర్, సిసిఐ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-18 (తెలంగాణ పత్రిక): ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలను (18 నుండి 24 నవంబర్ 2024) పురస్కరించుకుని సోమవారం సమగ్ర జిల్లా అధికారుల సముదాయము పెద్దపల్లి లోని సమావేశ మందిరం నందు మెడికల్ ఆఫీసర్లకు ఫార్మసిస్టులకు, స్టాఫ్ నర్స్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి, పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అనగా సూక్ష్మజీవులు (బ్యాక్టీరియా, వైరస్లు, ఫంగస్, పరాన్నజీవులు) ఇన్ఫెక్షన్లను నయం చేయడానికి ఉపయోగించే మందులకు నిరోధకతను పెంచుకోవడాన్ని అంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అంటారని అన్నారు.ఏఎంఆర్ రకాలు:1. బ్యాక్టీరియల్ రెసిస్టెన్స్ (ఉదా: ఎంఆర్ఎస్ఎ, టీబీ)
2. వైరల్ రెసిస్టెన్స్ (ఉదా: హెచ్ఐవీ, ఇన్ఫ్లుయెంజా)
3. ఫంగల్ రెసిస్టెన్స్ (ఉదా: క్యాండిడా)
4. పరాన్నజీవుల నిరోధకత (ఉదా: మలేరియా)

ఏఎంఆర్ కారణాలు: అంటీమైక్రోబియల్స్ వినియోగం ఎక్కువగా ఉండటం.సరిపడని మోతాదు, చికిత్స కాలం.కొత్త అంటీమైక్రోబియల్స్ అభివృద్ధి లేకపోవడం.ఇన్ఫెక్షన్ నియంత్రణ పద్ధతులు మొదలగునవి ఉంటాయని అన్నారు. ఈ సమస్య నివారణకు సరైన ఆంటీ మైక్రోబియల్ లను వాడడం, టీకాల



కార్యక్రమం, ఇన్ఫెక్షన్ల నివారించే కార్యక్రమం,స్టీవార్డ్ షిప్ ప్రోగ్రాములు, ఆంటీ మైక్రో బియాల్ పైన రీసెర్చ్, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుచున్నవని అన్నారు. అందుకే వీటి పైన ప్రాథమిక వైద్యములో భాగస్వాములైన డాక్టర్లు ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్స్ లకు అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి సుధాకర్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ (టీబి), డాక్టర్ బి కిరణ్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ (చైల్డ్ హెల్త్ ఇమ్యూనైజేషన్,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 18 నవంబర్-2024 ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

**- జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలు సమగ్ర సర్వేలో నమోదు చేసిన మున్సిపల్ కమిషనర్, ఎన్యుమరేటర్లు**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18: తెలంగాణ పత్రిక సోమవారం, మెదక్ పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది సమగ్ర కుటుంబ సర్వే సంబంధించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా ప్రజల సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని నిన్నటి వరకు 62.93 సమగ్ర కుటుంబ సర్వే నమోదయిందని 1,37,673 కుటుంబాలకు.సమగ్ర సమాచారాన్ని సేకరించామని ఎటువంటి



పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమాచారాన్ని సేకరించిన సమాచార ఫార్మ్ లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# లగిచర్ల గిరిజనుల భూములు గుంజుకోవద్దు. కేసులు ఎత్తి వేయాలి..

తుంగతుర్తి : నవంబర్ 18. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.తుంగతుర్తి మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ. ఫార్మా విలేజ్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గం లోని లగాచెర్ల గిరిజనుల భూములను గుంజుకోవడం.. కడుపు మంట తో తిరుగుబాటు చేసిన వారిపై విచక్షణ రహితంగా ముఖ్యమంత్రి సోదరుడి అనుచరులు ఇండ్ల మీద పడి దాడులు చేయడాన్ని. అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం ఆప్రాంతం లో భూములు సేకరించాలి అనుకున్నప్పుడు అక్కడున్న రైతుల మనోభావాలు దెబ్బతిన కుండా ముందే ఆలోచన చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని. నియంతృత్వ ధోరణి తో ఏక పక్ష నిర్ణయం తీసుకున్నాందునే గిరిజన రైతుల్లో తిరుగుబాటు కు కారణ మైంది అని అన్నారు. తుంగతుర్తి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వారు మాట్లాడుతూ నిరుపేద గిరిజనులైన మహిళలు. పురుషులు అనే తేడా లేకుండా రాత్రి పూట ఇండ్ల మీద పడి పోలీసులు దాడులు అరెస్టులు చేయడం శోచనియమని అన్నారు. దాడులకు గురైన గిరిజన కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని.కేసులు బే షరతుగా ఎత్తివేయాలని. జైల్లో పెట్టిన వారందరిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేస్తున్నాం.ఈ ఘటనలో సంభందం లేని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని అక్రమంగా జైల్లో పెట్టడాన్ని. అలాగే బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారకరామారావు గారిని ఇరికించి అరెస్ట్ చేయాలని చూసే ప్రయత్నాన్ని ఖాహందిస్తున్నాం. ఈ సమావేశం లో. మాజీ సర్పంచ్ లాకావత్ యాకు నాయక్, బుక్యా రవి నాయక్, కుంటపెల్లి సుధాకర్ ఎక్స్ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకకు హాజరైన మోకు దెబ్బ రామేష్ గౌడ్

నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం లోని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ గుడిపూడి అరుణ -రాంచందర్ రావుల ఏకైక కుమారుడు మధులిక -పృద్వీర్ ల పుత్రిక అద్వీత రావు పుట్టినరోజు వేడుక హన్మకొండ లోని అస్పుంత బంకెట్ హల్ లో జరిగింది. ఈ వేడుకకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై చిన్నారి అద్విక రావు ను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ జూనియర్ %ఉ% డిగ్రీ ప్రిన్సిపాల్ మాచర్ల



రమేష్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్, డా. అర్షనపల్లి మోహన్ రావు,కాకతీయ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వీరమళ్ళ మాధవరెడ్డి, కాకతీయ గురుకులం కరెస్పాండంట్ కమలాకర్ రావు మాదారపు చంద్రశేఖర్, దేవునేని అంజయ్య, ఎంఈఓ. కొర్ర సారయ్య,, చలపతి రావు, యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చొద్దు-కుల్లింప చేసుకోవాలి...

**- ఎంఎఒ మహేందర్.**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 18:వరి పంట కోసిన అనంతరం కొయ్య కాలును కాల్చి పంటలకు మేలు చేసే క్రిమి కీటకాలను, భూసారాన్ని నశింప చేసుకోవద్దని,పంట దిగుబడిని దెబ్బతీసుకోవద్దని ఎంఏవో బి.మహేందర్ రైతులకు సూచించారు. మండలంలోని చిన్ననాగారం లో వరి కోసిన కొ య్య కాలు పొలాలను క్షేత్రస్థాయిలో సోమవారం ఆయన సందర్శించి రైతులకు సూచనలు ఇచ్చారు. కాల్చితే దట్టమైన పొగలు వ్యాపించి పర్యావరణం దెబ్బతింటుందన్నారు.సహజంగా కొయ్యలు భూమిలో మురిగి పోవడానికి ఎకరానికి 50 కిలోల సూపర్ఫాస్ పేట్, 15 కేజీల యూరియా కలిపి దుక్కి పై చల్లి నీటి తడి పెట్టి కలియ దున్నితే భూమిలో కలిసిపోయి పోషకాలు పెరుగుతాయన్నారు.



కార్యక్రమంలో ఏ ఈ ఓ భాస్కర్ రైతులు నాయిని కోమలత గుండ్ల ఎల్లయ్య బండారి వెంకన్న దాసరి రాజయ్య భూక్య రాములు తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవం సంస్కృతికలో వాణి విద్యాలయం ప్రతిభ...





### -విజేతలను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు -ప్రిన్సిపాల్ వాణి

(తెలంగాణ పత్రిక' ఖమ్మం వైరా నవంబర్ 18)జాతీయస్థాయిలో బాలోత్సవం మధిరలో ఈనెల 15, 16 తేదీల్లో జరిగినటువంటి కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వాణి వివేకానంద విద్యార్థులు జాతీయస్థాయిలో సీనియర్ జానపద నృత్యం విభాగంలో ద్వితీయ బహుమతి సత్తా చాటుకొని విభాగాల్లో ప్రథమ బహుమతి ఎం సాయి ప్రసన్న, నేతి పద్యాలలో సీనియర్ విభాగంలో కమిషనర్ బహుమతి ఎస్.కె సుల్తాన్ మహమ్మద్, అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది బహుమతులు పొందిన వారు అందరిని కరస్పాండెంట్ కోటేశ్వరరావు ప్రిన్సిపాల్ వాణి ప్రత్యేక అభినందించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు ఎటువంటి కాంపిటీషన్లోనైనా చదువులో క్రీడల్లో గాని, అన్ని విభాగాల్లో ముందు ఉంటారని భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించలని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# వరి కొయ్యకాలు తగలపెట్టవద్దు...

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 18) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామంలో ఈ రోజు మండల వ్యవసాయ అధికారి ప్రణీత,ఏఈవో రవళి, పంటల నమోదు పరిశీలనలో భాగంగా రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించడమే కాకుండా ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పర్యావరణ%శీ% ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని,వరి కొయ్యకాల్లకు నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుతుందని అలాగే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది, పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. వరి కొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడ%శీ%తో దిగుబడి పెరుగుతుంది. తద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించొచ్చని రైతులకు సూచించడం జరిగింది.వరికొయ్యలను



(కొయ్యకాలు) కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని తెలిపారు.

# పోగుల లత న్యాయ పోరాట కమిటి ఏర్పాటు...

### - కమిటీ అధ్యక్షురాలిగా వెల్గొండ పద్మ

తెలంగాణ దినపత్రిక నవంబర్ 18 జగిత్యాల జిల్లా ప్రతినిధి ఇటీవల వరకట్నపు హత్యకు గురైన "పోగుల లత పేరుతో న్యాయ పోరాట కమిటీని" ఏర్పాటు చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల లత నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట గ్రామంలో హత్యకు గురి అయిన విషయం అందరికీ తెలిసిందే. వరకట్నపు హత్యలు, వేధింపులు, హింసలు జరుగ కూడదని ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు ఏకమై ఈ కమిటీ ఏర్పాటు చేసుకున్నారు.పోగుల లత న్యాయ పోరాట కమిటి కన్వీనర్ గా ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ ను నియమించారు. చైతన్య మహిళా సంఘం ప్రతినిధులు కే.శ్రీదేవి, వొటార్కర్ శ్రీదేవి, హక్కుల సంఘాల ప్రతినిధులు అయిన అరిగెల పద్మ, పుల్ల సుచరిత, సుశీల తో పాటు మృతురాలి తల్లి పోగుల మల్లేశ్వరి లను కో - కన్వీనర్లు గా నియమించారు. ఈ కమిటి పోగుల లత న్యాయ పోరాట కమిటి గా పని చేస్తూ, ఆమె హత్య పట్ల



చట్టపరంగా సరైన న్యాయం జరిగేంత వరకు ఉద్యమాలు, ఆందోళనలు చేపట్టాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. త్వరలో సరైన ప్రణాళికతో కార్యాచరణ ప్రారంభం చేస్తామని కమిటీ నాయకురాళ్ళు ప్రకటించారు.

# 22 వ డివిజన్లో శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### - టియుఎఫ్ఐడిసి నిధులు ఒక్కో వార్డుకు కోటి 60 లక్షలతో అభివృద్ధి పనులు

నర్సంపేట నవంబర్ 18(తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ... నర్సంపేట పట్టణంలో అంతర్గత రోడ్లు మురికి కాలువలు కల్వర్టులు నూతన నిర్మాణం కోసం 14వ ఆర్థిక సంఘం నిధులు నాలుగున్నర కోట్ల నిధులు,టియుఎఫ్ఐడిసి నిధులు 25 కోట్లు వెచ్చించి పట్టణమంతా సుందరీకరణ చేస్తున్నామని పనులు త్వరితగతి న పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గత ఐదు సంవత్సరాలలో నిధుల కొరుతతో అభివృద్ధి జరగలేదని పట్టణంలో మురికి కాలువలు,రోడ్లు శిథిలమైపోయాయని ప్రజలకు రవాణా సౌకర్యంతో పాటు మురికినీరు ఎక్కడికి అక్కడ పేరుకుపోయి పట్టణం దుర్గంధంతో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో పట్టణంలో రోడ్లు గాని డ్రైనేజీలు గాని శుభ్రంగా ఉంటాయని శుద్ధి చేసిన మంచినీటిని నిత్యం ప్రజలకు అందించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ



సందర్భంగా 15,4, 6,8 ,9 ,18 ,19, 20,24 డివిజన్లలో శంకుస్థాపనలు చేయడం జరిగింది.వీటితోపాటు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ తో ఆరవ డివిజన్లో పాఠశాల భవనానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడాలలో రాణిస్తున్న విద్యార్థులు...

### - 10వ జోనల్ మీట్ లో బద్దెనపల్లి గురుకుల విద్యార్థుల ప్రతిభ

### - విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ దర్శనాల పద్మ

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 18 రాజన్న జోన్ లో నవంబర్ 11 నుండి 14 వరకు జరిగిన జోనల్ వెయిట్ మెదక్ జిల్లాలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల /కళాశాలలో జోనల్ క్రీడాలు నిర్వహించారు. ఈ క్రీడాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థునులు పాల్గొని అండర్ 14 విభాగంలో ఖో- ఖో లో ప్రథమ స్థానం, అండర్ 17 విభాగం బ్యాట్మెంటన్ లో ప్రథమ స్థానం, అండర్ 19 విభాగంలో బ్యాట్మెంటన్ ప్రథమ స్థానం, హ్యాండ్ బాల్ జట్టు ద్వితీయ స్థానం సాధించారు. అథ్లెటిక్స్ అండర్ 17 విభాగంలో జి రుషిత హై జంప్ గోల్డ్ మెడల్, డిస్కస్ త్రో లో పి శరణ్య సిల్వర్ మెడల్, 3 కె రన్ విభాగంలో ఈ సుచరిత సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. జోనల్ మీట్ లో ప్రతిభ చాటున విద్యార్థునులను బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దర్శనాల పద్మ ఆధ్వర్యంలో ఆధ్యాపక బృందం మార్నింగ్ అసెంబ్లీలో క్రీడాలను ప్రతిభ కనబరిచిన విద్యార్థునులను అభినందించారు. విద్యార్థునులను అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపల్ రమ్యకృష్ణ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వింధ్య మాలతి, పిడి అలేఖ్య, పీఈటి జ్యోతి, ఉపాధ్యాయ ఆధ్యాపక బృందం





అభినందించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దర్శనాల పద్మ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థునులు చదువుతోపాటు క్రీడాలలో కూడా అరణిస్తున్నారని ప్రతిరోజు వారికి ట్రైనింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థునులు జోనల్ క్రీడాలలో రన్నించడంతో పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు,

# దళిత రైతు భూమిని కబ్జా చేసిన భూ కబ్జా దారునిపై చర్యలు తీసుకోవాలి

### - కబ్జాదారునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి.

### - డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 18(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా కాజీపేట మండలం కుమ్మరి గూడెం గ్రామానికి చెందిన దళిత రైతు అరూరి కుమారస్వామి భూమిని అక్రమంగా కబ్జా చేసిన ఎర్రబెల్లి ఉపేందర్ రావ్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోని భూ కబ్జా దారుడి నుండి దళిత రైతు భూమిని కాపాడాలని, భూమిని కబ్జాచేసి శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ఉపేందర్ రావ్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దళితుల భూములకు రక్షణ కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్ హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కి బాధిత కుటుంబంతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడికొండ రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 1354,1357 లలో 2-20 రెండు ఎకరాల ఇరవై గుంటల భూమిలో ఉపేందర్ రావ్ అతని అనుచరులు అక్రమంగా రోడ్లు, డ్రైనేజీ, నర్సరీ మరియు ప్రహరి గోడ నిర్మించి భూమిని కబ్జా చేయడం జరిగిందని, ఉపేందర్ రావ్ రాజకీయ అండదండలు, అదికారుల ప్రోద్భలంతో తన దళితుల భూములను అప్పనంగా కాజేసి కపిల్ హెమ్స్ మరియు ఉజ్వల



పబ్లికేషన్స్ నిర్మాణం చేపట్టారని అన్నారు. దళిత రైతులకు సరైన పత్రాలు, తెలంగాణ పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న కూడా వీరు కావాలనే తప్పుడు పేపర్లు సృష్టించి దళిత రైతులను బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు దృష్టి సారించి దళితుల భూములను కబ్జా చేస్తున్న భూ కబ్జా దారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోని దళితుల భూములకు రక్షణ కల్పించాలని, అక్రమంగా భూమిని కబ్జా చేసుకున్న ఎర్రబెల్లి ఉపేందర్ రావ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని జిల్లా పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దళిత రైతు భూ బాధితుడు అరూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు షార్ట్ ఫిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఎన్నిక





చిగురుమామిడి,నవంబర్18 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ ఫిల్మ్ భవన్ లో జరిగిన తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆవిర్భావ మహోత్సవం అట్టహాసంగా జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ,సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ రంగు భాస్కర చారి,పురుమళ్ళ శ్రీనివాస్,తిప్పర్తి ప్రభు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులుగా బడుకోలు దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రోహిణి రజాక్, ఉపాధ్యక్షురాలుగా జవాజి సునీత,కోశాధికారిగా నిమ్మల శ్రీనివాస్ లతోపాటు సహాయ కార్యదర్శిగా చిగురుమామిడి మండలానికి చెందిన శ్రీరామోజు రాజ్ కుమార్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల కళాకారులు పెనుకుల తిరుపతి,చందబోయిన పరుశురాములు,కూతాడి కొమురయ్య,కనపర్తి బ్రహ్మానంద చారి,మల్లం బాలయ్య,గందె కొమురయ్య, వేమునూరి సంపత్,సిలగాని అశోక్,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు శ్రీరామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇంత పెద్ద సంస్థలో సహాయ కార్యదర్శిగా నన్ను ఎన్నుకున్నందుకు సంస్థ పెద్దలకు అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నాడు.

# అల్లీపూర్ లో కుటుంబ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్ నవంబర్ 18(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో చేపట్టిన సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వేలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలకు వారి వివరాలు క్లుప్తంగా చెప్పాలని ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని అన్నారు .తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారుగడిచిన సంవత్సర కాలంలో ఉచిత బస్ ప్రయాణం తో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ మరియు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసింది అని అన్నారు.కొంత మందికి రుణమాఫీ టెక్నికల్ ప్రాబ్లమ్స్ రేషన్ కార్డు ఇతర కారణాల వల్ల జరగలేదు వాస్తవం అని కానీ అధికారులు వారి కుటుంబ వివరాలు సేకరించారు. నిధుల కొరతతో జాప్యం అవడం వాస్తవం అని కానీ తొందరలోనే 2 లక్షల పైన ఉన్న వారివి కూడా అందరికి రుణమాఫీ అవుతుంది అని తెలిపారు.గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రన్ని అప్పుల



ఊబిలోకి నెట్టింది అని అందరికీ తెలిసిందే అయిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 18,000 కోట్ల రుణమాఫీ జరిగింది ఇంకా 10, 000 కోట్లు వెచ్చించి 2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు.నిధుల కొరతతో కొన్ని పథకాలు జాప్యం వాస్తవం కానీ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ తో పాటు అన్ని పథకాలు త్వరలోనే అమలు చేస్తుంది అని ఎమ్మెల్సీ తెలిపారు.

# కార్తీక మాసంలో ఉసిరిచెట్టు జిల్లేడుచెట్టు పూజలు

నూతనకల్ నవంబర్ 18 తెలంగాణ పత్రిక నూతనకల్ మండల కేంద్రంలో కార్తీక మాసం సందర్భంగా గ్రామ మహిళలు కార్తీక వనభోజనాలు,ఉసిరి చెట్టు, జమ్మి చెట్టు,తెల్ల జిల్లేడు చెట్టు పూజలు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మహిళలందరూ పూజలు నిర్వహించారు. ఈ పూజలలో



నూతనకల్ మాజీ ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, బద్దం జ్యోతి ,మసిరెడ్డి పుల్లమ్మ, యాస మంజుల, యాస జ్యోతి,సామ గంగమ్మ,లక్ష్మమ్మ,కొమరెల్లి సంగీత,యాస సంతోష ఆకుల మమత,మహిళలు అందరూ పాల్గొన్నారు

# దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కల యోగేశ్వర్ తాత వక్కల గోపాల్ మృతి చెందగా వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ సీనియర్ నాయకులు వైదుగుల రాజిరెడ్డి మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయసాబ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దండెం రాజేష్ శ్రీపతి కుమారుస్వామి మద్ది మేడారం డైరెక్టర్ భూ%శీ%పల్లి శ్రీనివాస్ బీసీ గ్రామ అధ్యక్షులు అడిచెర్ల శ్రీనివాస్ ఎస్సీ. సెల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి కృష్ణ నాయకులు బొడిగే సుమన్ గౌడ్ ఎండి హస్సన్ శ్రీపతి



యుగేందర్ గౌడ్ కలిమి రాకేష్ సంఘ లింగం వైనాల రాజు ముట్నేని రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాశ్యత అవగాహనా సదస్సు...

కొరంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్18,తెలంగాణ పత్రిక ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రం లో కేజీబివీ స్కూల్ లో కళాజాతర ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాశ్యత అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిదులు స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ముకేశ్, పీల్డ్ ఆఫీసర్ మాన్సింగ్ పాలుగోన్నారు, బ్యాంక్ మేనేజర్ ముకేశ్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు పై వారు ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఉండాలి,అలాగే 18 సంవత్సరాలు పై బడి ఉన్న బ్యాంక్ అకౌంట్ ఉండి ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం పథకం నుండి పిఏంజెజెవై 436 రూపాయలు చెలిస్తే 2లక్షలు,పిఏంఎస్ బివై 20/- రూపాయలు చెలిస్తే 2లక్షలు,ఎస్ బి ఐ ప్రతి సంవత్సరానికి 1000/-రూపాయలు చెలిస్తే 20లక్షలు రూపాయలు ఇన్సూరెన్స్



వర్తిస్తుదని వారు అన్నారు, ఈ కార్యక్రమం లో కళాజాతర బృందం, కెజిబివి ఉపాధ్యాయులు పాలుగోన్నారు.

# కష్టాన్ని ఇష్ట పడితేనే విజయం...

**- విద్యార్థి నేత ఎరవెల్లి జగన్**

**- విద్యార్థులకు నోటు పుస్తకాల వితరణ**

వీర్నపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 18:విద్యార్థులు చిన్నప్పటి నుండి కష్టాలను ఇష్టాలుగా మలుచుకోవాలని, కన్నీళ్లను దిగమింగి జీవితంలో ఎదగాలని జే ఎన్ టి యు విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ అన్నారు.వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం హైదరాబాద్ జే ఎన్ టి యు యూనివర్సిటీ అందించిన నోటు పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులే కీలకం అన్నారు. నేటి యువత తాత్కాలిక ఆనందాల కోసం బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకుంటుందని, విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా, చిన్నప్పటి నుండే కష్టపడి చదవాలని కోరారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఇష్టాలుగా మలుచుకోవాలన్నారు.. అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జే ఎన్ టి యు యూనివర్సిటీ అందించిన నోటు పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంగల శ్రీనివాస్, భూక్య గజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సమాధాన కుమారి, డా.మహేశ్వరి, రమ్య, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్





గౌడ్, అడ్వకేట్ గజ్జెల ప్రశాంత్, దేవేందర్, శంకర్, సతీష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఓటు జీఎంగా పదోన్నతి పై వెళుతున్న ఏజెంట్ గోపాల్ సింగ్ కు ఘన సన్మానం

నస్పూర్, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక): శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 3 గనిపై సోమవారం ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అధ్వర్యంలో ఎస్ఆర్పి గ్రూప్ ఏజెంట్ గా విధులు నిర్వర్తిస్తూ, ఎస్ఓటు జీఎంగా పదోన్నతి పై రామగుండం ఏరియాకు బదిలీపై వెళ్తున్న గోపాల్ సింగ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షులు కలవేణ శ్యామ్, సంయుక్త ప్రధాన కార్యదర్శి గరిగే స్వామి, సెంట్రల్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తిరుపతిరాజు, ప్రధాన కార్యదర్శి మారపెల్లి బాబు, కేంద్ర కార్యదర్శి తోకల వెంకటస్వామి, మహేందర్ రెడ్డి, ఫిట్ కమిటీ నాయకులు నరసింహారెడ్డి, సుధాకర్, వేణు, బండ లక్మణ్, ఇండ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**కోతుల దాడులపై శాశ్వత పరిష్కారం...**

ఎస్ఆర్పి ఏరియా వర్క్ షాప్ కార్మికులను కలిసి శనివారం విధి నిర్వహణలో ఉన్న మోర్ లక్ష్మయ్య అనే కార్మికుడిపై కోతులు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయన వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం డివైజిఎం అందుబాటులో లేనందున ఎలక్ట్రిక్, మెకానికల్ ఇంజనీర్ లతో మాట్లాడి కోతుల బెడద నుండి శాశ్వత పరిష్కారం దిశగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ





బ్రాంచ్ కమిటీ ఫిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బస్మాబిషేకం...

**- అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్న భక్తులు**

తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 18 : కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో 365 కేజీల బస్మంతో బస్మాబిషేకాన్ని భక్తి శ్ర నిర్వహించారు. తెల్లవారు జామున పంచామృతాలతో పరమశివుడికి రుద్రాభిషేకం చేసి అందమైన పూలతో స్వామి వార్లను అలంకరించారు. ఈసందర్భంగా దీక్షా స్వాముల భజనలు, శివనామ కీర్తనలతో దేవాలయాలు దద్దరిల్లాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మాజీ జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ ప్రత్యేక పూజలు చేశారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్త జనం: కాకతీయుల నాటి చారిత్రక శివాలయాలకు భక్తులు తెల్లవారుజామునే తరలి వచ్చారు. మహిళా భక్తులు దేవాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి, పూజలు చేశారు.పాదయాత్ర గా వచ్చిన భక్తుడు: నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్షా స్వామి ఆదిత్య శెట్టిపాలెం నుండి పాదయాత్రగా ఆదివారం రాత్రి పిల్లలమర్రి శివాలయాలకు వచ్చి భక్తిని చాటుకున్నారు. సోమవారం దేవాలయంలో నిర్వహించిన అభిషేకం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రేపు అన్నాబిషేకం :అరుద్రా నక్షత్రం సందర్భంగా మంగళవారం ఎరకేశ్వర, నామేశ్వర స్వామి దేవాలయాలు రుద్రాభిషేకం అనంతరం అన్నాభిషేకం చేస్తున్నట్లు అర్చకులు







సంతోష్ శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వేములవాడకు వరాల జల్లు...

వేములవాడ నవంబర్ 18 తెలంగాణ దినపత్రిక127.65 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వంవేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.127.65 కోట్లు సోమవారం మంజూరు చేసిందివేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు రూ.76 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వేములవాడ ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు ఉన్న రోడ్లును వెడల్పు చేసేందు రూ.47.85 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారుమూలవాగులో ఉన్న బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు పైప్లైన్ నూతన డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.8 కోట్ల పనులకు పరిపాలక ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న ఆలయానికి అభివృద్ధి సంక్షేమం కోసం 127 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల వేములవాడ పట్టణవాసులు రాజన్న భక్తులు, హర్షం వ్యక్తం



చేస్తున్నారు. నిధులు మంజూరీకి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు

# అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలి....

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రం అందజేత**

**- ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్**

నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే 11 నెలలు కావస్తున్న దళితులకు ఇచ్చిన హామీ మాత్రం అమలు కాలేదు అని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నమిండ్ల క్లమెంట్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత బంధు కు బదులుగా అంబేద్కర్ అభయ హస్తం ద్వారా అర్హులైన దళితులకు 12 లక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించిన సందర్భంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు క్లేమెంట్ మరియునర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల పెల్లి ఉప్పలయ్య నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా నమిండ్ల క్లేమెంటు గారు మాట్లాడుతూ ప్రతి దళితుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావడానికి పూర్తి స్థాయిలో పనిచేసినారు



మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన దళిత కుటుంబాలకు అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షలు మంజూరు చేయించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున సీఎం కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు నల్ల బాబురావు గుండెల్ని రవి పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# 50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు

నవంబర్, 18గద్వాల్ తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లా:ఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో మైనారిటీ షాదిఖానా భవన నిర్మాణ పనులకు బిల్లులు చేయడానికి ఓ వ్యక్తి నుంచి 50,000 రూపాయల లంచం తీసుకుంటూఎర్రవల్లి చౌరస్తాలో రెడ్ హ్యాండెడ్ గా అధికారులకు పట్టుబడిన ఇటీక్యాల మండల పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు..



# జోనల్ క్రీడాల్లో హుజురాబాద్ గురుకుల విద్యార్థులు ప్రతిభ



**- ఓవరాల్ ఛాంపియన్షిప్ గా హుజురాబాద్ విద్యార్థుల ప్రభంజనం.**

హుజురాబాద్ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)సిరిసిల్లా 'కరీంనగర్ మెదక్ జిల్లాల పరిధిలో 10 జోనల్ మీట్లో హుజురాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడాకారులు సత్తా చాటారు. మెదక్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల స్కూలు - ఈ నెల 11 నుండి 14 వరకు 43 గురుకులాకు చెందిన 1100 మంది విద్యార్థినిలు కోకో, కబడ్డీ, షాట్ పుట్ టెన్నికైట్ నిర్వహించారు.



హుజురాబాద్ గురుకుల క్రీడాకారులు 100, 200 మీటర్ల రన్నింగ్, డిస్కస్ త్రో. మొదటి స్థానం ఎన్. సిరి. అండర్ 14 కబడ్డీ మొదటి స్థానం అండర్ 14 వాలీబాల్ రెండవ స్థానం, ఓవరాల్ చాంపియన్షిప్ హుజురాబాద్ విద్యార్థులు మొదటి విజేతలుగా ప్రభంజనం సృష్టించారు. కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా, ఉపాధ్యాయులు. పీడీ, పీఈటిలుగా స్వరూప, నిరోషా పాల్గొన్నారు. అత్యంత ప్రతిభ కనబరించిన పుజురాబాద్ గురుకుల విద్యార్థినీలను అందరూ ప్రత్యేకంగా అభినందించారు.

# దివ్యాంగుల కోసం మోకరిల్లిన అదనపు కలెక్టర్-ఫైజాన్ అహ్మద్

**- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-18-తెలంగాణ పత్రిక:- దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఫైజాన్ అహ్మద్ కు సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ లో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఆదనపు కలెక్టర్ కి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాలువతో తనని సత్కరిస్తున్న నేపథ్యంలో వారి కోసం అదనపు కలెక్టర్ అయినప్పటికీ వారికోసం మోకాళ్లపై నిలబడి తీసుకున్న శాలువ సత్కారపు సన్నివేశపు చిత్రాన్ని చూసిన ప్రతీఒక్కరికి అధికారి అంటే ఎక్కడ అధికారాన్ని చూపాలో ఎక్కడ ఇలా అధికారం ఉన్న కూడా సమాన్యప్రజలకోసం వారికి విలువనివ్వాలో తెలిసిన వ్యక్తి అని పలువురు కొనియాడుతున్నారు. అనంతరం దివ్యాంగుల వినతీ పత్రం స్వీకరించిన తర్వాత వారితో మాట్లాడిన అనంతరం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో



కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. వారిలో రాష్ట్ర కన్వీనర్ సట్టి సాయన్న, కో కన్వీనర్ కే ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్యం, సెక్రటరీ కే భగవాన్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# సీఎం పర్యటనతో వేములవాడలో ఈ ప్రాంతం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తుంది

**- వేములవాడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 18:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనతో ఈ ప్రాంతం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సీఎం వేములవాడ పర్యటన నేపథ్యంలో సోమవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 20 బుధవారం రోజున ఉదయం 10.30గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ వేములవాడకు చేరుకుంటారని, పర్యటనలో భాగంగా ఆయన జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు చేస్తారని, అనంతరం గుడి చెరువు పార్కింగ్ ప్రదేశం లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్నట్లు తెలిపారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి, విస్తరణ చేపడుతున్నామని, 2023- 24 బడ్జెట్ లో రాజన్న ఆలయానికి రూ.50 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని, కేసీఆర్ గతంలో ఏటా 100 కోట్ల రూపాయలు కేటాయిస్తామని మోసం చేసి రంగు రంగుల బ్రోచర్లతో కాలం వెల్లదీస్తే, తాము ఎక్కడ చెప్పకున్నా అధికారం చేపట్టిన కొన్ని నెలల్లోనే ఆలయం, పట్టణ అభివృద్ధికి, ఇప్పటికీ రూ.127 నిధులు కేటాయించి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో మరింత ముందుకు వెళ్లే క్రమంలో వేములవాడకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికేందుకు జిల్లాలోని పట్టణాల నుండి గ్రామాల నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులకు

# ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు**



నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు ఆదేశాల మేరకు చలో హన్మకొండ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభకు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. ఇట్టి సభకు విచ్చేయుచున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది సందర్భంగా... మన ప్రజా ప్రభుత్వం మహిళలకు ఇందిరమ్మ రాజ్యంలో భాగంగా మొదటి ప్రాధాన్యత కల్పించారు మహాలక్ష్మి పథకంలో భాగంగా తెలంగాణ తల్లి అమ్మ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు సబ్సిడీ వంట గ్యాస్, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు పెద్ద మొత్తంలో రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల ఉచిత వైద్య సేవలు పొందవచ్చును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 కి సంవత్సరం పూర్తి అవుతున్న శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పరిపాలన ప్రజా పాలనలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మహిళలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో సంవత్సర కాలంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు రూపొందించడం జరిగింది రానున్న కాలంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి ఇందిరమ్మ రాజ్యం అంటే ఏంటో చూపిస్తామని అన్నారు, రేపు జరగబోయే విజయోత్సవ ర్యాలీ నర్సంపేట నుండి పెద్ద మొత్తంలో 6000 (మహిళా) అక్క చెల్లెలను విజయోత్స సభకు తరలించాలని కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ ప్రధాన కార్యదర్శిలు బూత్ కమిటీ విభాగం నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ఎన్రోలర్స్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ మహిళలకు అండగా ఉండి ఇట్టి సభను విజయవంతం చేయుటలో భాగస్వామ్యం కావాలని కోరుతూ పిలుపునిస్తూ ధన్యవాదాలు ..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి

**- నల్లబెల్లి మండల బిఆర్ఎస్ నాయకులు**



నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నల్లబెల్లి మండలం నందిగామ వాస్తవ్యులు గాజులపాటి శోభ కిషన్ రావు దంపతుల కుమారుడు శివకుమార్ లాస్వికతో నిన్న దుగ్గొండి మండలం కేశవపురంలో వివాహం జరగక ఈరోజు నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి ,పిఎసిఎస్ చైర్మన్ చెట్టు పల్లి మురళి , మాజీ సర్పంచ్ నాగులగాని సలేంద్ర నాగేశ్వరరావు మండల పార్టీ ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్ జంగిలి రాజు జంగిలి వెంకట్రాజు మెడిపెల్లి సదయ్య దుడూరి రవి జంగలి శంకరయ్య గాజులపాటి బిక్షపతి సంఘ రఘుబాబు ఇంగోలి విజేందర్ ఎన్ .కిరణ్ భూక్య సీతారాం దదుల రాజేష్ ఇస్లావత్ గణేష్ మరియు గ్రామ పార్టీ నాయకులు ఆశీర్వదించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం....



నవంబర్ 18గద్వాల్ తెలంగాణ పత్రికఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు ఈరోజు ఆలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామం నందు వడ్లకొనుగోలు కేంద్రంలో ప్రారంభించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు మరియు ఐకెపి కన్వీర్ తలారి కుమార్ %ూజుూ% ప్రవలికఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐకేపీ కన్విర్ తలారి కుమార్%ూజుూ% ప్రవలిక మహిళ సంగం లీడర్లు పద్మమ్మ ,లక్ష్మి , మార్తమ్మ మరియు వెంకటేష్ యాదవ్(కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్) , సోమనాద్రి పోతురాజు (మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) , రుక్మదర్ రెడ్డి(మార్కెట్ యార్డ్ డైరెక్టర్) , %+%. వెంకటేష్ , కాశేపోగు బీచుపల్లి , బీ.హనుమంతు(కొండెరు గ్రామ కమీటీ ప్రెసిడెంట్) , %జు%. తిమ్మప్ప గౌడ్ , సిరాజ్ మిరాజ్ , మంద యోహాను , మెస్త్రి బీచుపల్లి , పబుల్ రాజు , గుట్కా పాండు నారాయణ , టీ. బాబు , బోయ మహేష్(బొంబాయి మహేష్) , కదుపులగడ్డ నర్సింహ , బీ.మదిలేటి(నత్తి మాదిలేటి) తదితరులు పాల్గొన్నారు

# నరసింహాస్వామి గుట్టకు అయ్యప్ప స్వాముల పాదయాత్ర



తెలంగాణ పత్రిక నవంబర్18 ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామంలో ఉన్నటువంటి కార్తీక మాసం సోమవారం రోజున తాళ్ల పాతూరు రామంజి గూడెం పంచాయతీ గల ప్రతి సంవత్సరం లాగే లక్ష్మి నరసింహాస్వామి గుట్ట అందు 15 కిలోమీటర్ల దూరం అయ్యప్ప స్వాముల నిష్ఠ నియమాలతో పాదయాత్ర చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గురు స్వాములు మల్లికార్జున స్వామి తాళ్లపల్లి రమేష్ స్వామి శ్రీను స్వామి మన్యం సుబ్బారావు స్వామి మాట్లాడుతూ ప్రతి ఏటా లాగే మేము ఇక్కడ వచ్చి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ఇక్కడే బిక్ష వండుకొని ఆరాగించి మళ్లీ మేము తిరుగు ప్రయాణం చేస్తా మని అన్నారు ఈ కార్యక్రమంలో స్వాములు వీరభద్రం స్వామి కిరణ్ స్వామి సద్గుణ చారి స్వామి భరత్ స్వామి ఆరేళ్ల వేణు స్వామి చింటూ స్వామి దయాకర స్వామి సాయి చరణ్ స్వామి రామ్ చరణ్ స్వామి యాకన్న స్వామి కన్య స్వాములు సాయి కిరణ్ స్వామి లాలు స్వామి నవీన్ స్వామి పాల్గొన్నారు

# ఖాజాపూర్ పాఠశాల గది తాళం పగలగొట్టిన దుండగులు





**-పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన హెడ్ మాస్టర్ పంచాయతీ సెక్రెటరీ సెక్రటరీ.**

తెలంగాణ పత్రిక నవంబర్ 18: చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల ఆఫీసు గది గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టిన సంఘటన ఆదివారం రాత్రి ఖాజాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో పది రోజుల క్రితం మూడిళ్లలో దొంగతనాలు జరగగా ఇదే గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పహారి గోడ దూకి లోపలికి ప్రవేశించి అక్కడే మద్యం తాగి మద్యం మత్తులో పాఠశాల ఆఫీసులో గది తాళం పగలగొట్టి ఉన్నట్లు తెలిసింది. సోమవారం ఉదయం పాఠశాల స్కావెంజర్ యూసుఫ్ పాఠశాలకు వెళ్లి చూడగా ఆఫీస్ గది తాళం దొంగలు పగలగొట్టినట్టు గమనించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి కి అలాగే గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ కు ఫోన్ ద్వారా తెలిప్యాడు ఉపాధ్యాయులు ఉదయం రాగ ఇట్టి విషయాన్ని పాఠశాలను క్షుణ్ణంగా ఆఫీస్ గది నుండి ఎలాంటివి వస్తువులు అపహరించలేదని గమనించారు. ఇట్టి విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదే గ్రామంలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇలాంటి దొంగతనాలకు సులభంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేసి ఇలాంటి చోరీలు జరగకుండా దొంగతనాలు జరగకుండా చూడాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. గత నెల కిందట పాఠశాల ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సీసాలు పగలగొట్టిన సంగతి విధితమే. అయితే పాఠశాల ఆవరణలో పల్లె దావకాన నిర్మించడానికి ప్రహరీ గోడ తీసివేయగా ఇది దుండగులకు సులభంగామారి ఇలాంటి అరాచక అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు అధికారులు ఇప్పటికైనా ఖానాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలతో పాటు ప్రహరి గోడ నిర్మించాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామంలో దొంగతనాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అయ్యప్ప దేవాలయంలో మండల పూజలో 5వ రోజు మహా అన్నదానం



నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు ఈరోజు సోమ వారం18 నవంబర్ 2024 శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా చాకిలం కృష్ణమూర్తి -శారద, బాదం విజయ్ కుమార్ -వనితల పెండ్లి రోజు లు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహానదం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా,మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బందారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య,దొడ్డ వేణు మల్యాల రాజు తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు మాలదార స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# వేములవాడ పార్కింగ్ తిప్పలు..



వేములవాడ నవంబర్ 18 తెలంగాణ దినపత్రిక ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో, భక్తుల రద్దీ అధికంగా ఉన్నది. ఈ బుధవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉండడంతో, పార్కింగ్ స్థలంలో సభ ఏర్పాటు చేయనున్నారు. వాహనాలను పార్కింగ్ లోకి రానివ్వడం లేదు. ఆలయానికి వచ్చిన భక్తులు పార్కింగ్ సౌకర్యం కోసం చాలా ఇబ్బంది పడుతున్నారు. భక్తులు పడే ఇబ్బందులు,ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదు. మాకు వాహన పార్కింగ్ సౌకర్యం కల్పించాలని పార్కింగ్ గేటు వద్ద ఒక భక్తుడు ఆవేదన.

# ఎంఈఓ న్యూ మిలీనియం స్కూల్ పై తనిఖీలు...





హుజురాబాద్ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణం మున్సిపాలిటీ పరిధిలో గల న్యూ మిలీనియం స్కూల్ పై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గతంలో స్థానిక ఎంఈఓ కి ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు సోమవారం రోజు ఎంఈఓ స్కూల్ పై తనిఖీలు నిర్వహించడానికి గాను విద్యార్థి సంఘాల తో పాటు స్కూల్లోకి వెళ్లి తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ తనిఖీలలో భాగంగా స్కూల్లో ఉండాల్సినటువంటి కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ఒక చోట నుండి మరొక చోటికి మార్చినప్పటికీ స్కూల్ షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మిలీనియం స్కూల్లో ఐఐటి నీట్ ఫౌండేషన్ పేరిట వేలాది రూపాయలు దండుకుంటు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తుంది. ఎందుకంటే ఐఐటి ఫౌండేషన్ కి అసలు పర్మిషన్ ఏ లేదు. అట్టి స్కూల్లో బాస్ స్కీం విద్యార్థులు ఉన్నప్పటికిని ఒకే హాస్టల్ ఒకే స్కూల్ బిల్డింగ్ లో విద్యను బోధించడం సరైన పద్ధతి కాదు మిలీనియం స్కూల్లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తన దగ్గర ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేవు అని చెబుతూ ఏ ఒక్క అనుమతి పత్రం అడిగిన నాకు తెలియదు అనే జవాబు మాత్రమే ఇవ్వడం జరిగింది మండల విద్యాధికారి కి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోగా హాస్టల్లో మరియు క్లాసు రూముల్లో ఇష్టం వచ్చినట్టు పిల్లలను కింద కూర్చోబెట్టడం జరిగింది సెక్షన్లు వేరైనా ఒకే క్లాసులో క్లాసులు రన్ చేస్తూ నిబంధనలు విరుద్ధంగా స్కూలు నడిపిస్తూ పిల్లలను మరియు తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి గురిచేస్తుంది న్యూ మిలీనియం స్కూల్ పైన శాఖపరమైన చర్యలు తీసుకొని వారి యొక్క స్కూల్ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పిల్లలందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఎండి సజ్జు, అమ్మ వెంకటేష్ యాదవ్ , గట్టు సాయిరాం , బత్తుల రాజు, కరంకొండ శ్రావణ్ కుమార్, చెల్పూర్ రాములు ,కొత్త గణపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రొమాంటిక్ సినిమాలు చేయాలనుంది: అనన్య పాండే



‘స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2’, ‘లైగర్’, ‘డ్రీమ్‌గర్ల్ 2’లాంటి చిత్రాలతో ప్రేక్షకు లకు దగ్గర య్యారు అనన్య పాండే ప్రస్తుత ం వరుస సినిమాల్లో నటిస్తూ అలరి స్తున్నారు. తాజాగా ‘కంట్రో ల్’తో మరోసారి పల కరిం చారు. ఈ సినిమా ప్రమో షన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడు తూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమ ంది దర్శకుల సినిమా ల్లో నటించా లనుందని మన సులో కోరికను బయ



టపెట్టారు. ‘‘కరణ్ జోహార్ సినిమాలో హీరో యిన్‌గా నటించా లనేది నా కోరిక. ఆయన దర్శకత్వం లో వచ్చిన ‘రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ’లో చిన్న పాత్ర పోషించే అవ కాశం వచ్చిం ది. కానీ, ఆయన సినిమాలో హీరో యి న్‌గా నటించే అవకా శం కోసం ఎదురుచూ స్తున్నా. అలాగే సంజయ్ లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు.సం జయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జా నర్ సినిమాల్లో నటించాను. రొమాం టిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువ గా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నాను. తొలి సినిమా ను ంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా’ అని చెప్పారు. ఇక తన సోష ల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. ‘చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌ ంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను. విరామ సమయంలో సోషల్ మీడియాలో ఉండడానికి ఇష్టపడతాను. నాకు నచ్చిన సినిమాల గురించి అభిమానులతో పంచుకుంటాను’ అని చెప్పారు.

# బాలకృష్ణ 109వ సినిమా అప్‌డేట్



టాలీవుడ్ సీనియర్ హీరో బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఎన్‌బీకే 109. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జైపూర్‌లో జరుపుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా జైపూర్‌కు సంబంధించిన షెడ్యూల్ అయిపోయిందని త్వరలోనే టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు దర్శకుడు బాబీ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశాడు. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు కన్నడ నటుడు రిషి విలన్ పాత్రల్లో నటించబోతున్నారు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీలో బాలకృష్ణ గూడ్స్ రైలు నుంచి రెండు బ్యాగులు పట్టుకుని పొగమంచు మధ్యలో నుంచి నడుచుకుంటూ వస్తున్న లుక్, ఇప్పటికే లాంచ్ చేసిన ఎన్‌బీకే 109 ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఊర్వశి రౌటేలా పోలీసాఫీసర్‌గా కనిపించబోతుంది. చాందినీ చౌదరి కీలక పాత్ర పోషిస్తోంది.

## ‘కన్నప్ప’ నుంచి మరో పాత్రను

# రివీల్ చేసిన మేకర్స్..




మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపురూ.100 కోట్లబడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్‌బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయ కుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్,కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈమూవీని డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీ సుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అయితేఈసినిమాకు సంబం ధించి ఒక్కొక్క క్యారెక్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళ నటుడు శరత్ కుమార్ నాథనాధుడుఅనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించిన కన్నప్ప టీంఆతర్వాత సీనియర్ నటి మధుబాల ‘పన్నగ’ (అనే చెంచుల దొరసాని పాత్రలో కనిపించబో తుందని.. తెలుగు సీనియర్ నటుడు దేవరాజ్ ‘ముండడు’అనే ఎరుకల దొరపాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరో పాత్రను విడుదల చేసింది కన్నప్ప టీం.ఈ సినిమాలో నటుడు సంపత్ రామ్ భిల్లు జాతి దొర చండుడు అనే పాత్రలో నటిస్తు న్నట్లు ప్రకటిం చింది. అడవినే భయభ్రాంతుల్ని చేసే భీకర జాతి. నల్ల కనుమ నేల లో పుట్టారు. మొసళ్ళ మడుగు నీరు తాగి పెరిగారు.

# భోజనం చేసాక ఇవి తినండి..

## పొట్టలో రాళ్లు అయినా సరీ అరిగిపోవాల్సిందే



భోజనం చేసిన తర్వాత పొట్ట ఉబ్బినట్లు, అసౌకర్యంగా,కడుపు నొప్పి వంటి సమస్యలు కొందరిలో వస్తుంటాయి. ఇవి సాధారణమే అయినప్పటికీ వాటిని భరించడం ఒక్కోసారి కష్టంగా ఉంటుంది. ప్రతిసానీ మందులు, ఈనో, సిరప్స్ వేసుకోవడం కూడా ఆరోగ్యానికి అంత మంచిది కాదు. మీరు ఏంతిన్నా కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అరిగిపోవాలటే జీర్ణక్రియ సవ్యంగా సాగాలంటే కొన్ని ఫుడ్స్ తినడం అలవాటు చేసుకోవాలి. భోజనం చేసిన తర్వాత వీటిని తింటే మీ పొట్టలో ఉన్న ఆహారాన్ని అరిగించేస్తుంది. జీర్ణ ఎంజైమ్స్, సమ్మేళనాలను విడుదలయ్యేలా చేసి జీవక్రియను మెరుగుపరిచేలా చేస్తాయి. ఆహారఅణువులను విచ్ఛిన్నం చేయడంలో పోషకాలను శరీరం గ్రహించేలా చేయడంలో కొన్ని రకాల ఆహారాలు చాలాబెస్ట్‌గా పనిచేస్తాయి. అవేంటో చూద్దాం. నూనెతో తయారు చేసిన ఆహారాలు, స్పైసీ ఫుడ్స్ తింటే పొట్టలో వికారంగా ఉంటుంది. ఒక్కోసారి పొట్టలో నొప్పి, వాంతి వచ్చినట్లు అనిపిస్తుంది. అలాంటప్పుడుచిన్నఅల్లం ముక్క తింటేసరిపోతుంది. అల్లం కషాయం అయినా తాగొచ్చని నిపుణులు చెబుతున్నారు. బొప్పాయిలో జీర్ణ ఎంజైమ్స్ ఉత్పత్తి చేసే లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో పపైన్ అని సమ్మేళనం ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచంతోపాటు పేగుల ఆరోగ్యాన్నికాపా డుతుంది. తాజా బొప్పాయి తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. పొట్ట నిండుగా ఆహారాన్నితిన్నాక ఇబ్బంది అనిపించినట్లయితే బొప్పాయి తినండి. పైనాపిల్‌చాలా మంది ఇష్టంగా తింటుంటారు. దానివాసన తినాలన్న కోరికను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత పైనాపిల్ ముక్కను తింటే ఎంతో మంచిది. ఇందులోని బ్రోమెలైన్ జీర్ణక్రి యకు సహాయపడుతుంది. భోజనం చేసిన తర్వాత పైనాపిల్ ముక్కలు తింటేశరీరం పోషకాల శోషణ కూడా మెరుగుపరుస్తుంది. భోజనం చేసిన తర్వాత చివరలో ఒక కప్పు పెరుగు తింటే పొట్ట సౌకర్యంగా ఉంటుంది. పెరుగులో ప్రోబయెటిక్ పుష్కలంగా ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. మంచి బ్యాక్టీరియాతో నిండిన పెరుగు బోజనం తర్వాత తింటే గ్యాస్ట్రిక్ సమస్యలు రావు.

## మొదట్లో బాధపడ్డా.. ఇప్పుడు అలవాటు పడ్డా..: ప్రియమణి



దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ గుర్తింపు సాధించింది అందాల భామ ప్రియమణి. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రా మ్స్‌తో బిజీ బిజీగా ఉన్నది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడింది. ‘నేను మతాంతర వివాహం చేసుకున్నాను. దాంతో నాపై వచ్చినన్ని ట్రోల్స్ ఎవరి మీదా రాలేదు. నేనేదో దేశద్రోహం చేసినట్టు రెచ్చిపోయి మరీ కామెంట్లు పెట్టేవారు. మనసులు కలవడా నికి కులమతాలు అడ్డుకావు. ముస్తాఫా రాజ్ నాకెంతోకాలంగా తెలుసు. మా అభిప్రాయాలు, అభిమతాలు కలిశాయి. పెద్దల అంగీకారం లభిం చింది. ఎనిమిదేండ్ల క్రితం ఇద్దరం పెళ్లితో ఒకటయ్యాం. ఈ రోజుకు కూడా మా పెళ్లి విషయంలో ట్రోల్స్ వస్తూనే ఉన్నాయంటే నమ్ముతారా!? మొదట్లో ఈ ట్రోల్స్ వల్ల బాధపడేదాన్ని. ఇప్పుడు అలవాటు పడిపోయా.’ అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి. ‘జవాన్’తో గత ఏడాది ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మైదాన్, ఆర్టికల్ 370 చిత్రాలు పెద్దగా ఆడలేదు. ఓటీటీలో విడుదలైన ‘భామాకలాపం 2’కు మాత్రం మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు.

# మటన్ ఎక్కువగా తింటారా..?

## డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందట.. జాగ్రత్త



చాలా మంది ఇళ్లలో వీకెండ్ వచ్చిందంటే చాలు నాన్ వెజ్ తినాల్సిందే. ఏదైనా ఫంక్షన్, పార్టీ జరిగినా అక్కడ కూడా ఎక్కువ మంది నాన్ వెజ్ తినేందుకు ఇష్టపడుతుంటారు. అందులో ముఖ్యంగా మెజార్టీ ప్రజలు మటన్ తింటారు. మీరు కూడా మటన్ ఎక్కువగా తిన్నట్లయితే మిమ్మల్ని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ మధ్యే జరిగిన ఓ పరిశోధనలో మటన్ ఎక్కువగా తినేవారికి షుగర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని గుర్తించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. మటన్ తినడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు అందుతాయి. ఇతర పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. ఫలితంగా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ మటన్ పలు అనారోగ్య సమస్యలకు కూడా కారణం అవుతుందన్న సంగతి మీకు తెలసా. ముఖ్యంగా చాలా మంది తరచుగా మటన్ తింటుంటారు. వారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు నిర్వహించిన ఓ పరిశోధనలో ఈ విషయం బయటకు వచ్చింది. ఈ పరిశోధనలో భాగంగా మటన్ తినే అలవాటు ఉన్న వారిని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు 10ఏండ్లుగా పరిశీలించారు. ఈ అధ్యయనం ద్వారా వారంలో రెండు మూడుసార్లు ఏదొక రూపంలో మటన్ తినేవారిలో టైప్ 2 డయాబెటిస్ రావడానికి 15శాతం అవకాశం ఉందని తేలింది. ప్రధానంగా మటన్ లో హానికారిక శాచురేటెడ్ కొవ్వులు సహజ ఇన్సులిన్ విడుదలను అడ్డుకుంటాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అంతేకాదు ఇళ్లలోనే తయారు చేసేవాటితో పోలిస్తే పలు కంపెనీలు ప్రాసెస్ చేసి నిల్వ ఉంచిన ప్యాకేజ్డ్ మటన్ తినేవారిలో డయాబెటిస్ ముప్పు ఎక్కువగా ఉంటుందని తేల్చి చెప్పారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలపై వర్క్ షాప్ లో పాల్గొన్న రాణా



నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వర్క్ షాప్ లో పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.. హైదరాబాద్ లో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వర్క్ షాప్ లో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర, జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ లతో కలిసి పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . అలగే వారితో పాటు వరంగల్ జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ రత్నం సతీష్ షా , జిల్లా పాదయాత్ర సహ ప్రాముఖ్ జలగం రంజిత్ , నర్సంపేట నియోజకవర్గ పాదయాత్ర ప్రాముఖ్ కట్ల రామచంద్ర రెడ్డి , నర్సంపేట నియోజకవర్గ పాదయాత్ర సహ ప్రాముఖ్ తడుక వినయ్ పాల్గొనడం జరిగింది..

# బీజేపీ వర్క్ షాప్ కు హాజరైన జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):– రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో వైఫల్యాలపై సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న వర్క్ షాప్ కు బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వర్క్ షాప్ లో రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బిజెపి ఆధ్వర్యంలో చేయవలసిన ఆందోళనలు, కార్యక్రమాలపై బిజెపి అధిష్ఠానికి పలు సూచనలు అందజేశారు.

# ముఖ్యమంత్రి హామీలనీ నిలబెట్టుకోవాలి

**- డా. తిరునహరి శేషు**



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 18(తెలంగాణ పత్రిక) వరంగల్ నగరాన్ని హైదరాబాద్ తరహాలో ఒక హెరిటేజ్ సిటీగా రెండవ రాజధాని నగరంగా అభివృద్ధి చేస్తామనే హామీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణరి శేషు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ నగర అభివృద్ధికి ప్రతి బడ్జెట్ లో 300 కోట్ల రూపాయలు కేటాయిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు అలాగే గత పది సంవత్సరాలలో వరంగల్ ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు కాబట్టి నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పాటు ప్రత్యేక అభివృద్ధి నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మామునూరు ఎయిర్ పోర్ట్ భూసేకరణకు నిధులు విడుదల చేయటానికి జీవో ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు. వరంగల్ నగరానికి మాస్టర్ ప్లాన్ ఆమోదం, నగరంలో పేదలకు పదివేల ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, స్మార్ట్ సిటీ పనులను వేగంగా పూర్తి చేయటం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయటం, కాజీపేట రైల్వే డివిజన్, శిల్పారామం, కాకతీయ మ్యూజియం ఏర్పాటు, సైనిక్ స్కూల్, భద్రకాళి కారిడార్, రీజనల్ రింగ్ రోడ్ ఏర్పాటుతో పాటు ఐటీ, ఫార్మా, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసి వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండవ రాజధాని తరహాలో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళల రక్షణ భద్రత కొరకే షీ టీమ్స్...

**- విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి**





మందమర్రి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):–మహిళల రక్షణ భద్రతకే పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది తమ బాధ్యతఅని షీ టీమ్ సిబ్బంది తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజీ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని ఒడ్డెగడ్డ జిల్లా పరిషత్ సెకండరీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్స్, మహిళ చట్టాలు, భద్రత, ఆత్మహత్య లు, చదువుపై శ్రద్ధ, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి చదువు తప్ప వేరు మార్గం లేదని తెలిపారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి వృత్తిలో నైపుణ్యత సంపాదించుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే రామగుండం షీ టీమ్ నంబర్ 6303923700 లేదా డయల్ 100, స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రులతో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందని చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుందని, విద్యార్థి దశలో సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకుని, చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి, చదువుతూనే ఏదైనా సాధించవచ్చునని ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉంటారని తెలిపారు. ఉన్నత ఆశయాలు చదువులో ముందంజ సమాజంలో గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు యుక్త వయస్సు లో తాత్కాలిక ఆనందాల కోసం ఆకర్షణలకు ప్రలోభాలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గురై, కృంగి పోయి, ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. క్రమశిక్షణ, పట్టుదల తో సామర్థ్యం, బాధ్యతతో పనులు నిర్వహించుకోవడం, పెద్దలను తల్లితండ్రులను గౌరవించడం మొదలగు విషయాలను అలవర్చుకోవాలన్నారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సిబ్బంది కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్, మహిళ కానిస్టేబుల్ జ్యోతి, పాఠశాల సిబ్బంది సుధాకర్ రెడ్డి, పద్మజ విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో కాంగ్రెస్ నిర్లక్ష్యం వీడాలి...

**- కాంగ్రెస్ నాయకులతో జేఏసీ ఏర్పాటు కపట నాటకం.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



చేర్యాల, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక ): చేర్యాల ప్రాంతంలోని నాలుగు మండలాలు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట, చేర్యాల టౌన్ 12 వార్డులు, 53 గ్రామాలు, సుమారు రెండు లక్షల జనాభా గల చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వెంటనే ప్రకటించాలని అధికార కాంగ్రెస్ పార్టీ చేర్యాల రెవెన్యూ డివిజన్ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి అంగడి బజారు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ వద్ద నిరసన చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా చేర్యాల ప్రజలు, సిపిఎం పార్టీ చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని అనేక ఉద్యమాలు చేపట్టి పోరాడుతున్నప్పటికీ గత ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ అంశం నిర్లక్ష్యం వహించిందని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ ఎన్నికల ప్రచార సభలో మేం అధికారంలోకి వచ్చినంక వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీ గా చేర్యాల రెవెన్యూ డివిజన్ పోరాటంలో సంఘీభావం తెలియజేయడం జరిగిందని, నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గాని, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గా వ్యవహరిస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి గాని వీరంతా అధికారంలో ఉండి చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ అంశాన్ని మధ్య పెట్టడం కోసం కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల ప్రాంతంలో శిఖండిగా వ్యవహరిస్తూ ఇతని ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో జేఏసీ ఏర్పాటు చేసి రెవెన్యూ డివిజన్ కోసం పోరాటాలు చేద్దాం మిగతా పార్టీలు కలిసి రావాలని సిగ్గుమాలిన ప్రకటనలు చేయిస్తు కపట నాటకాలు ఆడుతున్నారని దీన్ని చేర్యాల ప్రాంత ప్రజలు, సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే అధికార పార్టీ చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని లేనిపక్షంలో రెవెన్యూ డివిజన్ అంశాన్ని పక్కదోవ పట్టించే స్థానిక కాంగ్రెస్ నాయకులను ప్రజలే అడ్డుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ఏర్పాటు చేసుకున్న జేఏసీ ని మూసి వేసుకొని ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి రెవెన్యూ డివిజన్ ప్రాధాన్యతను, ప్రజల ఆకాంక్షను వివరించి రెవెన్యూ డివిజన్ ప్రకటించేలా చేయాలని లేని పక్షంలో చేర్యాల ప్రాంత ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి జేఏసీ ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రెవెన్యూ డివిజన్ సాధించుకునేంతవరకు అలుపెరుగకుండా సిపిఎం పోరాడుతుందని సిపిఎం నిర్వహించే రెవెన్యూ డివిజన్ పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఈ పోరాటాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, రేపాక కుమార్, మోకు ఇంద్రం, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, బాలస్వామి, చక్రపాణి, తాడూరి భరత్, తాడూరి ప్రశాంత్, టౌన్ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి,ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, ఎర్ర బోసు అశోక్, హస్లర్, రంజిత్ రెడ్డి, నూర్ బి, ఎండి ఎజాస్, గుండ్ర రవీందర్ గర్నపల్లి చంద్రం, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బోనస్‌తో పాటు ధాన్యం డబ్బులు చెల్లింపులు..

**- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు**

**- ఎన్నడూ లేని విధంగా అతి త్వరగా ధాన్యం కొనుగోలు డబ్బులు**

**- జిల్లాలో అత్యంత వేగంగా కొనుగోలు ప్రక్రియ**

**- రైస్ మిల్స్, ధాన్యం దిగుమతి,సమగ్ర కుటుంబ సర్వే , దాన్యంకొనుగోలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి.**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18: తెలంగాణ పత్రిక కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్స్, సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లాలో సన్న వడ్లకు రైతులకు బోనస్ చెల్లింపు మొదలుకాబడినదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం మెదక్ జిల్లాలో కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు రైస్ మిల్స్ సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 490 కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు, జిల్లాలో సన్న వడ్లకు1,280 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుగాను చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి గ్రామం, శివంపేట మండలం, తిమ్మాపూర్ గ్రామం,తూప్రాన్ పరిధిలో గుండ్రెడ్డి పల్లి గ్రామాలకు సన్న వడ్లకు 6, లక్షల 40 వేల రూపాయలు బోనస్ రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు అతి తక్కువ కాలం లోనే చెల్లింపులు జరగడం తో రైతులు ఆనంద పడుతున్నారు. మిల్లర్స్ ధాన్యం కొనుగోలు ద్వారా రవాణా చేసిన ధాన్యానికి దిగుమతి చేసుకొని త్వరిత గతిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మద్దతు ధరతో కొనుగోలు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అహర్నిశలు కాయకష్టం చేసి ఏ రోజు వచ్చిన వరి ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగేలా.. అదే విధంగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎస్ లో అప్పటికప్పుడు నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి.. రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా నిన్నటి వరకు 1, లక్ష 37, వేల 673 కుటుంబాలకు సర్వే నిర్వహించామని,62.93 శాతంగా నమోదు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట కౌడిపల్లి తాసిల్దార్, సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సమగ్ర కుటుంబ సర్వే ఎనిమరేటర్లు, మిల్లర్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దింటి అశోక్ కుమార్ జాల కథల సంపుటికి" కువెంపు భాషా భారతి" అనువాద పురస్కారం

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 18: కర్ణాటక ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాష్ట్రస్థాయి కువెంపు భాషా భారతి పురస్కారాలలో అనువాద విభాగంలో పురస్కారానికి 'జాల' కథల సంపుటి ఎంపికైంది. తెలంగాణ ప్రసిద్ధ కథ రచయిత పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 12 కథలను బెంగళూరుకు చెందిన రచయిత్రి ఎంజి శుభ మంగళ కన్నడలోకి అనువదించగా 'జాల' పేరుతో వంశీ పబ్లికేషన్స్ పుస్తకంగా ప్రచురించారు. దీనికి అనువాద విభాగంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ కువెంపు భాష పురస్కారం ప్రకటించింది. పురస్కారం కింద అనువాదకురాలికి 25వేల నగదు తో పాటు ప్రశంసపత్రము జ్ఞాపిక అందజేస్తారు



# ఎంఈఓ న్యూ మిలీనియం స్కూల్ పై తనిఖీలు



హుజురాబాద్ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణం మున్సిపాలిటీ పరిధిలో గల న్యూ మిలీనియం స్కూల్ పై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గతంలో స్థానిక ఎంఈఓ కి ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు సోమవారం రోజు ఎంఈఓ స్కూల్ పై తనిఖీలు నిర్వహించడానికి గాను విద్యార్థి సంఘాల తో పాటు స్కూల్లోకి వెళ్లి తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ తనిఖీలలో భాగంగా స్కూల్లో ఉండాల్సినటువంటి కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ఒక చోట నుండి మరొక చోటికి మార్చినప్పటికీ స్కూల్ షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మిలీనియం స్కూల్లో ఐఐటి నీట్ ఫౌండేషన్ పేరిట వేలాది రూపాయలు దండుకుంటు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తుంది. ఎందుకంటే ఐఐటి ఫౌండేషన్ కి అసలు పర్మిషన్ ఏ లేదు. అట్టి స్కూల్లో బాస్ స్కీం విద్యార్థులు ఉన్నప్పటికిని ఒకే హాస్టల్ ఒకే స్కూల్ బిల్డింగ్ లో విద్యను బోధించడం సరైన పద్ధతి కాదు మిలీనియం స్కూల్లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తన దగ్గర ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేవు అని చెబుతూ ఏ ఒక్క అనుమతి పత్రం అడిగిన నాకు తెలియదు అనే జవాబు మాత్రమే ఇవ్వడం జరిగింది మండల విద్యాధికారి కి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోగా హాస్టల్లో మరియు క్లాసు రూమ్లలో ఇష్టం వచ్చినట్టు పిల్లలను కింద కూర్చోబెట్టడం జరిగింది సెక్షన్లు వేరైనా ఒకే క్లాసులో క్లాసులు రన్ చేస్తూ నిబంధనలు విరుద్ధంగా స్కూలు నడిపిస్తూ పిల్లలను మరియు తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి గురిచేస్తుంది న్యూ మిలీనియం స్కూల్ పైన శాఖపరమైన చర్యలు తీసుకొని వారి యొక్క స్కూల్ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పిల్లలందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఎండి సజ్జు, అమ్మ వెంకటేష్ యాదవ్ , గట్టు సాయిరాం , బత్తుల రాజు, కరంకొండ శ్రావణ్ కుమార్, చెల్పూర్ రాములు ,కొత్త గణపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నిర్మాణంతో తీరిన ప్రజల కష్టాలు



**- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు**

మందమర్రి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):- పట్టణంలో సినిమా హాల్ రోడ్డు నుండి ఒర్రెగడ్డ పాఠశాల వరకు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి, ఎన్నో రోజులుగా ప్రజలు పడుతున్న ప్రధాన సమస్యకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక వెంకటస్వామి పరిష్కరించారని స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సోమవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు నుండి సినిమా హాల్ రోడ్డు మీదుగా ఒర్రెగడ్డ పాఠశాల వరకు రోడ్డు నిర్మాణ పనులను సోమవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు లతో కలిసి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయ కొట్టి, ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు నుండి సినిమా హాల్ మీదుగా ఒర్రెగడ్డ పాఠశాల వరకు ఐదు వార్డులను కలుపుతున్న ప్రధాన రహదారి పనులను 78 లక్షల రూపాయలతో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించి పట్టణంలోని 14, 15, 16, 17, 18 వార్డులలోని ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముందుగా ప్రజల కనీస అవసరాలకు పెద్దపీట వేస్తూ, నిధులను మంజూరు చేస్తూ, నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్, ఎస్ ప్రభాకర్ రావు, మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్, గుడ్ల రమేష్, ఎండి ఆఫీస్, ఎండి పాషా, నామిని ముత్తయ్య, ఆర్టీఏ వేణు, నేరువట్ల శ్రీనివాస్, బూడిద శంకర్, ఎండి జావిద్, రాజు, ఎద్దు వెంకటాద్రి, కుండే రామకృష్ణ, పోలు సంపత్, రామసాని సురేందర్, శనిగారపు చంద్రయ్య, కోల రాజిరెడ్డి, కలువల పోశు, మంథని భూమయ్య, అన్న మదనయ్య, ఎండి వజీర్, భోగి వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్, బందెల కృష్ణ, మార్త తిరుపతి లు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షులుగా అంకెపాక జనార్ధన్

**- 26,000 కనీస వేతనం ఇవ్వాలి.... జిల్లా అధ్యక్షులు జనార్ధన్**





తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 18:నల్లగొండ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ నూతన అధ్యక్షులుగా అంకెపాక జనార్ధన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోలుగూరి రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో ఉపాధి హామీ పథకంలో 90 శాతం మంది ఎస్సీ ఎస్టీ బీసీ లు ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు మా ప్రభుత్వం రాగానే మీకు రెగ్యులర్ చేస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టకుండా ఉన్న పై అధికారులకు పే స్కేల్ ప్రకటించి ఉపాధి హామీ పథకానికి పునాది లాంటి ఫీల్డ్ అసిస్టెంట్ లను మాత్రం పక్కకు పెట్టడం జరిగింది ఒకే డిపార్ట్మెంట్లో ఒకరికి పేస్కేల్ ఇస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లను పక్కన పెట్టడం చాలా బాధాకరమైన విషయం పై స్థాయి అధికారుల లెక్కనే ఫీల్డ్ అసిస్టెంట్ లకు కూడా పే స్కేలు ఇవ్వాలి.సమ్మె కంటే ముందు పని చేసిన 03 నెలల 11 రోజుల వేతనం గత ప్రభుత్వం ఇవ్వలేదు కనీసం ఈ ప్రభుత్వం అయినా పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలి గవర్నమెంట్ ఏర్పడి సంవత్సరం కావస్తున్నా ఇప్పటివరకు ఫీల్డ్ అసిస్టెంట్ ల ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు గవర్నమెంట్ ఏర్పడ కానుంచి మా యొక్క సమస్యలు పరిష్కరించాలని ప్రతి ఒక్క మంత్రి నీ ఎమ్మెల్యే లను కలిసి మా యొక్క బాధలు చెప్పడం జరుగుతుంది ఏ మంత్రి అయినా ఏ ఎమ్మెల్యే అయినా మీ సమస్య పరిష్కారం అవుతుంది అని చెప్తున్నారు ఇప్పటివరకు ఏ సమస్య పరిష్కారం కాలేదు ఉపాధి హామీ పథకాన్ని దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు ఉండి ప్రతి సంవత్సరం చాలా అవార్డులు తీసుకోవడం జరుగుతుంది అవార్డులు రావాలంటే గ్రామస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉపాధి హామీ కూలీలతో ఎక్కువ పని చేయించడంతోనే ఈ అవార్డులు రావడం జరుగుతుంది.అవార్డులు రావడానికి కారణం అయినా ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రం ఉద్యోగ భద్రత కల్పించకపోవడం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితి ఉన్నారు.వెంటనే 4779 సర్క్యులర్ రద్దు చేయుట,కనీస వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలి, ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పే స్కేల్ ఇవ్వాలి,పై స్థాయి అధికారులకు లకు ఎలక్షన్ మేనిఫెస్టోలో పే స్కేల్ ప్రకటించకున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పే స్కేల్ కు సంబంధించిన ఫైలు ఆర్థిక శాఖ కు ఆమోదం పంపారు ఆ విధంగానే మాకు కూడా ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేయాలని కోరారు. రెండవసారి జిల్లా అధ్యక్షునిగా నాకు ఈ బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ ల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర నాయకులు నల్ల ఆంజనేయులు జిల్లా నాయకులు మరియు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి- ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ





ఏటూర్ నాగారం నవంబర్18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి.చిత్ర మిశ్ర ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (13) దరఖాస్తులను చిత్ర మిశ్ర. ఐ.ఏ.ఎస్ ఐ.టీ.డీ.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. 1.గంపోనిగుడెం గ్రామం మంగాపేట మండలం ములుగు జిల్లా కి చెందినా గొప్ప వీరయ్య ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా ఏజెన్సి ప్రాంతము ఖనిజ సంపద తరలి పోతున్నందున గోదావరి నది ఇసుక క్వారీల నందు ఒక క్యూబిక్ మీటర్ కు 5 రూపాయల చిప్పున హైకోర్ట్, సుప్రింకోర్టు కర్చుల నిమిత్తం జనరల్ గిరిజన సంఘాలు ఎటువంటి ఆదాయం లేనందున వసూలు చేసుకొనుటకు తమ ఆదేశాలు ఇచుట గూర్చి దరకాస్తు చేసినారు. 2.ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం రాజు నేషనల్ హాయ్ వే 163 మరియు ములుగు జిల్లా ఏటూర్ నాగారం గ్రామ గోదావరి కరకటకు, వ్యవసాయ భూములకు పొంచి ఉన్న ప్రమాదానికి పరిష్కారం గూర్చి దరకాస్తు చేసినారు. 3.ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా పోడెం బాబు వైస్ చైర్మెన్ ఆకులవారి ఘనపురం పరిధి సర్వే నెం.208,209 షెడ్యుల్డ్ ఏరియా భుబాగం లో నివసిస్తున్న గిరిజన, గిరిజనేతరుల వివరాల సర్వే గురించి దరకాస్తు చేసినారు. 4.నిమ్మగూడెం గ్రామం మహాముత్తారం మండలం ములుగు జిల్లా కి చెందినా చిడం రవీందర్ తండ్రి పేరు లక్ష్మయ్య అను నేను హిందీ పండిత్ ట్రైనింగ్, టెట్ పాసై ఉంటిని కావునా ఐటీడీఏ ద్వారా వెలువడిన నోటిఫికేషన్ తేది: 07-10-2023 నాటి నోటిఫికేషన్ గూర్చి దరకాస్తు చేసినారు5.గంపోనిగుడెం గ్రామం మంగపేట మండల్ ములగు జిల్లా కి చెందినా గొప్ప వీరయ్య మంగపేట తహసిల్/మండలం షెడ్యుల్డ్ ఏరియా ఏజెన్సి ప్రాంతం మంగపేట తెలంగాణా సెంటర్ బొౘ్రాయి గ్రామ దేవత ఆవరణం లో జిల్లా కలెక్టర్ మరియు మండల తహసిల్దార్ ఎలాంటి అనుమతులు తేసుకోకుండా రాత్రి వేళల్లో దొంగతనముగా, అక్రమంగా, దౌర్జన్యం గా బెదిరింపుతో పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించుట గూర్చి దరకాస్తు చేసినారు. 6.తిమ్మాపురం గ్రామం మంగపేట్ మండల్ ములుగు జిల్లా కి చెందినా పోలేబోయిన సుమలత తండ్రి పేరు నాగయ్య టీడబ్ల్యూ ఆర్జేసి ఏటూరునాగారం నందు జెనెరల్ ఫౌండేషనల్ కోర్స్ గా అవకాశం కలిపించుట గూర్చి దరకాస్తు చేసినారు. 7.ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం రాజు ఎల్టీఆర్ చేసెనో2023 విచారన గూర్చి దరకాస్తు చేసినారు. 8.ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం రాజు ప్రాజెక్ట్ అధికారి కోర్టు లో విచారణలో ఉన్న ఎల్టీఆర్ కేస్/42/2022 విచారణ గూర్చి దరకాస్తు చేసినారు. 9.గోగు మల్లయ్య గారు ఎస్సి వర్గీకరణ చేపట్టినట్లయితీ నేతకాని ఎస్సి కులాన్ని (ఎ) కేటగిరిలో చేర్చుట గూర్చి దరకాస్తు చేసినారు. 10.ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందిన గొర్ల బాల స్వామీ తండ్రి సంతోష్ మా తండ్రి యగు గొర్ల సంతోష్ గత పీవో వద్ద బంట్రోతు గా పని చేస్తూ ఆకస్మాత్తు గా చనిపోయినాడు అందుకు నేను డ్రైవర్ నా నాకు అనుబవం ఉన్నది కావునా నాకు ఎందులో నైన డ్రైవర్ గా పని కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 11.చెరుకూరు గ్రామం వాజీడు మండల ములుగు జిల్లా కి చెందినా యాలం కవిత భర్త భూపతి రావ్ నా భర్త గారు చనిపోయారు కావున నాకు ఆర్థిక భరోసా కలిగిస్తారని దరకాస్తు చేసినారు. 12.ఆంజనేయ తండ గ్రామం గూడూర్ మండల్ మహబూబాబాద్ జిల్లా కి చెందినా బోడ నంద తండ్రి కాస్య కరెంట్ మోటార్ మరియు కార్రెంట్ కనెక్షన్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 13. గంపోన్ గూడెం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా గొప్ప వీరయ్య ములుగు జిల్లా లో షెడ్యుల్డ్ ఏరియా ఏజెన్సి ప్రాంతము ఖనిజ సంపద తరలి పోతున్నందున ఏటూర్ నాగారం మండలం చిన్నబోయినపల్లి వద్ద ఆదివాసి మైనింగ్ చెక్ పోస్టు మంజూరు చేసి హైకోర్టు సుప్రీం కోర్టు కర్చుల నిమిత్తం ప్రతి లారీకి ఒక 1000 రూపాయల చొప్పున జనరల్ గిరిజన సంఘాలు ఎటువంటి ఆదాయం లేనందున వాసులు చేసుకొనుటకు తమ ఆదేశాలు ఇచ్చుట గూర్చి దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో ఎమ్.రాజ్ కుమార్ ఏవో ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం,. ప్రతాప్ రెడ్డి డి.ఎం.జి.సి.సి. ఏటూర్ నాగారం .ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆర్.ఐ.టి.ఐ. ఏటూర్ నాగారం .ఈ.ప్రభాకర్ ఏ ఈ ఐ . టి . డి . ఏ ఏటూర్ నాగారం .మరియు ఇతర సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# హెూంవర్క్ చేయలేదని ఒకటవ తరగతి విద్యార్థిని కర్రతో చితకబాదిన ఉపాధ్యాయుడు

**- త్రిపురారం ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి**

**- సబ్ కలెక్టర్ కు.... ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 18:మిర్యాలగూడ డివిజన్ త్రిపురారం మండల కేంద్రంలోని ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్ లపై చర్య తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి,వస్కుల కిరణ్ మాట్లాడుతూ త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న ఆల్ఫా హై స్కూల్ టీచర్ హెూంవర్క్ చేయలేదని ఒకటవ తరగతి చదివే విద్యార్థిని కర్ర తీసుకొని వాతలు వచ్చేటట్లు కొట్టడం జరిగిందన్నారు విద్యార్థులపై ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల విద్యార్థులపై దౌర్జన్యాలు తీవ్రంగా ఉన్నాయన్నారు తెలిసి తెలియని వయసులో హెూంవర్క్ చేయంతమాత్రాన గుంజిలు తీయించడంతో నడవలేని స్థితిలో ఇష్టం వచ్చినట్టు కొట్టడం దీని విషయమై యాజమాన్యాన్ని తల్లిదండ్రులు అడగగా వెటకారంగా సమాధానం చెప్పడంతో గొడవకు దిగిన తల్లిదండ్రులు ఇప్పుడే కాకుండా ఇట్టి విషయమై పలుమార్లు జరిగిందని స్థానిక మండల ఎంఈఓ రవి నాయక్ తెలపడంతో పాఠశాలకు వెళ్లిన ఎంఈఓ ఈ విషయాలన్నీ నిజమేనని చెప్పారన్నారు విద్యార్థులను కొట్టడం గుంజి తీయించడం స్కూల్ షూ వేసుకోకుంటే 50 రూపాయలు యూనిఫాం లేకపోతే ?100 హెూంవర్క్ చేయకపోతే డబ్బులు వసూలు చేస్తున్నారని ఎంఈఓ కు విద్యార్థులు తెలిపారు అన్నారు ఇట్టి విషయమై ఎంఈఓ జిల్లా అధికారులకు లేఖ రాశాను అన్నారు ఈ సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు ఎంఈఓ ప్రైవేట్ స్కూల్ యామాన్యాలకు సపోర్ట్ చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు అన్యాయం చేయడం జరుగుతుందన్నారు కూలి నాలీ పనిచేసుకునే బ్రతికే పేదలు తమ పిల్లలకు పై చదువులు చదువుకోవాలని వేలాది రూపాయలు ఫీజులు కడుతున్నారన్నారు అర్హత లేని వారిని టీచర్లుగా పెట్టి విద్యాబోధన చేస్తున్నారన్నారు గతంలో కూడా విద్యార్థుల ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు ఇదే విధంగా 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్స్ ఫీజు 3000 రూపాయలు వసూలు చేస్తున్నాను తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారన్నారు అంతేకాకుండా సరైన వసతులు ఎలాంటి పర్మిషన్ లేకుండా 9 10వ తరగతి విద్యార్థులకు హాస్టల్ పేరుతో ఛార్జిలు వసూళ్లు చేస్తూ వాళ్ళ ఇష్టం వచ్చినట్లుగా విద్యార్థులను అక్కడే ఉంచుకొని సరైన భోజనం కూడా అందించట్లేదు అన్నారు ప్రైవేట్ పాఠశాలలల హాస్టల్ పర్మిషన్ లేకుండా నడుపుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమ్మానియేల్ ఏ ఐ ఫ్ డి ఎస్ జిల్లా నాయకులు సుజంధర్ ప్రశాంత్ రమేష్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

## పుస్తక ఆవిష్కరణ



నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–18–తెలంగాణ పత్రిక:– నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని అర్లి (కే) గ్రామానికి చెందిన సిందే శ్రీకాంత్ రచించిన 'అనుశ్రీ' పుస్తకాన్ని "కలం స్నేహం" వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య, పుస్తక పరిశీలకులు కదారి దశరథ్ లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కలం స్నేహం జాతీయ ఉపాధ్యక్షులు హరి రమణ, అడ్మిన్ బృందం గీతాశ్రీ, జ్యోతివిద్య, నిర్వాహకులు జిల్లా అధ్యక్షులు దేవి ప్రియ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు (పుస్తక పరిశీలకులు) కదారి దశరథ్, కొండూరు పోతన్న, కవులు బొందిడి పురుషోత్తం, తోట గంగాధర్, రాజేశ్వరి, వివిధ జిల్లాల కవులు, కవయిత్రులు కళాకారులు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి టీపీటీఎఫ్ డిమాండ్

**- టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి**

**- నాలుగు డిఏ లు వెంటనే చెల్లించాలి**

**- ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడాలి**

**- ఉద్యోగులకు నష్టం చేకూర్చే సిపిఎస్ విధానాన్ని రద్దు చెయ్యాలి**

దుబ్బాక ప్రతినిధి,నవంబర్18 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వ ,ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు నాలుగు డిఏలను వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సమస్యల సేకరణ,సభ్యత్వ క్యాంపెన్లో భాగంగా దుబ్బాక మండలంలోనితిమ్మాపూర్, పద్మనాభునిపల్లి ,ఆకారం, గోసన్ పల్లి,గంభీర్ పూర్, చీకోడ్ తదితర పాఠశాలను సందర్శించి,సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ,ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడాలని,నాలుగు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని, 2023 జూలై నుండి అమలు చేయాల్సిన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని ,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందుఉపాధ్యాయ ,ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయ, ఉద్యోగులకు నష్టం చేకూర్చే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు వెంటనే చేకూర్చాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేసే ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు.ప్రైమరీ పాఠశాల పదివేల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేస్తూ,ఎస్జిటి ఉపాధ్యాయులందరికీ ఎల్ఎఫ్ఎల్ ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్మెంట్





కింద పోస్టులను వెంటనే సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డు లేకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లుల్ని వెంటనే మంజూరు చేయాలని కోరారు. సంవత్సర కాలం నుండి జిపిఎఫ్ లోన్స్ , మెడికల్ బిల్స్, గ్రాడ్యుటి పెన్షన్ సంబంధించిన పెండింగ్లో ఉన్న లక్షలాది రూపాయల్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ జానకి రాములు, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,నాయకులు వెంకట్, పెంటయ్య, లక్ష్మి నారాయణ, చంద్రశేఖర్,వెంకటస్వామి,గోపాలరెడ్డి,మల్లారెడ్డి, వేణు,రవి, ప్రణయ్ రెడ్డి,నాగేందర్ గౌడ్ , పంకజ, యాశ్మీన్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ భర్త దండు చంద్రశేఖర్ పై దాడి... రాడ్‌తో దాడి చేసిన ఆటో డ్రైవర్

## ప్లాట్ వివాదంలోనే దాడి జరిగినట్లు సమాచారం

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 18:నిజామాబాద్ నగరంలోని మేయర్ దండు నీతి కిరణ్ కిరణ్ భర్త బీఆర్ఎస్ నాయకులు దండు చంద్రశేఖర్ పై దాడి జరిగింది. ఈ సంఘటన సోమవారం సాయంత్రం నాగారం 80 క్వార్టర్స్ లో చోటు చేసుకుంది. నగరంలోని 10వ డివిజన్ లో ఓ వాటర్ ప్లాంట్ వద్ద 80 క్వార్టర్స్ కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ రసూల్ అలియాస్ శక్రూ అనే యువకుడు శేఖర్ పై దాడి చేశాడు. అంతకు ముందు సంబంధిత దాడి వీడియోను తీసేందుకు వ్యక్తిని ముందుగానే సిద్ధం చేసుకుని దాడి చేయడం దారుణం. శేఖర్ పై ముందుగా చేతితో దాడి చేసి ఆటోలో ఉన్న రాడ్ తీసుకువచ్చి తలపై బాదాడు. ఈ ఘటనలో శేఖర్ కు తీవ్ర రక్తస్రావం జరిగింది. అతన్ని హుటాహుటిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బీఆర్ ఎస్



నాయకుడు దండు శేఖర్ పై జరిగిన దాడి గురించి నిజామాబాద్ నార్త్ సిఐ కు వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. మేయర్ భర్త శేఖర్ పై జరిగిన దాడి వీడియో సోషల్ మీడియాలో గిరికిలు కొడుతుంది. స్థానికంగా వంద గజాల ప్లాట్ వివాదంలో ఈ దాడి జరిగినట్లు తెలిసింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో 9 లక్షలు 25 వేల రూపాయల సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం కాపాడడానికి పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రారంభించడం జరిగిందన్నారు అలాగే ఆసుపత్రుల్లో వైద్యం కోసం ఖర్చు పెట్టుకున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను అందించడం జరుగుతుందన్నారు పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రభుత్వం అత్యవసరంగా ఎల్ఓసి లను కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డి డైరెక్టర్లు



గంట చిన్న లక్ష్మి మిండేటి శ్రీనివాస్ నాయకులు చెన్నిబాబు నంది కిషన్ గోపాల్ గుర్రం రాములు శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు

# సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు

**- దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంట్-కోలిండియా, ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏర్పాటు-ప్రయోగం సఫలం అయితే భారీ మిథనాల్ యూనిట్ స్థాపనకు సంసిద్ధం-సింగరేణి సిఎండి ఎన్ బలరామ్**





మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):– పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్ట మొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం లో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్ లో చేపట్టనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31,2024 నాటికి పూర్తవుతుందని సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్ బలరామ్ తెలియజేశారు. అతి త్వరలో రా ష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇఎస్పీ (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి అనుమతించబడిన వాయువు నుండి మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు.పూర్తయిన సివిల్ నిర్మాణాలు కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి.

**సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో**

సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ అయిన సీఎం పిడిఐఎల్ వారి ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత, ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్ లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ సైంటిఫిక్ రీసెర్చ్, బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది.

**మిథనాల్ తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు**

ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించ బోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్, సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో, ప్లైవుడ్, పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు. కనుక వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నా. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్లతో దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది

**- ధాన్యం కొనుగోడు చేసి రైతు ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడం లేదు.**

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**

సిద్దిపేట/చిన్నకోడూరు, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక): వడ్లు తూకం వేసిన వారంలోపే రైతు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రభుత్వం నేటి కూడా రైతు ఖాతాలో డబ్బులు జమ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, అల్లీపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కుంభాల చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిన్నకోడూరులో వారు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా పూర్తి రుణమాఫీ ఇవ్వకుండా ఎగనామం పెట్టారని ఇవాళ రేవంత్ ప్రభుత్వం చూస్తుందని.. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఈ సీజన్లో కొన్ని గ్రామాలలో కేవలం ముహూర్తాలు మాత్రమే చేసి వడ్లు తూకం వేయకుండా కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఏర్పడ్డాక బిఆర్ఎస్ నాయకులైన కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ లను విమర్శిస్తూ కాలయాపన చేయడం తప్ప ప్రజలకు మీరు ఈ పది నెలల్లో చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదు..



రైతు భరోసా ఇవ్వలేదు.. పెన్షన్ 4000 కాలేదు.. కళ్యాణ లక్ష్మి ఊసే లేదు.. మహాలక్ష్మి కింద 2500 ఇవ్వలేదు.. ఇలా చెబుతూ పోతే మీ ఆరు గ్యారెంటీలు గాలికి పోయినాయే తప్ప చేసింది ఏమీ లేదని అధికారాన్ని అడ్డుపెట్టుకొని బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. ప్రజా శ్రేయస్సు మీకు ఏమాత్రం పట్టడం లేదని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా గెలిచేది బిఆర్ఎస్ పార్టీయే అని ధీమాగా అన్నారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా లక్ష దీపోత్సవం -కార్తీకదీపం వెలిగించి మొక్కలు చెల్లించుకున్న మహిళలు-భక్తులతో పోటెత్తిన సోమేశ్వర ఆలయం






పాలకుర్తి, నవంబర్ 18(తెలంగాణ పత్రిక): శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మూడవ సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సోమేశ్వర స్వామికి అభిషేకాలు అర్చన నిర్వహించారు. ఆలయంలో సాయంత్రం లక్ష దీపోత్సవం కార్యక్రమంలో మహిళలు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కలు చెల్లించుకున్నారు. లక్ష దీపోత్సవంలో పాల్గొన్న పాల్గొన్న మహిళలకు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు.ఆలయ సూపర్డెంట్, కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సతీశ్ బాబుకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

**-గజమల వేసి శుభాకాంక్షలు తెలిపిన తాజామాజీ సర్పంచుల ఫోరం నాయకులు**

సైదాపూర్,నవంబర్18(తెలంగాణ పత్రిక)::హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ బాబు –శమితమ్మ దంపతులకు సైదాపూర్ మండల తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్ష,కార్యదర్శి చందా శ్రీనివాస్,కాయిత రాములు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం హనుమకొండలోని సతీష్ బాబు నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలుసుకొని గజమాలతో సత్కరించి,బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.సతీష్ బాబు దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ తనకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన సైదాపూర్ మండల తాజా మాజీ సర్పంచ్ల ఫోరం సర్పంచులకు,నాయకులకు రాజకీయంగా,ఆర్థికంగా



వృద్ధిలోకి వచ్చి మండల ప్రజలకు సేవలందించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు తాటిపల్లి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బడుకోలు దేవేందర్ రెడ్డి ఎన్నిక

**- 50మందితో కూడిన నూతన కార్యవర్గం ఏకగ్రీవం...**



చిగురుమామిడి,నవంబర్18(తెలంగాణ పత్రిక):తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన బడుకోలు దేవేందర్ రెడ్డి సోమవారం ఎన్నికయ్యారు. నూతనంగా ఆవిర్భావం అయిన సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా రోషిని రజాక్,కోశాధికారిగా నిమ్మల శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులుగా హరిహర శకల్ల,వర్కింగ్ ప్రెసిడెంట్ గా మధుకర్ తాడూరి,మొత్తం 50మందితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా మడుపు శ్రీనివాస్ వ్యవహారించారు.ముఖ్య అతిథులుగా పురముల్ల శ్రీనివాస్,రంగు బాస్కర చారి,గుండేటి రమేష్,సొల్లు అజయ్ వర్మ,వేములవాడ ద్రోణాచారి,తిప్పర్తి ప్రభు,రాకేష్ దుబాస్,తుమ్మనపల్లి వెంకటేశ్వర్ రావు,పాలపర్తి శ్రీనివాసచక్రవర్తి,కన్నం రమేష్, కొమ్ము కుమార్ యాదవ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన సింధు



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రి క నవంబర్ 18:అభినందించిన సింగిల్ విండో ఛైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించింది పొన్నం సింధు. ఒకే నెలలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలను పొంది పలువురి ప్రశంసలు అందుకున్నారు. మండల కేంద్రానికి చెందిన పొన్నం ఎల్లయ్య పద్మ దంపతుల కూతురు సింధు కష్టపడి చదివి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింధు గ్రూప్ ఫోర్ తో పాటు బ్యాంకు ఉద్యోగం పొందారన్నారు. పట్టుదల ఉంటే సాధించంది అంటూ ఏమీ లేదని కష్టపడి ఇష్టంతో చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు. సింధు ను ఆదర్శంగా తీసుకొని యువతి యువకులు తల్లిదండ్రులకు పేరు గుర్తింపు పొందాలనిఉద్యోగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఇండ్లు ఇచ్చారు కానీ కనిషా సౌకర్యాలను మరిచారు



రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక నవంబర్ 18 . రాజన్న సిరిసిల్ల పెద్దూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న సమస్యలు ఇంత అంత కాదు శానిటేషన్ ఊసే లేదు, చెత్త ట్రాక్టట్ 10 రోజులకు కానీ రాదు , డ్రైనేజీ ని పట్టించుకునే నాధుడే లేడు ,ఇగ నీటి కష్టాలు ఆ దేవుడికే తెలియాలి మిషన్ భగీరథ నీరు ట్యాప్ లో ఎప్పుడు వస్తాయో కూడా తెలీదు భవనాల్లో ఉండే నిరుపేద వికలాంగులు , పక్షవాతం వచ్చిన వారికి తోటి వారు వారి బాధ చూడలేక ఒక్కొక్కరిగా తలో కొన్ని నీరు మోసి పైకి చేరవేస్తున్నారు ఇండ్లు వచ్చాయి అని సంతోషం లో బ్రతకాల లేదా సమస్యలలో బ్రతకలో తెలియని పరిస్థితి లో అక్కడి ప్రజలు వారి వారి బాధలు చెప్పుకుంటూ ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యలను పరిస్కరించాలని కోరుతున్నారు.

### మంచి నీటి సమస్య తీరిపోయింది కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి



దుబ్బాక ప్రతినిధి,నవంబర్18 (తెలంగాణ పత్రిక): దుబ్బాక మున్సిపల్ పరిధి చెల్లాపూర్ రెండవ వార్డ్ ఎస్సీ కాలనీలో మంచి నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరగా ఎమ్మెల్యే బోరు వేయించుటకు నిధులు కేటాయించి సోమవారం కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి బోరు బండికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కౌన్సిలర్ మాట్లాడుతూవార్డ్ ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా చూడటమే మా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో గోరుముద్ద ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రికఅక్టోబర్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో నీ రాచర్ల గొల్లపల్లి కి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండా ఆంజనేయులు గౌడ్ వారి ఆర్థిక సహాయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల గొల్లపల్లి లోని పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రతి సంవత్సరము డాక్టర్ ఆంజనేయులు ఇలాగే పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్దను అందిస్తూ వస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు .ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ , సభ్యులు మరియు ఉపాధ్యాయ బృందము డాక్టర్ ఆంజనేయులు గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక మురళీధర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతి కార్మికుడు బ్యాంకులో జీరో ఖాతాను తీసుకోవాలి



మందమర్రి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-సింగరేణి యాజమాన్యం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పేరిట హెచ్డిఎఫ్సి బ్యాంకు తో ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకుందని, ప్రతి కార్మికుడు బ్యాంకులో జీరో ఖాతాను తీసుకోవాలని ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్ సూచించారు. సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియాలోని కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, హెచ్డిఎఫ్సి బ్యాం కులో జీరో ఖాతాను తీసుకోవడం వల్ల కార్మికుడు విధుల్లో గాని, బయట గాని చనిపోతే కుటుంబానికి 20 లక్షల రూపాయలు బీమా రూపంలో వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా కార్మికులు డిబేట్ కార్డును ఆరు మాసాలకు ఒకసారి స్వైపింగ్ చేసి వినియోగించినట్లైతే ఆ కుటుంబాలకు అదనంగా 10 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని తెలిపారు. కుటుంబంలోని పిల్లలు చదువుకున్నట్లయితే నాలుగు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సింగరేణిలో పని చేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు బ్యాంకులో ఖాతా నమోదు చేసుకోవాలని సూచించారు. ఖాతా తీసుకునేందుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫోటో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ డిజీఎం ఖాదిర్ పాషా, సివిల్ ఎస్సీ రాము, హెచ్డిఎఫ్సి మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# సి.ఎం గారూ..!"౦"(జీరో)బిల్ రావట్లే..

### నేడు ముఖ్యమంత్రి వరంగల్ కు- అందుకే విన్నపం..

### శ్రీరామగిరి కరెంట్ వినియోగదారుల ఆవేదన..





( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 18: ఉమ్మడి వరంగల్-ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా లోని నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన కొందరు గృహ కరెంటు వినియోగదారులకు గృహజ్యోతి పథకం వర్తించడం లేదని జీరో బిల్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ కు నేడు వస్తున్నాడని తెలుసుకున్న జీరో బిల్ పొందని గొల్లపెల్లి జయమ్మ, రామగిరి ప్రభాకర్, గొల్లపల్లి యాదగిరిలు మాట్లాడుతూ.. గ్రామంలో జరిగిన ప్రజా పాలనలో గ్యారెంటీ ల కోసం ఎమ్మెల్యే డా.మురళి నాయక్ సమక్షంలోనే దరఖాస్తు చేసుకున్నామని, 11 మాసాలు గడిచిన మాకు జీరో బిల్ రావడం లేద న్నారు. సంబంధిత ఆధారాలతో ఎంపీడీవో ఆఫీస్ కు పలుమార్లు వెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిస్టం ఓపెన్ అవడం లేదని, రెండో ఫేస్లో చేద్దామని పలు సాకులు చెప్పి తిప్పి పంపుతున్నారన్నారు. విద్యుత్ బిల్లు చెల్లించకుంటే కనెక్షన్ తీసివేస్తామని కరెంట్ అధికారులు హెచ్చరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా వరంగల్‌కు వస్తున్న సీఎం గారు చొరవ తీసుకొని మాకు జీరో బిల్ వచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు. కాగా మండలంలో వందలాది కుటుంబాలకు జీరో బిల్ రావడం లేదు. రెండో విడత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు.

# నేటి బాల బాలికలే రేపటి భావి భారత పౌరులు

### విద్యార్థులు పాఠశాలకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలి.

### విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల శ్రీశైలం



తెలంగాణాపత్రిక:- షాద్ నగర్ నవంబర్19:నందిగామ అర్బన్/రూరల్(చేగూర్):మంకాల శ్రీశైలంమాట్లాడుతూ. నేటి బాల బాలికలే రేపటి భావితరాలకు భారత నిర్మాణ ప్రదాతలు, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి,అటు పాఠశాలకు,ఉపాధ్యాయులకు,ఇటు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. చేగూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మండల పరిధిలోని చేగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను అలాగే 160 మంది విద్యార్థులకు చేతి వ్రాతను మెరుగుపరిచే మెటీరియల్ ను ఉపాధ్యాయులతో అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,దాతలు ఇచ్చే స్టడీ మెటీరియల్స్ ను ఉపయోగించుకొని బాగా చదువుకొని పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి,అందరికి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లా అధికారులు ప్రజావాణి కి విధిగా హాజరుకావాలని అనుమతి లేనిదే గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణ,సంరక్షణ చట్టాలపై అవగాహన

### - ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ను సంప్రదించాలి



దుబ్బాక ప్రతినిధి,నవంబర్18(తెలంగాణ పత్రిక)దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధి జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం బాలల రక్షణ సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా హెల్ప్ లైన్, 1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ ,సెల్ఫ్ అవేర్నెస్ ,బాల కార్మికులు కనబడిన హెల్ప్ లైన్ కి కాల్ చేయాలని చైల్డ్ మ్యారేజ్ గురించి పిల్లలకి అవగాహన కల్పించామన్నారు. జీరో నుండి 18 సంవత్సరాలు బాల బాలికల యొక్క రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పని చేస్తుందన్నారు. అనాధ పిల్లలు ,స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ , బాలల అబ్యూజ్ ,బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా ముందుగాచైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని సూచించామన్నారు. పిల్లలను అవసరం లేని వారు చట్టపరంగా దత్తత ఇవ్వాలని, పిలల్లు అవసరం ఉన్నవాళ్ల ఆన్లైన్ ద్వారా చట్టపరంగా దత్తత తీసుకోవాలన్నారు.

## ఇన్‌చార్జ్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన జె. అంబాజీ



నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక): జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఇన్‌చార్జ్ అధికారిగా జె అంబాజీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జె అంబాజీ ప్రస్తుతం నిర్మల్ జిల్లా గిరిజనాభివృద్ధి అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## భీమారం లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

భీమారం నవంబర్18 (తెలంగాణ పత్రిక):భీమారం మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రం పి ఎస్ సి ఎస్ ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చేకుర్తి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చేకూర్తి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని జాగ్రత్తగ పండించిన ధాన్యని పి ఎస్ సి ఎస్ కేంద్రంలో విక్రంచాలని అన్నారు. ఈ కార్యక్రమం లో భీమారం మండల మాజీ సర్పంచ్ గద్దె రాం రెడ్డి, పోటు భాస్కర్ రెడ్డి, తగినేని రవి, మాజీ ఎం పి టి సి మద్దికంటి రాము, పానుగంటి లచ్చన్న, మంతెన సమ్మన్న, వేల్పుల శ్రీనివాసు, కంకణాల దామోదర్ రెడ్డి, అలకాటి తిరుపతి, పోటు రవీందర్ రెడ్డి,బానోతు అమర్ సింగ్, కోళ కిష్టయ్య, తగురం మొండి, మల్లయ్య, ఆవిడపు రవితేజ, సంజన వేణి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు



మేడిపల్లి, భీమారం. నవంబర్ 18 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రెడ్డికి మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మల్ పట్టణకేంద్రంలో రాష్ట్రస్థాయి ఆత్మీయ కవిసమ్మేళనం..



నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-18-తెలంగాణ పత్రిక:-జిల్లాకేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో రాష్ట్ర స్థాయి కలం స్నేహం, కవి సమ్మేళనంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కలం స్నేహం వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య పాల్గొని తమ సంస్థ ద్వారా యువకులను ప్రోత్సహించడం గాయకులను ప్రోత్సహించడం, వారికి సినిమాలో అవకాశాలను కల్పించడం, చిన్న చిన్న కవితలు రాయించడం, సేవలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలం స్నేహం జాతీయ ఉపాధ్యక్షులు హరిరమణ అడ్మిన్లు గీతాశ్రీ, రాధిక, గౌతమి, సుధ, సరళ లు పాల్గొని సందేశాత్మకమైన కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు దేవిప్రియ, జాతీయ సంయుక్త కార్యదర్శులు (పుస్తక పరిశీలకులు) కడారి దశరథ్, కొండూరి పోతన్న, దేవిక, వాణిశ్రీ, నాగరాజు, అశోక్ కుమార్, రాజ్ కుమార్ రెడ్డి,పీసర శ్రీనివాస్ గౌడ్,బసవ రాజు, కవులు, కళాశారులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పిఎస్ఆర్

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):- జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో త్వరలో నిర్మించబోయే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని, మాత శిశు ఆసుపత్రికి నవంబర్ 21న నిర్వహించిన భూమి పూజ స్థలాన్ని సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా భూమి పూజకు తీసుకోవాల్సిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి,నవంబర్18(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం నగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరంధ రవీందర్ రెడ్డి కూతురి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, తాజా మాజీ ఎంపీటీసీలు మంద చంద్ర సాగర్, అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, తాజా మాజీ సర్పంచ్ ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం, ఉత్తం నరేష్, మంద శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, మట్ట కిషన్ రెడ్డి, ఐరని సాయి తేజ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు గోడపత్రిక ఆవిష్కరణ..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 18: ఈనెల 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని మండల మత్స్యకారులు మండల కేంద్రంలో సోమవారం గోడ పత్రికఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య, మెప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ మాట్లాడుతూ..21న జరిగే ప్రపంచం మత్స్యకా రుల దినోత్సవ పండుగకు మండలంలోని అన్ని గ్రామాల సొసైటీల నా యకులు మత్స్యకారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లోదుస్స యాకయ్య సొసైటీల అధ్యక్షులు. కోల సోమయ్య, బత్తిని వెంకన్న, ఆవులు ఎంకన్న, పిట్టల యాకన్నా , బాదం ఉప్పలయ్య, గొడుగు సత్తయ్య, బండారు మల్లయ్య,కొత్తూరు విజయకుమార్, దుస్స నరసయ్య పాల్గొన్నారు.

## గిరిజన నేత ముందస్తు అరెస్టు



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:18( తెలంగాణ దినపత్రిక )చిలిప్ చేడ్ మండలం రహీంగూడ తండా గ్రామా నీకి చెందిన "గిరిజన జన సమితి "తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వినోద్ నాయక్ ను పోలీసులు ముందస్తు హౌస్ అరెస్టు చేస్తూ, పోలీస్ స్టేషన్ కీ తరలించరూ సోమవారం,వికారాబాద్ జిల్లా "లగచర్ల"లో గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, "గిరిజన జన సమితి" ఛలో "లగచర్ల"కార్యక్రమానికి పిలునిచ్చారు దింతో వినోద్ నాయక్ ను అర్ధరాత్రి 11గంటలకు సమయం లో పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కీ తరలించారు అక్రమ అరెస్టులను వినోద్ నాయక్ తీవ్రంగా ఖండిచారు.

## గ్రానైట్ లారీ డ్రైవర్ పై కేసు నమోదు

**త్రుటిలో ప్రమాదం తప్పిందన్న ఎస్ఐ బండి రాజేష్..**



చిగురుమామిడి,నవంబర్ 18(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులో ఆదివారం రాత్రి 9:30గంటలకు హుస్నాబాద్ టు కరీంనగర్ వెళ్ళుతున్న గ్రానైట్ లారీ నంబర్ %ం02 ఖదీ% 7151 గల లారీ డ్రైవర్ స్వామి అను వ్యక్తి ఎదురుగా వస్తున్న వాహనం తప్పించడానికి సడన్ గా కుడివైపుకు అజాగ్రత్తగా మలపడం వలన లారీ పైనుంచి 2 గ్రానైట్ బండలు రోడ్డు ప్రక్కన పడినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఆ సమయంలో రోడ్డు పైన ఎవరూ లేకపోవడం వలన పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వాహనాన్ని నడిపిన డ్రైవర్ స్వామి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్ష:కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 18:గ్రూప్– 3 పరీక్షలలో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రూప్ –3 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ ,మిర్యాలగూడ రెండు పట్టణాలలో కలుపుకొని 88 పరీక్ష కేంద్రాలకు 28,353 మంది అభ్యర్థులను కేటాయించగా, సోమవారం నాటి పరీక్షకు 15257 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 1396 మంది గైర్హాజరయ్యారని, హాజరైన వారి శాతం 53.81 గా నమోదైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మాలల ఒత్తిడికి తలొగ్గిన సీఎం రేవంత్ రెడ్డి

**ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ఎం ఎస్ పి,-ఎమ్మార్పీఎస్, హుజూర్నగర్ మండల కమిటీ ఎన్నిక - సూర్యాపేట సదస్సును జయప్రదం చేయండి-ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలుపరచాలి**

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 18 :హుజూర్నగర్ నియోజక వర్గ కేంద్రంలోని టౌన్ ఆల్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్పీ , ఎం జే ఎఫ్, మరియు అనుబంధ సంఘాల నూతన పునర్నిర్మాణ మండల కమిటీ ఎన్నిక సమావేశం ఎంఎస్పి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చల కూరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిందిఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఎం ఎస్ పి, ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, ఎం ఆర్పిఎస్,ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ మహా జననేత మానవతా ఉద్యమాల పితామహుడు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడిన తర్వాతనే మాదిగ జాతికి ఆత్మగౌరవం, గుర్తింపు వచ్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం లక్ష్యసాధన కోసం ఏకంగా భారత ప్రధానమంత్రిని కూడా కదిలించిన చరిత్ర ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణలో ఉన్న న్యాయబద్ధతను గుర్తించిన సుప్రీంకోర్టు ఆగష్టు 1 వ తేదీన ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమల్లోకి తీసుకురావాల్సిన సిఎం రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగ జాతికి అన్యాయం చేస్తున్నాడని అన్నారు. నిండు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకువచ్చే మొదటి రాష్ట్రం తెలంగాణను నిలబెడుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ హామీని విస్మరించి మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేశాడని ఎం ఎస్ పి



సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాజయ్య మాదిగ అన్నారు అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలు 11062 టిచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు ముఖ్యమంత్రి అన్యాయం చేశాడని అన్నారు. కనుక ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాదిగ బిడ్డలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ పునర్నిర్మాణంలో మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు యువకులు పెద్ద భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్నూతన మండల కమిటీ బాధ్యులు ఎంఎస్పి హుజూర్నగర్ మండల అధ్యక్షుడు గుండె పంగు బాబు ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ మండల అధ్యక్షుడు మేరిగ మట్టపల్లి నియమించబడ్డారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎం జె ఎఫ్ ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ, బరిగెల వీరయ్య, బాలచంద్రుడు ,ఆరోను ఏసు, ప్రశాంత, వినోదు ,గోపి ,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

## బాలల రక్షణ,సంరక్షణ చట్టాలపై అవగాహన

**- ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ను సంప్రదించాలి**

దుబ్బాక ప్రతినిధి,నవంబర్18(తెలంగాణ పత్రిక)దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధి జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం బాలల రక్షణ సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా హెల్ప్ లైన్, 1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ ,సెల్ఫ్ అవేర్నెస్ ,బాల కార్మికులు కనబడిన హెల్ప్ లైన్ కి కాల్ చేయాలని చైల్డ్ మ్యారేజ్ గురించి పిల్లలకి అవగాహన కల్పించామన్నారు. జీరో నుండి 18 సంవత్సరాలు బాల బాలికల యొక్క రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పని చేస్తుందన్నారు. అనాధ పిల్లలు ,స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ , బాలల అబ్యూజ్ ,బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తామని



తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా ముందుగాచైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని సూచించామన్నారు. పిల్లలను అవసరం లేని వారు చట్టపరంగా దత్తత ఇవ్వాలని, పిలల్లు అవసరం ఉన్నవాళు ఆన్లైన్ ద్వారా చట్టపరంగా దత్తత తీసుకోవాలన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు గా ఇరుగు ప్రభు ఎన్నిక

**మాదిగ జాతి కొరకు నిస్వార్థంగా పనిచేస్తా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు**

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 18:మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు గా మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన ఇరుగు ప్రభు మాదిగ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల పరిధిలోగల శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం జరిగింది . ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ, ఎం ఎస్ పి ఉమ్మడి జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ, ఉమ్మడి జిల్లా కన్వీనర్ యాతకుల రాజయ్య, జిల్లా మాదిగ జర్నలిస్టల ఫోరమ్ నాయకులు దేవపంగు బాబు మాదిగ, విచ్చేసి



ఎన్నిక నిర్వహించారు. వస్కుల జయరాజు మాదిగ, మాజీ ఎంపిటిసి మేడి సామెల్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు మాతంగి జోజి మాదిగ, చక్రవర్తి మాదిగ, కడియం ఏసోబు మాదిగ తో పాటు మాజీ మండల అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

## 14వ సిఎస్ఎం సాహిత్యం లలిత కలల పోటీలలో విజేతలుగా నిలిచిన సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 18నిర్మల ఉన్నత పాఠశాల మంగళగిరి నందు 16 ,17 తేదీలలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల సిఎస్ ఎ పాఠశాల విద్యార్థుల విద్యార్థులకు నిర్వహించిన సాహిత్యం లలిత కళలు పాఠశాల యందు సెండ్ ఛాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మఠంపల్లి విద్యార్థిని విద్యార్థులకు వివిధ కేటగిరీల యందు విజేతులగా నిలిచారు. పేపర్ కాస్ట్ నందు మొదటి బహుమతి విద్యార్థిని శృతిహాసిని ఏడవ తరగతి వాగ్చాతుర్యం ఇంగ్లీష్ నందు రెండో బహుమతి హేమంత్ ఎనిమిదో తరగతి వాక్చాతుర్యం హిందీ నందు రెండో బహుమతి ఎస్.కె యాస్మిన్ ఏడవ తరగతి మూడవ బహుమతి ఎస్ డి మోహిద్దీన్ ఎనిమిదో తరగతి వాక్చాతుర్యం తెలుగు నందు మూడు నాలుగు బహుమతులు రుచిత ప్రియా పదవ తరగతి మహాలక్ష్మి పదవతరగతి ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ ఇంగ్లీష్ యందు రెండవ బహుమతి జి జగన్ మోహన్ రెడ్డి 9వ తరగతి ఫాదర్ ఫాత్యాతి వారి ప్రతిమ నమూనా తయారీ యందు నాలుగో బహుమతి వరుసగా ఎన్ జాన్ టీ మనోజ్ లు బహుమతులు గెలుపొందారు ఇట్టి మూడు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన పోటీల యందు ప్రతిభ కనబరిచి బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులకు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సుజాత కరస్పాండెంట్ రెవిడెన్స్ సిస్టర్ జాక్విలిన్ రూబీ రెవరెండ్ సిస్టర్ మార్కెట్ అభినందించారు ఇట్ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిఈటి మొక్కంటి స్వర్ణ శ్రీను ప్రవళిక ప్రసన్న మహేశ్వరి మౌలాబి మొదలగువారు పాల్గొన్నారు

## పోలీసుల తీరుపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆగ్రహం

లగచర్ల బాధిత రైతుల పరామర్శకు వెళ్తున్న సమాచారం మేరకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పోలీసులు ముందస్తుగా హైదరాబాద్‌లో తన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. దీంతో కొండా విశ్వేశ్వర రెడ్డి పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కొండా తన ఇంట్లోనే నేషనల్ హైవే పనులపై రివ్యూ కొనసాగించారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు పెండింగ్‌లో ఉన్న బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు పనుల పురోగతిపై ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వర్ రావు, ఆర్ అండ్ బీ ఈఈ ధర్మారెడ్డి, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, చేవెళ్ల బీజేపీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. రోడ్డు పనుల ఆలస్యానికి కారణాలను కొండా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, కొండా రాందేవ్ రెడ్డి, మల్గారి రమణ రెడ్డి, టీఏసీ కమిటీ మెంబర్



మాణిక్య రెడ్డి పాల్గొన్నారు. విశ్వేశ్వర రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడంతో ఎంపీలు ఈటల, డీకే అరుణ సంగారెడ్డికి బయలుదేరి వెళ్లారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త కు అండగా ఉంటుంది

**: చంద్రుగొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వర్లు (బాబు).**



చంద్రుగొండ మండలం నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక): చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామం కి చెందిన గాలి అరుణ దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వర్లు (బాబు) మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేడా మోహనరావు, గానుకపాడు బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు ఉగం శ్రీను, కొమరం భీమ్ రిపోర్టర్ కుంజా వెంకటేశ్ , చంద్రుగొండ యూత్ నాయకులు బానోతు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18: ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని సోమవారం (మహాలక్ష్మి గుడి ) వీధి సమీపంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ యువ నాయకుడు కిరణ్ కుమార్ వర్మ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకొని పోయే దిశగా అందరం కలిసి కృషి చేయాలనీ అలాగే అక్కడ ఉన్న సమస్యల ను పరిస్కరించే దిశగా ముందుకు సాగుతామణి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో చిట్టెం టాకయ్య, పెట్రాం సర్వేశ్వరావు, తాటి వరదయ్య, కొండ లక్ష్మణ్, చిట్టెం సాయి,మంగపతి తాటి వెంకటేశ్వర్లు, రాజశేఖర్ చిట్టెం వంశీ గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

**– పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక): టీజీపీఎస్సీ గ్రూప్–3లో పేపర్ 3 పరీక్షకు 54.80 శాతం హాజరైనట్టు జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన టిజిపిఎస్సి గ్రూప్–3 పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి ఏమైనా సమస్యలు తలెత్తాయా అని అడిగి తెలుసుకొని ఎలాంటి సమస్యలు రాకుండా పరీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు ఉదయం గ్రూప్ త్రీ పేపర్ 3 పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని అన్నారు. 37 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 13401 మంది అభ్యర్థులను కేటాయించగా 3 వ పేపర్లో 54.80 శాతంతో 7349 మంది హాజరైనట్టు తెలిపారు

## సీతా రామ లక్ష్మణుల రథ యాత్రను ప్రారంభించిన ఆలయ పూజారి రాము





తుంగతుర్తి : నవంబర్ 18. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి : తుంగతుర్తి నియోజకవర్గంఇన్చార్జి షేక్ జానీ. తుంగతుర్తి మండలకేంద్రంలో సోమవారం రోజున రామాలయం పూజారి రాము, సైదులు, భక్తుల, ఆధ్వర్యంలో తుంగతుర్తి పట్టణంలో ధర్మ జాగరణ సమితి తెలంగాణ హిందూ చైతన్య రథయాత్రను ప్రారంభించారు. రథంలో రాముడు లక్ష్మణుడు సీత విగ్రహాలనుభక్తులు దర్శనం చేసుకొని మంగళ హారతులతోపూలు పండ్లతో కొబ్బరి టెంకాయలతో నై వేద్యాన్ని సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శివ స్వాములు మహిళా భక్తులు సంఖ్యలో పాల్గొని రథ యాత్రను అత్యంత వైభవంగా జరుపుకున్నారు.

# మిట్టపల్లిలో ధాన్యం కొలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):- జిల్లాలోని జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మిట్టపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతు సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడు కొట్రంగి తరుణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా తరుణ్ మాట్లాడుతూ, మిట్టపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రి, పగలు పొలాలల్లో ధాన్యం పోసుకొని రాత్రి, పగలు కాపలాగా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని, ధాన్యం కేంద్రంలో ఇచ్చేస్తే, ఇతర కూలీ పనులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకునేవాళ్ళమని, కానీ ఎటూ వెళ్లకుండా రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పండించినన్ని రోజులో పొలంలో కష్టపడి, పంట కోసిన తరువాత అమ్మడానికి ఇబ్బంది అవుతుందని, రైతులు పడుతున్న ఇలాంటి పరిస్థితులను పరిగణలోకి తీసుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో గ్రామంలోని రైతులంతా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం రంజిత్, దూట సతీష్, మానుగు శేఖర్, సెగ్గం వెంకటేష్, గోదారి సతీష్ లు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల పరిరక్షణకే బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

## బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అన్ని సౌకర్యాలు సిద్ధం... కలెక్టర్ ఇలా త్రిపాఠి









తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 18: సమాజంలో వెనకబడిన బలహీనవర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు.సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం, వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది.ఇందులో భాగంగా వివిధ కుల సంఘాలు, వ్యక్తులు ,సంస్థలతో విజ్ఞాపనాలను స్వీకరించిన అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల పరిస్థితులను తెలుసుకొని వారి హక్కుల రక్షణ కోసం కృషి చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ బహిరంగ విచారణలు నిర్వహిస్తున్నదని,ఇప్పటివరకు 5 విచారణలు పూర్తి చేయగా,ఇది 6 వ దని అన్నారు. ఈ నెల 26 వరకు కమిషన్ బహిరంగ విచారణలు ఆయా జిల్లాల్లో కొనసాగుతాయని చెప్పారు. బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ కమిషన్ పనిచేస్తుందని, బిసి కమిషన్ ఈ విషయంలో ముక్కుసూటిగా వ్యవహరిస్తుందని, బీసీలపై ఎక్కడైనా దాడులు జరిగినట్లయితే చర్య తీసుకునెందుకైనా బీసీ కమిషన్ వెనకాడదని తెలిపారు.తెలుస్తుందన్నారు.సమగ్ర కుటుంబ సర్వేలో కోటి 15 లక్షల పైచిలుకు కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించడం జరిగిందని, ఇందులో 87,000 మంది ఎన్యుమరేటర్లు ఇప్పటివరకు ఇండ్లకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నారని, సమగ్ర కుటుంబ సర్వే వివరాలు పూర్తిగా పబ్లిక్ డొమైన్ లో పెట్టడం జరుగుతుందని చెప్పారు.అయితే ఈ సర్వేపై కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని, సమాజంలో వెనుకబడి, బలహీనంగా ఉన్న వారు ఎంత మందో తెలిస్తే మంచి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సమాజంలో బలహీనంగా ఉన్న వారి అభివృద్ధి కోరుకునే వారికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70% సర్వే పూర్తయిందని, నల్గొండ జిల్లాలో 5 లక్షల 4542 మంది కుటుంబాలకు గాను ఇప్పటివరకు 4 లక్షల ఇరవై వేల 954 కుటుంబాలను సర్వే చేసి 84% సర్వే పూర్తి చేయడం పట్ల ఆయన అభినందించారు. అదేవిధంగా యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో సైతం సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయా జిల్లాల యంత్రంగాలను అభినందించారు. సోమవారం నిర్వహించిన బహిరంగ విచారణ సందర్భంగా విశ్వకర్మ ,బ్రాహ్మణ, పూసల, రజక, కుమ్మర, కమ్మరి ,ఉప్పర అన్ని కుల సంఘాలు మజిలీస్, జమైతే ఇస్లాం ఇతర సంఘాల వారు వచ్చి వారి బాధలను,వారి కోరికలను విన్నవించుకున్నారని, రెండు సంవత్సరాల తొమ్మిది నెలల కాల పరిమితిలో బీసీ కమిషన్ బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బీసీలకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమిలేయర్ తొలగించాలని, ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,నాయి బ్రాహ్మణులను ఆలయాలలో ఉద్యోగులుగా గుర్తించాలని, బేస్త లను బీసీ ఏ నుండి ఎస్టీకి మార్చాలని, కుమ్మరులకు చెరువు మట్టిని ఉచితంగా ఇవ్వాలని, ముదిరాజులు, కుమ్మరి, బట్రాజ్ తదితర కులాలను బీసీ డీ నుండి ఏ కి మార్చాలని, రజకులను ఎస్సీలుగా గుర్తించాలని, పిచ్చకుంట్లను పూర్తిగా ఆ పేరు పిలవడం మానేసి వంశ రాజ్ గా మాత్రమే పిలవాలని విజ్ఞాపనలు వచ్చాయని వాటన్నిటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని,బిసి కమిషన్ పై ఎలాంటి అపనమ్మకం అవసరం లేదని ఆయన తెలిపారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బిసి స్థితిగతులను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల గణన తలపెట్టిందని,అనాది కాలం నుండి బీసీలు వివక్షకు గురవుతున్నారని, కుల వృత్తుల వారు ఇబ్బంది పడుతున్నారని, కొంతలో మార్పు వచ్చినప్పటికీ ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందని, కులవృత్తుల వారు కులాలు చేయడం లేదని, దాంతో వారు ఉపాధి కోల్పోతున్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని బీసీల అభ్యున్నతికి బిసి కమిషన్ కృషి చేయాలని కోరారు. ఉదయం బహిరంగ విచారణ ప్రారంభానికి ముందు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి అఫిడవిట్ ఏర్పాటు చేయడంతో పాటు, జిరాక్స్ ,అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బీసీ కులాలు, ఉపకులాల సమస్యలను విని పరిష్కరించేందుకు ఇప్పటివరకు 5 జిల్లాలు తిరిగిన బీసీ కమిషన్ సంఘాలు, సభ్యులు, వ్యక్తులు అందరికీ అవకాశం కల్పించడం జరుగుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ బీసీ కమిషన్ ప్రజల వద్దకు వెళ్లి బిసిల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారి అభ్యున్నతికి కృషి చేయడం చాలా సంతోషమని అన్నారు.తన స్వాగతోపన్యాసం లో బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగరాదన్నదే బీసీ కమిషన్ బాధ్యతని, ఈ బాధ్యత నెరవేర్చడానికి తాము ఎంతైనా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే పట్ల ఉన్న అపోహలను విడనాడి ఎన్యుమరేటర్లు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. బీసీలలో ప్రస్తుతం చైతన్యం పెరిగిందని, సమాజంలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి మంచి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని ,దీంతో బీసీలకు మేలు చేసేందుకు అవకాశం ఉందని, ఈ విషయంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీలు మాట్లాడారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ అధికారి నిజాం అలీ, యాదాద్రి భువనగిరి ,సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ అధికారులు అనసూయ, యాదయ్య తో పాటు ,వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ను ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 18 తెలంగాణ పత్రిక. అన్నపురెడ్డిపల్లి : సైన్స్ అంటే ఏదో ఒక కొత్త విషయాన్ని ప్రపంచానికి తెలియజేయడం అని అలాంటి కొత్త కొత్త విషయాలను కనుగొనడానికి ఒక వేదిక సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ పోగ్రం అని అలాంటి ప్రోగ్రాం ను స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణతో కలసి ప్రారంభించడం చాల సంతోషంగా ఉందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసాహాయం రఘురామ్ రెడ్డి అన్నారు. అన్నపుడ్డిపల్లి మండల కేంద్రంలో సాంఘీక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల,కళాశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నర్సారెడ్డి కూడా హాజరు అయినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ అంటే ప్రగతి అని సైన్స్ ద్వారా భావితరాల కోసం కొత్త పరిశోధనలు చేసి ఎలా అభివృద్ధి చెందాలి అనేది చూపించాలి అని అన్నారు.నేటి విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలు గా మారాలి అని భూమండలంలో కాకుండా చంద్ర మండలంలో కూడా ఏమీ జరుగుతుంది అనేది కనుక్కోవడం జరుగుతుంది అని రోబో వంటి వాటిని కనిపెట్టి వాటితో కూడా పనులు చేయిస్తూ మనిషి శ్రమ్మను తగ్గిస్తున్నారు అని అన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ తొలిసారిగా శాసన సభ్యుడగా ఎన్నికైన తరువాత విద్య,వైద్యం కోసం ఎంతో కష్టపడుతున్నాను అని ఇప్పటికే విద్య వసతులు కోసం పాఠశాలలో మాలిక సదుపాయాలు కోసం ఐదు కోట్లు ఖర్చు చేయడం జరిగింది అని అదేవిధంగా వైద్య సౌకర్యాల కోసం రెండు కోట్లు ఖర్చు చేయడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు భావితరాల శాస్త్రవేత్తలు కావాలని అందుకోసం ఎంతో శ్రమిస్తున్నాను అని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి మాట్లాడుతూ మానవ జీవితంలో ఎప్పుడు ప్రకృతి వైపరీత్యాలు వస్తాయో తెలియదు అని అలాటి ప్రకృతి వైపరీత్యాలను కూడా ముందే కనిపెట్టి వాటి నుండి ముందే మానవ మనుగడను రక్షించుకోవడంతో పాటు ప్రకృతిని కూడా కాపాడేందుకు సైన్స్ ఎంతో ముందు వుంటుంది అని ముందు జరిగే పరిణామాలను కాలం కంటే ముందే కనిపెట్టడం జరుగుతుంది అని అన్నారు.ఈ సైన్స్ ఫెయిర్ ఇన్సపైర్ పోగ్రంలో జిల్లా నలు మూలలు నుండి విద్యార్థులు హాజరు అయి ఎన్నో అద్భుతమైన ప్రాజెక్ట్ లను ప్రదర్శించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్ జిల్లా అధికారి చలపతి రాజు,మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్,బురాన్,పర్స వెంకట్,దుబాకుల రాము,నేరేళ్ళ లాలయ్య,పారంకుశం రాజ,వేముల రమణ పాల్గొన్నారు.

## - ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే(సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ కుల సర్వే) లో ములుగు జిల్లా మొదటి స్థానం (87.1) శాతంసమగ్ర కుటుంబ సర్వేలోప్రజలందరూభాగస్వాములుఅయినందుకు ప్రత్యేకధన్యవాదాలు-మంత్రి దనసరిఅనసూయ సీతక్క



తెలంగాణ పత్రిక నవంబర్ 18,(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా కలెక్టర్ ని మరియుజిల్లా,మండల,గ్రామఅధికారులనుఅభినందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో రాష్ట్రములోనే ములుగు జిల్లా 87.1 మొదటి స్థానం లో ఉంచినందుకు గాను జిల్లా కలెక్టర్ ని జిల్లా,మండల, గ్రామ అధికారులను సర్వే లో భాగస్వాములుగా ఉన్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క,దేశ చరిత్రలోనే అపూర్వమైన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణసమాజపుసంక్లిష్టతకు, మౌలిక సమస్యలకు అద్దం పట్టేలా ఈ సర్వే జరుగుతుంది అని సమగ్ర కుటుంబ సర్వే ఇచ్చిన వాస్తవిక అంచనాలు నూతన రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశన చేయడమే కాదు, అభివృద్ధి,సంక్షేమకార్యక్రమాల అమలులో కీలకమైన సూక్ష్మస్థాయి ప్రణాళికా రచనకు దోహదపడేవిగా ఉంటాయి అని నూతన రాష్ట్రంలో ప్రజలు ప్రధానంగా భూమి, నీరు, నీడ, ఉపాధుల కోసం తపిస్తున్నారని సర్వే నిగ్గు తెలుస్తుంది ఆ లక్ష్యాల సాధనకు అన్ని వర్గాలను కలుపుకొని సమష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు,

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం విడుదల చెయ్యాలి

## ప్రజావాణిలో కలెక్టర్ మను చౌదరికి వినతి ఎస్ఎఫ్ఐ




సిద్దిపేట,నవంబర్18(తెలంగాణ పత్రిక) బెస్ట్ అవైలబుల్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆద్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహాకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేలు గిరిజన పిల్లలు 6 వేలుమొత్తం.25 వేలమంది చదువుకుంటున్నారనీ ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడేలా ఉందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించలేదనీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు చదువులు నష్టపోతున్నారనీ ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి ,భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లుబోసుకుంటున్నారని అన్నారు.ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కీం కింద బకాయిలు 175 కోట్ల రూపాయలను చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తాడూరి భరత్ , బత్తుల అభిషేక్ భాను , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసని శ్రీనివాస్ రెడ్డి




బాన్సువాడ ఆర్ సి నవంబర్ 18 తెలంగాణ పత్రిక: కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో తెలంగాణ రాష్ట్ర రైతులకు క్వింటల్ కు 500 రూపాయలు బోనస్ రైతుల అకౌంట్ లో జమ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేయడం జరిగింది.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసని శ్రీనివాస్ రెడ్డి,అంబర్ సింగ్,అబ్దుల్ రహీం,మాజీ వార్డు సభ్యులు మొహమ్మద్ లాయక్,షేక్ అక్బర్,నాయకులు ఏ. కే. ఖాన్,మొహమ్మద్ పటేల్ సోషల్ మీడియా టౌన్,యువ నాయకుడు సోహెల్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

## ప్రతి ఒక్కరూ భక్తి భావం ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ





మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 తెలంగాణ పత్రిక దేవాలయాలు ప్రశాంతతకి నిలయాలని, ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు.దామోదర రాజనర్సింహ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.అనంతరం ప్రజలలో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ మల్లయ్య, అల్లాదుర్గం సీఐ రేణుక, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేసిన మియాపూర్ కమ్మ సంఘం.....




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి, నియోజకవర్గం,నవంబర్ 18, (తెలంగాణ పత్రిక) చేతన ఫౌండేషన్ చైర్మన్ వేనిగళ్ళ రవికుమార్ సహకారంతో వారి జన్మదిన సందర్భంగా మియాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో అనగా మియాపూర్ ఈ సేవ రోడ్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మరియు మహబూబ్ మక్త లోని జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ కిట్టు ఇవ్వడం జరిగినది.పరీక్షలకి వెళ్లేటప్పుడు వారికి కావలసిన ఎక్సమ్ ప్యాడ్, పెన్ను,పెన్సిల్ తదితర సామాగ్రిని ఎగ్జామ్ కిట్టు గా చేసి సుమారు 350మంది పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.అమెరికాలోని పోర్ట్ ల్యాండ్ లో నివాసం ఉండే ప్రవాస భారతీయులు వెనిగళ్ళ రవికుమార్ కి విద్యార్థిని,విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం 205 కోట్ల విడుదల

### ఎహైదరాబాద్ తర్వాత రెండో రాజధాని గా వరంగల్ వరంగల్ వాసుల చిరకాల స్వప్నం నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి
### ఈ నెల 19న పనులు ప్రారంభించనున్న సీఎం రేవంత్ ఎకృతజ్ఞతలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**మామునూర్ ఎయిర్పోర్ట్ ప్రాంగణం నందు నిన్న సిఎం రేవంత్ రెడ్డి 205కోట్ల రూపాయల నిధులతో మరియు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయానికి 32కోట్ల నిధులతో జివో జారీచేసిన శుభసందర్బంగా నేడు సిఎం గారి చిత్రపటానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ,వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలసి పాలాభిషేకం చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మామునూరు ఎయిర్ పోర్టు కు మరో కీలక ముందడుగు పడిందని వరంగల్ వాసుల చిరకాల స్వప్నం త్వరలో నెర వేరనుందని, వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం 205 కోట్లను విడుదల చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ జీవో జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను వేగంగా సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఆర్ అండ్బీ శాఖ లేఖ కూడా రాసిందని వెల్లడించారు. మామునూర్ విమానాశ్రయ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిధి ఒప్పందాన్ని జీఎమ్మార్ సంస్థ విరమించుకుందని, ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉందని, కొత్తగా సేకరించే 253 ఎకరాల భూమిని రన్ వే విస్తరణకు, నెవిగేషనల్ ఇన్‌స్ట్రూమెంట్ ఇన్‌స్టాలేషన్ విభాగాల కోసం నిర్మాణాలకు, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), టెర్మినల్ బిల్డింగ్ కోసం వినియోగించినట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, హైదరాబాద్ తర్వాత రెండో రాజధాని వరంగల్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. అందుకు 2050 వరంగల్ మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. నగరం చుట్టూ రీజనల్, ఔటరు, ఇన్నర్, కనెక్టెడ్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పాటు చెరువులు, నాలాల పునరుద్ధరణ వేగవంతం జరుగుతుందని దీంతో వరంగల్ నగరంతో పాటుగా.. చుట్టూ ఉన్న 19 మండలాలు, 181 గ్రామాలకు మహర్దశ పట్టనుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే ప్రత్యేక చొరవ చూపించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు వరంగల్ ఎంపీ కడియం కావ్య కి మరియు ప్రభుత్వానికి, అధికారులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు...



# వరి కొయ్యలను కాల్చవద్దు

### జిల్లా వ్యవసాయ అధికారి గధారాజు కల్పన



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-**రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని జిల్లా వ్యవసాయ అధికారి గధరాజు కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని, నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ వంటి విష వాయువులు వాతావరణంలోకి వెళతాయని, ఈ ప్రభావం పంటలు, నేలపై పడి భూమి పోషక విలువ తగ్గిపోతుందని తెలిపారు. వరి కొయ్య వ్యర్థాలను కాల్చడం మానుకొని 4 వేల విలువ గల మిషనరీలు, భాస్వరం, పొటాష్ వంటి ఎరువులుగా మార్చుకోవచ్చని తెలిపారు. వేరుశెనగ వంటి వ్యర్థాలను విలువైన ద్రవ్యాలుగా మార్చకోవచ్చని తెలిపారు. రైతులు ఈ సూచనలు పాటిస్తే అందరికీ మేలు జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. పత్తి, మిర్చి, మొక్కజొన్న, కంది కొయ్యలను పంట చేరుకుగా వాడుకోవచ్చని, సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చని, పుట్టగొడుగుల సాగుకు వినియోగించవచ్చని, నేలలో కలియ దున్నడంతో కార్బన స్థాయి పెరుగుతుందని, నేల మీద మల్చ్ ఉపయోగించవచ్చని తెలిపారు. రైతులు భూసారాన్ని కాపాడుకునేందుకు వ్యవసాయ, విస్తరణాధికారులను సంప్రదించి తగు సూచనలు పొందాలని, సరైన మెళకువలు పాటిస్తూ పంట సాగు చేసి అధిక దిగుబడి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.

# దళితులను అరెస్టు చేయడం అన్యాయం

### - హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ నవంబరు 18 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు, కుటుంబన భ్యులను పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేయడం అత్యంత ఖేదితం. దళితుల హక్కులను కాపాడాల్సిన పోలీసులే, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఈ అరెస్టును తక్షణమే ఖండిస్తున్నాము.వారి న్యాయమైన హక్కులను గుర్తించి, వెంటనే వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.ఇలా చేయకపోతే, ప్రజలందరితో కలిసి పెద్దఎత్తున ఆందోళనలకు దిగడం తథ్యం. హుజురాబాద్ ప్రజల గౌరవం, దళితుల హక్కుల పరిరక్షణ కోసం మా పోరాటం కొనసాగుతుంది.!

# వికలాంగులకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

### వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశిం

**తెలంగాణ పత్రిక సూర్యాపేట కలెక్టరేట్ న్యూస్ నవంబర్ 18 :** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింతసతీష్.అధ్యక్షతన ఈనెల 18 వ తారీకు నుండి 23తారీకు వరకు నిర్వహించేరిలే నిరాహార దీక్షలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం ముఖ్యఅతిథిగా విచ్చేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగులకు 6000/- రూపాయలు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత బీడీ కార్మికులకు 4000/-రూపాయల పింఛన్ పెంచుతామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్ దారులను మర్చిపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆసరా పెన్షన్ దారులకు అండగా ఉండి పోరాటాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అని మొన్నటికి మొన్న హైదరాబాద్ లో ప్రెస్ మీట్ పెట్టి పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తాడోపేడో తెలుసుకోవడం కోసం ఉద్యమకారచరణ ప్రకటించారని. అని నవంబర్ 18 నుండి 23 వరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో నవంబర్ 26 చలో హైదరాబాద్ చేపట్టి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా నాయకురాలు స్నేహలత చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జహీర్ బాబా, జిల్లా ఉపాధ్యక్షులు చింత సాంబయ్య ,పెద్ది బిక్షపతి గౌడ్, జిల్లా కార్యదర్శి మిద్దె సైదులు, సోంపంగు శ్రీకాంత్,జిల్లా సీనియర్ నాయకులు వేముల వెంకన్న, చిలక నాగేశ్వరరావు,, తిప్పర్తి బిక్షం, గుండాల రేణుక, సైదులు ,కృష్ణమూర్తి, చింత జానయ్య, రామ్ కుమార్, సంతోష్, సేవ నాయక్, మల్లయ్య ,అబ్దుల్, ఉప్పలమ్మ ,పిచ్చమ్మ, ఏకమ్మ తదితరులు పాల్గొన్నారు



# డీజీపీకి ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదు

### బాధితుడు పందిరి యల్లారెడ్డి



**తెలంగాణ కెరటం హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 18**సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామ నివాసి పందిరి యల్లారెడ్డి భార్య పందిరి సావిత్రమ్మకు వెలిదండ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 550/ ఆ 3 లో విస్తీర్ణం 20 కుంటలు మరియు 550/ఆ 8 లో 0.8 గుంటలు మొత్తం 28 గుంటల భూమి కలదు. ఇట్టి భూమిపై హుజూర్ నగర్ జూనియర్ సివిల్ కోర్టు నందు దావా దాఖలు చేయగా కోర్టు వారు శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసి పోలీస్ ప్రొటక్షన్ కూడా ఇచ్చి రెవెన్యూ, పోలీస్ మరియు కోర్టు అధికారుల సమక్షంలో భూమిని కొలిచి హద్దులు నిర్ధారించి ఇట్టి భూమి పైకి బెల్లంకొండ రాధాకృష్ణ, బెల్లంకొండ మోహన్ రంగాలను వెళ్ళొద్దని ఆదేశించినా కోర్టు ఆదేశాలను ధిక్కరించి సర్వేకు వచ్చిన సర్వే అధికారిపై కూడా దౌర్జన్యం చేశారని తమను చంపుతామని రెండుసార్లు బెదిరించినట్లుగా పేర్కొంటూ గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో 2023 జూలై 13న, డిసెంబర్ 19న ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఇట్టి విషయంపై 2024 జూలై 05న డీజీపీకి ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా చర్యలు తీసుకోక పోవడంతో నవంబర్ 13న, మరలా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందజేయడం జరిగిందని ఎన్ని మార్లు పోలీస్ డిపార్మెంట్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని దౌర్జన్యం చేస్తూ భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై కేసులు నమోదు చేయకుండా వారికే వంత పాడుతున్నారని సోమవారం హుజూర్ నగర్ మీడియా ముందు పందిరి యల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు చర్యలు తీసుకుని తనకు తన భూమికి రక్షణ కల్పించాలని యల్లారెడ్డి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు

# ఈదా శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాలమహానాడు జిల్లా నాయకులు

**నర్సంపేట నవంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన మాలమహానాడు నాయకుడు ఈదా శంకరయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందిన విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని ఈ రోజు మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు స్థానిక నాయకులతో కలిసి మైసంపల్లి గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చడం జరిగింది. ఈ పరామర్శ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, డివిజన్ అధ్యక్షులు పత్రీ కుమార్, దుగ్గొండి మండల అధ్యక్షులు ఈదా విజేందర్, నర్సంపేట మండల అధ్యక్షులు ఆసోదా నర్సింగం, ఎస్సి వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి జిల్లా కన్వీనర్ కడారి కుమార్, కో కన్వీనర్ ఉసిల్ల దయాకర్,దుగ్గొండి మండల ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షులు కోడి కృష్ణాకర్ నాయకులు పత్రీ అశోక్, ఈదా సుదర్శన్ పత్యం నాగరాజు, గురిమిళ్ల దేవేందర్, రవి తదితరులు ఉన్నారు.



# ఇంటింటి ప్రచారం నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్





**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 18 తెలంగాణ పత్రిక**దెగ్లూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బిలోలి పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అసెంబ్లీ అభ్యర్థి నివర్తి రావు కు మద్దతుగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని ప్రజలు ఒకసారి ఆలోచించి ప్రభుత్వ ఏర్పాటు కొరకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వలి ఫారూఖీ,సలీం,వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా,వర్ని సర్పంచ్ బుజ్జి వెంకన్న,షాహబ్,మన్నన్,ఖంరోద్దిన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్ర పరిశీలన

### మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ అవకాశాన్నిరైతాంగం సద్వినియోగం చేసుకోవాలని సూచన



తెలంగాణ పత్రిక:-షాద్ నగర్ నవంబర్ 19ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో షాద్ నగర్ వ్యవసాయ సహకార శాఖ వారు నిర్వహిస్తున్నట్టువంటి ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ సోమవారం పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రభుత్వం వరి నాణ్యతా ప్రమాణాల ప్రకారం క్వింటాలుకు గరిష్ట పరిమితి మట్టి పెళ్ళలు, రాళ్లు మొదలగునవి.. 1%, చెత్త, ఇతర ధాన్యపు గింజలు మొదలగునవి 1%, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5%, పరిపక్వ%శీ% కాని, ముడుచుకుపోయిన ధాన్యం 3%, తక్కువ రకాల మిశ్రమం (గ్రేడ్-ఎ రకం) - 6%, తేమ శాతం -17%, మించకుండా ఉంటే గ్రేడ్ - ఎ రకానికి 2320, సాధారణ రకానికి - 2300, అదనంగా క్వింటాలు కి 500 రూపాయలు బోనస్ రైతుల ఖాతాలో జమ చేయబడుననీ సూచించారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరనీ, ఇందులో పాక్స్ సీఈఓ రఘునందన్, ఏఈఓ తేజ్ కుమార్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# ఎంఎఒ"యాస్మిన్"వరి కొయ్యల క్షేత్ర సందర్శన..

### వ్యర్థాలు కాల్చవొద్దని రైతులకు అవగాహన..

**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్18:**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఎం ఏవో షేక్ యాస్మిన్ మండలంలోని ఎర్రబెల్లి గూడెం లో వరి పంట కోసిన కొయ్య కాలు పొలాలను సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. వ్యర్థంగా ఉన్న వరి కొయ్యలను, గడ్డిని కాల్చి పంటలకు మేలు చేసే క్రిమి కీటకాలను, భూసారాన్ని నశింప చేసుకోవద్దని,పంట దిగుబడిని దెబ్బతీసుకోవద్దని సూచించారు. పర్యావరణానికి ముప్పు తేవద్దన్నారు. సహజంగా కొయ్యలు భూమిలో మురిగి పోవడానికి ఎకరానికి 50 కిలోల సూపర్ఫాస్ పేట్, 15 కేజీల యూరియా కలిపి దుక్కి పై చల్లి నీటి తడి పెట్టి కలియ దున్నితే భూమిలో కలిసిపోయి పోషకాలు విడుదల అవుతాయన్నారు. కార్యక్రమంలో ఏఈఓ ఆర్.చందన రైతులు పాల్గొన్నారు.



# వీఆర్వో బిక్షపతి కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్ష

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 18( తెలంగాణ పత్రిక)**కేసముద్రం విలేజ్ కి చెందిన వెంకన్న,(కీ.శే సత్యం),వీఆర్వో బిక్షపతి ల మాతృమూర్తి జవ్వాజి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట కీర్తి సుధాకర్ ఉట్కూరి రాజు, జనగాం వెంకట్,సముద్రాల మల్లయ్య,కీర్తి రజిని, డొనికల రాజు,రవి జగదీష్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాల ఆరోగ్యవిద్య అవగాహన కార్యక్రమాలు

### జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా, హరీష్రరాజ్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-** జాతీయ ఆరోగ్య మిషన్, ఆయుష్మాన్ భారత్ లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మండల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆర్ బి ఎస్ కె వైద్యులు, ఫార్మాసిస్టులకు ఈ నెల 19, 20 తేదీలలో 2 రోజుల పాటు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో పాఠశాల ఆరోగ్యవిద్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా, హరీష్రరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి మండలానికి చెందిన మండల విద్యాధికారి, ముగ్గురు ఉపాధ్యాయులు, ప్రతి మండలం నుండి వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆర్ బి ఎస్ కె వైద్యులు, ఫార్మాసిస్టులు శిక్షణ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

# ఒక్క బాన్సువాడ నియోజకవర్గంలో నేటి వరకు 8082 మంది రైతులు నుండి 65,932 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం

## అని పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజ్ అన్నారు







**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 18 తెలంగాణ పత్రిక**బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరి ధాన్యం కొనుగోలుపై మీడియా సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు, రైతులు.మీడియా సమావేశంలో పోచారం మాట్లాడుతూ గతంలో కన్నా ఎక్కువ ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేశాం,కనీస మద్దతు ధరతోపాటు బోనస్ అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానిదే ప్రతిపక్షాలు ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నాను.నిజాంబాద్,కామారెడ్డి జిల్లాల కలెక్టర్ల దగ్గర నుండి వచ్చిన నివేదికల ప్రకారం....ఒక్క బాన్సువాడ నియోజకవర్గంలో నేటి వరకు 8082 మంది రైతులు నుండి 65,932 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం అదే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి 67, 901 మంది రైతుల నుండి 4, 98,226 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం.కామారెడ్డి ఒక్క జిల్లాలో 30640 మంది రైతుల నుండి 2,10,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసాం.నిజామాబాద్ జిల్లా నుండి 37,261 మంది రైతుల నుండి 2,87,523 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది.గత ఏడాది కన్న ఎక్కువ కొనుగోలు చేశాము.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 23 జూన్ నాడు నిజాంసాగర్ నీటిని సకాలంలో ఉపయోగించుకోవడంతో రైతులు ముందస్తు నారుమడులు వేసుకోవడం వలన కోతలు ముందుగానే వచ్చాయి.రాష్ట్రం ఇన్నేళ్ల చరిత్రలో కనీస మద్దతు ధర ? 2320 తో పాటు ?500 బోనస్ ను అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకి దక్కింది.ఈ సందర్భంగా ఒక రైతుగా,రైతు శ్రేయోభిలాషి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఇప్పటికే కొంతమంది రైతుల ఖాతాలలో బోనస్ డబ్బులు ప్రభుత్వం వేయడం జరిగింది, రైతులు దిగులు చెందాల్సిన అవసరం లేదు.కనీస మద్దతు ధరతో పాటు? 500 రూపాయల బోనస్ సైతం మీ ఖాతాల్లో పడుతాయి.బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో గల 25 సొసైటీలో దాదాపు అన్నింటిలోనూ ధాన్యం కొనుగోలు పూర్తి కావస్తుంది.చింతకుంట,గోవూరు, హువ్నాపూర్,వర్ని సొసైటీలలో దాన్యం కొనుగోలు పూర్తయిపోయింది.మైలారం,బైరాపూర్,దేశాయిపేట,దుర్కి సొసైటీలలో ఒకటి రెండు రోజుల్లో కొనుగోళ్లు పూర్తవనున్నాయి మిగతా సొసైటీలలో ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుంది.బాన్సువాడ నియోజకవర్గం లో నిర్మించుకున్న డబల్ బెడ్ రూం ఇళ్లకు మొదటి విడతలో రూ. 8 కోట్లను పంపిణీ చేశాం.నిన్న మరో ఏడున్నర కోట్ల బిల్లులను లబ్ధిదారులకు అందించాం.మిగతా వారికి సైతం త్వరలోనే అందిస్తాం.ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తాం నియోజక వర్గంలో ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి,వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని మీకు తెలియజేస్తున్నాను.యాసంగి పంటకు సైతం నిజాంసాగర్ లో నీరు నిండుగా ఉండడంతో రైతులకు నీటిని సకాలంలో అందిస్తాం.నారుమడులు వేయడానికి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశాం.నవంబర్ లో నారుమడులు పోసుకుంటేనే పంట చివరి కాలంలో వచ్చే వడగళ్ల వాన నుండి పంట నష్టం జరగకుండా ఉంటుంది.ఈ వరి ధాన్యం బోనస్ వచ్చిన రైతులు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.

# గిరిజన కీర్తి అవార్డుతో సత్కారం...



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 18( తెలంగాణ పత్రిక)సెయింట్ జాన్స్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తేజావత్ నందిని తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ నెట్ బాల్ ఛాంపియన్షిప్లో ద్వితీయ బహుమానం మరియు బెస్ట్ ప్లేయర్ బహుమానం పొందిన సందర్భంగా సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ గిరిజన కీర్తి అవార్డుతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటి ఉష, కోనేరు హంపి, పీవీ సింధు, మాలోతు పూర్ణ, మైథిలి రాజ్, సానియా మీర్జా లాంటి క్రీడామనురాల ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడారంగంలో రాణించాలని ఆశీర్వదిస్తూ వారి గురువర్యులైన కిరణ్ కుమార్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, పీఈటి వెంకటేశ్వర్లు తదితరులను అభినందనలు తెలియజేశారు అలాగే తండ్రి లేని నిరుపేద నందిని లాంటి అమ్మాయి క్రీడాలోనే కాదు, డాన్సులో కూడా వివిధ స్థాయిలో రాణించి అనేక బహుమతులు గెలుపొందిందని ఎమ్మార్పీఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఐత సారయ్య నా యొక్క ప్రోత్సాక సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రజిత వెంకటేష్, యువ నాయకులు కందుకూరు రాము తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాది మృతి పట్ల కాంగ్రెస్ లీగల్ సెల్ సంతాపం



కోరుట్ల తెలంగాణ పత్రిక నవంబరు 18. కోరుట్ల బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాది అంబటి వెంకటి సోమవారంనాడు తెల్లవారుజామున ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ బెత్తపు లక్ష్మణ్ లు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. న్యాయవాది అంబటి వెంకటి మృతి చెందడం చాలా బాధాకరమనీ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా మారగాని కృష్ణ నియామకం



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 18( తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా కేసముద్రం స్టేషన్ కు చెందిన మారగాని కృష్ణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు రాష్ట్ర న్యాయ సంబంధాల శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాదంగ్ పేట్, షాద్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లకు హైకోర్టు న్యాయవాదిగా ఆయన వ్యవహరించనున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2005నుంచి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాద వృత్తి లో కొనసాగుతున్నారు. స్టాండింగ్ కౌన్సిల్ గా నియామకం కావడం పట్ల పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ధీర వనిత అహిల్యా బాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు కర పత్రం విడుదల

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 18, (తెలంగాణ పత్రిక):** సామాజిక సమరసత వేదిక, గజ్వేల్ శాఖ అధ్వర్యంలో గజ్వేల్ లోని ఉన్న బాలికల హాస్టల్లో లోక మాత, అహిల్యా బాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేశ్ బాబు మాట్లాడుతూ అహిల్యా బాయి హెూల్కర్ స్త్రీల సాధికారతకు, స్త్రీ స్వాభిమానానికి ప్రతీక అని తెలిపారు. మహారాష్ట్ర లోని చౌండి అనే చిన్న గ్రామంలో మేకలు, గొర్రెలు మేపుకునే సామాన్య కుటుంబంలో 1725 మే 31 తేదీన జన్మించిన ఆమె, తన ఎనిమిదవ ఏట ఇండోర్ రాజైన మలహర్ కోరిక మేరకు కండెరావును వివాహమాడి రాజభవనంలో ప్రవేశించిందని, తన మామగారైన మలహర్ రావు ప్రోత్సాహంతో యుద్ధ విద్యలు అభ్యసించిందని చెప్పారు. ఒకరి తర్వాత ఒకరు తమ కుటుంబ సభ్యులందరూ అకాల మరణం చెందడంతో ఆమె ధైర్యం వీడక ఇండోర్ మహారాణిగా పాలనా పగ్గాలు చేపట్టి స్వయం శక్తితో, ప్రతిభా పాటవాలతో అద్భుతమైన పాలన అందించి, మన దేశంలో విశిష్ట స్థానం పొందిన ధీర వనిత అని కొనియాడారు. కేవలం రాజ్య పాలన, శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా అనేక రంగాల్లో ఆమె ప్రవేశపెట్టిన సంస్కరణలు ఆదర్శ ప్రాయం అని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణతోపాటు రక్షణ పరంగా దేశాన్ని బలోపేతం చేయడం, ఫిరంగుల తయారి కర్మాగారం ఏర్పాటు చేయడం ఆమె దూరదృష్టి కి నిదర్శనమని పేర్కొన్నారు. స్త్రీల సాధికారతకు అనేక పథకాలు ప్రవేశపెట్టారు. వితంతువులకు పునరావాసం కల్పించడం, వరకట్న నిషేధ చట్టం చేయడం, మహిళా సైనిక దళాలను ఏర్పాటు చెయడం స్త్రీల సాధికారతకు నిదర్శనమన్నారు.రైతులు, చేనేత కార్మికులకు ప్రోత్సాహం, గిరిజనుల అభివృద్ధికి పాటుపడడం లాంటివి ఆమె సర్వజన సమభావనకు నిదర్శనమని తెలిపారు. ప్రజలకు సమ న్యాయం అందించి న్యాయ ప్రియగా పేరుగాంచిందని అన్నారు. తన రాజధానిని ఇండోర్ నుండి ఆధ్యాత్మిక స్థలంగా పేరు గాంచిన మహేశ్వరం పట్టణానికి తరలించి, సాంస్కృతికంగా అభివృద్ధి చేసిందని, దేశంలో శ్రీనగర్ నుండి రామేశ్వరం వరకు, కాశీ విశ్వనాథ్ ఆలయం నుండి సోమనాథ్ ఆలయం వరకు వందకు పైగా ఆలయాలను పునరుద్ధరించారని పేర్కొన్నారు. అనేక ధర్మ సత్రాలు కట్టించారని, ఈ సేవలన్నీ ఆమె తన వ్యక్తిగత ఆస్తుల ద్వారా వచ్చిన ఆదాయంతో చేశారే కాని ప్రభుత్వ ధనాగారం నుండి ఒక్క రూపాయి వాడలేదని తెలిపారు. ఆమె చేసిన ఆధ్యాత్మిక, ధార్మిక సేవలు అనితర సాధ్యమని కొనియాడారు. ఆమె పొరుగు రాజ్యాలతో స్నేహంగా వుండే వారని, హిందూ రాజులు ఒకరిపై ఒకరు యుద్ధాలు చేయడం వంటి సంఘటనలు జరిగినప్పుడు ఆమె బాధపడేవారని, ముస్లింలు హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి మజీదులు కట్టడం కాకుండా వేరే స్థలాల్లో కట్టుకోలేరా అని మదనపడేవారని చెప్పారు. తన అవసాన దశలో మహేశ్వరంలోని మహాదేవుని ఆలయంలో శివనామ స్మరణ చేస్తూ 1795 ఆగష్టు 13 న శివైక్యం చెందారని ఆయన స్పష్టం చేశారు. ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని తెలిపారు. సామాజిక సమరసతా వేదిక గజ్వేల్ అధ్యక్షుడు డాక్టర్ మంద సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వక్రీకరించి రాయబడిన చరిత్రను మనకు బోధించారనీ, దాని వల్ల అనేక మంది దేశభక్తుల చరిత్ర మరుగున పడిందని తెలిపారు. సామాజిక సమరసత వేదిక సభ్యులు కొండపర్తి భాస్కరాచారి మాట్లాడుతూ మన హైందవ సంస్కృతి, సంప్రదాయాలు నాశనం చెయ్యడం కోసం మెకాలే ప్రవేశ పెట్టిన విద్యా విధానం వల్ల నేటి యువతరం ఇంగ్లీష్ కల్చర్ కు అలవాటు పడిపోయారని, హిందూ ధర్మ రక్షణ కోసం తన జీవితం అంకితం చేసిన లోకమాత అహిల్యా బాయి హెూల్కర్ ను ఆదర్శంగా తీసుకొని మన హిందూ ధర్మం, సంస్కృతీ, సంప్రదాయాలు ఆచరిస్తూ వాటిని కాపాడుకోవడం కోసం నేటి యువతరం కంకన బద్ధులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జ్యోతి, విద్యార్థినుల పాల్గొన్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి:

## -సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి



**మునగాల - ప్రతినిధి, నవంబర్ 18, (తెలంగాణ పత్రిక)**1925లో కాన్పూర్లో ఏర్పడ్డ సిపిఐ పార్టీ కి ఈ సంవత్సరంతో శత వసంతాలు పూర్తి చేసుకున్నదని అందువల్ల డిసెంబర్ 30 తేదీ నల్గొండ ఎన్జి కాలేజీలో జరగనున్న సిపిఐ శతవార్షికోత్సవ ప్రారంభ సభను జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మునగాల మండలంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సోషలిస్టు కమ్యూనిస్టు భావాలని వ్యాప్తి చేస్తున్నారని 192 లో పెషవర్కర్ కేసు మరియు 1924 లో కాన్పూర్ లో వ్యవస్థాప క సభకు ముందే కాన్పూర్ కుట్ర కేసు బనాయించి నాటి నుండి పార్టీపై నిర్బంధాలు ఎన్నో కొనసాగాయని అన్నింటిని తట్టుకొని ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాటంలో నిజామాబాదు నిజాం నవాబును తరిమికొట్టి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని ఆయన గుర్తు చేశారు. భారతదేశ స్వతంత్ర పొందిన తర్వాత దేశంలో రైతుల కొరకు వ్యవసాయ సంస్కరణలు కార్మికుల కొరకు కార్మిక చట్టాలు ప్రైవేట్ రంగంలో బొగ్గు గనులు బ్యాంకులు, భీమారంగం ఆర్టీసీ లాంటి సంస్థలను జాతీయ కరణ కొరకు ఉద్యమాలు చేపట్టి సాధించడం లోనూ స్టీలు సిమెంటు దేశ రక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు చేయడంలో సిపిఐ పాత్ర మరువలేనిది అని ఆయన అన్నారు. సమావేశానికి మేకల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మునగాల మండల సిపిఐ కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు యల్లావుల రాములు ఎస్.కె లతీఫ్ పోకల వెంకటేశ్వర్ల గుండు వెంకటేశ్వర్లు బూర వెంకటేశ్వర్లు దేవరం మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దళిత మహిళలకు కరువైన రక్షణ

## డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన .దళిత మహిళలపై అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం





**సిద్దిపేట, నవంబర్18(తెలంగాణ పత్రిక)**సిద్దిపేట జిల్లాలో దళిత మహిళలకు రక్షణ కల్పించి అండగా మెము ఉన్నామని భరొసా కల్పించాల్సిన అవసరం జిల్లా ఆధికార యంత్రాంగానికి,రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనిదళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు.జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలోని టి హెచ్ ఆర్ నగర్ కు చెందిన దళిత మహిళ కమ్మరి స్వప్న పై దళితెతరులైన బొదాసు కిష్టయ్య, మంగమ్మ,అజయ్ లు దాడి చేసినప్పటికి నేటికి అరెస్టు చెయలేదన్నరు. మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన ప్రియాంకను దళితెతరుడైన కుంట బాస్కర్ లైంగిక వెధించడంతో అత్మహత్య చేసుకున్నదన్నారు. వర్గల్ మండలం మాదారం కు చెందిన మైసని రేణుక కులాంతర వివాహం చేసుకొని అనుమానస్పదంగా మరణానికి కారకులైన నిందితులను అరెస్ట్ చేయాలని సొమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు,పోలీస్ కమీషనర్ లకు వేర్వేరు గా కలిసి డిబిఎఫ్ ఆద్వర్యంలో వినతిపత్రాలను అందించారు.ఈ సందర్భంగా పులి కల్పన మాట్లాడుతూ జిల్లాలో దళిత మహిళలపై అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వ యాంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.దళిత మహిళలపై అత్యాచారాలకు పాల్పడే నిందింతులను అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుండంతో నిందితులు మరింత రెచ్చిపొయి బాధితులను,సాక్షులను రాజీ చేసుకోవాలని బెదిరిస్తున్నరన్నారు.దళిత మహిళల ప్రాణ,మానాలను రక్షించాలని డిమాండ్ చేశారు.బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయాలని నష్టపరిహారం అందించటంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాధితురాలు స్వప్న,డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది

## విగ్రహ,ప్రతిష్ట,మహా కుంభాభిషేక నిర్వహించారు.శ్రీ సాయి అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించారు





**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 18 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో సోమవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి,సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది.సోమవారం ఉదయం నుంచి ఆలయం వద్ద యంత్ర,విగ్రహ,ప్రతిష్ట,మహా కుంభాభిషేక నిర్వహించారు .శ్రీ సాయి అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.స్వస్తి శ్రీ క్రోధి నమ, భద్రపాలెం,తదియ మృగశిర నక్షత్ర యుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుము ముహూర్తమున సోమవారం,ఉదయం 11:45 నిమిషాలకు యంత్ర,విగ్రహ, ప్రతిష్ట, మహా కుంభాభిషేక వేద పండితులు నిర్వహించారు,ఉదయం నుంచి ఆలయం వద్ద యజ్ఞం నిర్వహించారు.అనంతరం నవగ్రహ పూజ.ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు.హంపి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ విద్యా భారతి తీర్థ స్వామి వారి చేతుల మీదుగా, అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కొనసాగింది.ఈ నెల 14 నుంచి ఈ అయ్యప్ప ఆలయం వద్ద ప్రారంభమైన వేడుకలు,సోమవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో కోటగిరి ప్రాంతం ఆధ్యాత్మిక శోభ కనిపించింది.వందలాదిమంది భక్తుల స్వామియే శరణమయ్యప్ప.అనే శరణు ఘోష మధ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కొనసాగింది. సోమవారం సాయంత్రం ఈ



ఆలయంలో మొదటి పడిపూజ కార్యక్రమం పుష్పాభిషేకం నిర్వహించడానికి సన్నాహలు పూర్తి చేశారు.విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విగ్రహ పతిష్టాపన కార్యక్రమం సందర్భంగా కోటగిరిలో ఆలయం వద్ద జాతర కొనసాగింది.

# కోటగిరిలో ఘనంగా అయ్యప్ప విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహెూత్సవం





**తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 18.**కోటగిరి మండల కేంద్రంలోని అయ్యప్ప విగ్రహ ప్రతిష్టపన యంత్ర,మహాకుంభాభిషేక కార్యక్రమ మహెూత్సవమును శ్రీ సాయి అయ్యప్ప చారిటబుల్ వ్యవస్థాపక అధ్యక్షులు పోలవిట్టల్ రావు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న అయ్యప్ప ఆలయ ఆవరణలో భక్తుల సందడి ఆనంద ఉత్సవాలతో భక్తులు దర్శనమిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు గురు స్వాములు, స్వాములు భక్తులు మాజీ సర్పంచులు జడ్పిటిసిలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలలో గన్ని బ్యాగుల కుంభకోణం !

**విచ్చలవిడిగా బ్లాక్ మార్కెట్లో తెలంగాణ సంచులు గిరిజన సొసైటీ దుకాణాల్లో మాత్రం ఆంక్షలా ?పట్టణం నుంచి పల్లెల్లో దళారిలావద్ద గన్ని సంచులుప్రభుత్వ రంగ సొసైటీ లో గన్ని సంచులు మాయమా !గత మూడు సంవత్సరాలగా వేల గన్ని బ్యాగులు కనుమరుగా ?విచారణ అధికారులు ముడుపులకు దాసోహమా !సొసైటీలలో కొందరు మాటున గన్ని బ్యాగులు**

**అశ్వారావుపేట ఆర్ సి తెలంగాణ పత్రిక. (నవంబర్ 18)** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులు రేషన్ దుకాణాలకు మరియు పంట కొనుగోలు నిమిత్తం ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద నుండి వేలకొద్దీ గన్ని బ్యాగులను కొనుగోలు చేసేందుకు ప్రతి ఏటా కార్యక్రమాన్ని నిర్వహించి( ఎఫ్ సి ఐ) ఫుడ్ సప్లై కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కి అందిస్తుంది. ఇటువంటి సంస్థ ప్రభుత్వ రంగాలైన( జి సి సి) తెలంగాణ గిరిజన ప్రాథమిక సహకార మార్కెట్ సంఘం నికి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘులు (సొసైటీ) కు గన్ని బ్యాగులను సరఫరా చేస్తుంది. ఇటువంటి ప్రభుత్వ పరమైన గన్ని బ్యాగులు కొందరు దళారులు చేతుల్లో వేలకొద్దీ బ్యాగులు పలు మండలాల్లో దర్శనమీయటం చర్చనీయాంసంగా మారింది. నిజానికి ప్రభుత్వ పరమైన ఏ వస్తువైనా ఏ రంగమైన కొన్ని నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఆయా ప్రభుత్వ సంస్థల అధికారులు పనులు చేయాలి కానీ సొసైటీలు మరియు మార్కెట్ గడ్డింగులు లో కొందరు దళారి వ్యవస్థ ఆధిపత్యం కళాయించడంతో చిన్న వస్తువు



నుండి కోట్ల రూపాయల విలువ గల వస్తువులన్నీ దొడ్డిదారిన వెళ్ళిపోతున్నాయి. అంటే ఆయా శాఖలో అధికారులు వారి పనులు పై ఉన్న నిర్లక్ష్యమే కారణమని చెప్పాలి ముఖ్యంగా అశ్వరావుపేట దమ్మపేట మండలాల్లో జిసిసి రేషన్ దుకాణాలకు వేల సంఖ్యలో సరఫరా అందిస్తుంటారు అలాగే దమ్మపేట అశ్వారావుపేట నారాయణపురం సొసైటీ పరిధిలోని ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వేల కొద్ది గన్ని బ్యాగులను ప్రభుత్వమే రైతులకు ఉచితంగా అందించే సందర్భంలో కొందరు దళారు వ్యవస్థలు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో కొందరి దళరులు సొసైటీ ప్రెసిడెంట్ మరియు సిబ్బంది ని ఏరేసి ఆధిపత్యం చెలాయించి 2020-21, 2021- 22, 2022- 23,2023- 24, 2024- 25, సంవత్సరాలకు గాను లక్షల గన్ని బ్యాగులను దళరులుకు కు అప్పచెప్పి చివరకురికి లెక్కలు తేలక సొసైటీ వాళ్ళు చేతులు దులుపుకొని మాయం చేసిన గన్ని బ్యాగులు సివిల్ సప్లై వాళ్ళు లెక్కలు తేల్చి ప్రభుత్వ లెక్కప్రకారం గన్ని ఇంత రేటు కట్టి సంఘం నుండి డబ్బులు రికవరీ చేసి లెక్కలు సము చేసుకుంటారు. సివిల్ సప్లై వాళ్ళు చెప్పిన మాట. ఇదంతా ఒక ఎత్తు అయితే అశ్వారావుపేట మండల పరిధిలోని ఉన్న ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలులో ప్రెసిడెంట్ లు సీఈవోలు మరియు దళరులు వంటి సైతం ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం దళారి వ్యవస్థ కు కలిసి వచ్చిన వరంగా మారింది. దీనితో సొసైటీలోని గత మూడు సంవత్సరాల లో లక్షల గన్ని బ్యాగులను మాయమయ్యాయె గాని కనుమరుగయ్యాయో తెలియదు గాని రికార్డులను మార్చి వేల గన్ని బ్యాగులను దళారుల నివాసాలలో భద్రపరచుకొని 2024-25 సంవత్సరంలో గ్రామాలలో వడ్లు మరియు మినుములు,కందులు. వంటి పంటల కొనుగోలు సమయాలలో ప్రభుత్వ గన్ని బ్యాగులను వినియోగించటం నిజానికి గన్ని బ్యాగులు కొన్ని సొసైటీలలో కేవలం ధాన్యం కొనుగోలుకు సమయంలో మాత్రమే ప్రత్యక్షం అవ్వటం కేవలం ఐదు కిలోమీటర్ల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వీటిని వినియోగించాలని ప్రభుత్వం నిబంధనలను ఉన్నప్పటికీ కొందరు దళారులను ఎవరన్నా ప్రశ్నిస్తే ప్రైవేటు రేషన్ డీలర్లు వద్ద విక్రయాలు జరుపుకున్నామని సమాధానాలు చెప్పటం కోసమెరుపు.నిజానికి ప్రైవేటు డీలర్ల వద్ద నుండి ఓ గన్ని బ్యాగును కొనుగోలు చేయాలంటే 30 రూపాయలు నుండి 40 రూపాయల వరకు ధర పలికే అవకాశం ఉంది. కానీ దళారి వ్యవస్థ పలు సొసైటీలలో ప్రెసిడెంట్ సి ఈ ఓ వారి ఒకే కమ్యూనిటీ చెందిన వారు కావడంతో వేల సంఖ్యలో గన్ని బ్యాగులను సొసైటీల నుండి రహస్యంగా తరలించినట్లు తెలుస్తుంది. నిజానికి ఓ రైతు గన్ని బ్యాగు కావాలని మర్యాదపూర్వకంగా అడిగినప్పుడు తమ ఆధార కార్డు మరియు సొసైటీ నందు సభ్యునిగా నమోదు అయిన రికార్డును పరిశీలన చేసిన పిమ్మటే వారికి గన్ని బ్యాగులను అందించే అవకాశం ఉంటుంది. కానీ దళారి వ్యవస్థ మాత్రం గన్ని బ్యాగులు కావాలంటే వారి వాహనంలో సొసైటీ అధ్యక్షులు సిఈఓ లోడింగ్ చేసి మరి అన్ని సహకారాలు అందించి మర్యాదపూర్వకంగా పంపిస్తూ ఉంటారు ఇటువంటి గన్ని బ్యాగుల కుంభకోణం నిజానికి ఏ అధికారిని ప్రశ్నించిన మా సంస్థ నందు ఎటువంటి అన్యాయాలు జరగలేదని అక్రమాలకు చోటు లేదని చెప్పుతూ మాట దాటేస్తూ ఉంటారు



సొసైటీలలో జరుగుతున్న కుంభకోణాలలో కొందరు (ఆర్టిఐ) సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సమాచారాన్ని ఇవ్వవలసిందిగా కోరితే సొసైటీల సమాచారం మా పరిధిలోని కాదు మాకు (హైకోర్టు) న్యాయస్థానం వారు ఎటువంటి సమాచారాన్ని ఫిర్యాదుదారునికి ఇవ్వవద్దని చెప్పిందని చెప్పటం నియోజకవర్గం లో ఓ సంచల ఆత్మకమే నిజానికి (ఆర్టిఐ) సమాచార హక్కు చట్టం 2005 నిబంధన ప్రకారం అన్ని బహిర్గతమే ఒక్క దేశ భద్రత రహస్యాలు తప్ప కానీ సొసైటీలలో జరుగుతున్న అక్రమాలను వెలుగులు తీయాలంటే సమాచార హక్కు చట్టం కచ్చితంగా వర్తిస్తుంది అన్న నిబంధనను ప్రభుత్వ పరమైన సెక్టార్ అయిన సొసైటీలలో కచ్చితంగా బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.ఇట్టి విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సివిల్ సప్లై డిఎం త్రినాధుని చరవాణి ద్వారా వివరణ కోరగా సొసైటీలోకి గన్ని బ్యాగులను ప్రభుత్వ పరంగా ఎన్ని వేలు బ్యాగులను సరఫరా చేసినప్పటికీ తిరిగి సొసైటీ వారు జిల్లా అధికారి యంత్రాంగానికి తిరిగి చెల్లించాల్సిందే లేనియెడల వారు వద్ద నుండి బ్యాగులకు అయ్యే ఖరీదును వారి వద్ద నుంచి రికీవర్ చేస్తామని తెలపడం జరిగింది.

## ధీర వనిత అహిల్యా బాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు కర పత్రం విడుదల

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 18, (తెలంగాణ పత్రిక):** సామాజిక సమరసత వేదిక, గజ్వేల్ శాఖ అధ్వర్యంలో గజ్వేల్ లోని ఉన్న బాలికల హాస్టల్లో లోక మాత, అహిల్యా బాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేశ్ బాబు మాట్లాడుతూ అహిల్యా బాయి హెూల్కర్ స్త్రీల సాధికారతకు, స్త్రీ స్వాభిమానానికి ప్రతీక అని తెలిపారు. మహారాష్ట్ర లోని చౌండి అనే చిన్న గ్రామంలో మేకలు, గొర్రెలు మేపుకునే సామాన్య కుటుంబంలో 1725 మే 31 తేదీన జన్మించిన ఆమె, తన ఎనిమిదవ ఏట ఇండోర్ రాజైన మలహర్ కోరిక మేరకు కండెరావును వివాహమాడి రాజభవనంలో ప్రవేశించిందని, తన మామగారైన మలహర్ రావు ప్రోత్సాహంతో యుద్ధ విద్యలు అభ్యసించిందని చెప్పారు. ఒకరి తర్వాత ఒకరు తమ కుటుంబ సభ్యులందరూ అకాల మరణం చెందడంతో ఆమె ధైర్యం వీడక ఇండోర్ మహారాణిగా పాలనా పగ్గాలు చేపట్టి స్వయం శక్తితో, ప్రతిభా పాటవాలతో అద్భుతమైన పాలన అందించి, మన దేశంలో విశిష్ట స్థానం పొందిన ధీర వనిత అని కొనియాడారు. కేవలం రాజ్య పాలన, శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా అనేక రంగాల్లో ఆమె ప్రవేశపెట్టిన సంస్కరణలు ఆదర్శ ప్రాయం అని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణతోపాటు రక్షణ పరంగా దేశాన్ని బలోపేతం చేయడం, ఫిరంగుల తయారి కర్మాగారం ఏర్పాటు చేయడం ఆమె దూరదృష్టి కి నిదర్శనమని పేర్కొన్నారు. స్త్రీల సాధికారతకు అనేక పథకాలు ప్రవేశపెట్టారు. వితంతువులకు పునరావాసం కల్పించడం, వరకట్న నిషేధ చట్టం చేయడం, మహిళా సైనిక దళాలను ఏర్పాటు చెయడం స్త్రీల సాధికారతకు నిదర్శనమన్నారు.రైతులు, చేనేత కార్మికులకు ప్రోత్సాహం, గిరిజనుల అభివృద్ధికి పాటుపడడం లాంటివి ఆమె సర్వజన సమభావనకు నిదర్శనమని తెలిపారు. ప్రజలకు సమ న్యాయం అందించి న్యాయ ప్రియగా పేరుగాంచిందని అన్నారు. తన రాజధానిని ఇండోర్ నుండి ఆధ్యాత్మిక స్థలంగా పేరు గాంచిన మహేశ్వరం పట్టణానికి తరలించి, సాంస్కృతికంగా అభివృద్ధి చేసిందని, దేశంలో శ్రీనగర్ నుండి రామేశ్వరం వరకు, కాశీ విశ్వనాథ్ ఆలయం నుండి సోమనాథ్ ఆలయం వరకు వందకు పైగా ఆలయాలను పునరుద్ధరించారని పేర్కొన్నారు. అనేక ధర్మ సత్రాలు కట్టించారని, ఈ సేవలన్నీ ఆమె తన వ్యక్తిగత ఆస్తుల ద్వారా వచ్చిన ఆదాయంతో చేశారే కాని ప్రభుత్వ ధనాగారం నుండి ఒక్క రూపాయి వాడలేదని తెలిపారు. ఆమె చేసిన ఆధ్యాత్మిక, ధార్మిక సేవలు అనితర సాధ్యమని కొనియాడారు. ఆమె పొరుగు రాజ్యాలతో స్నేహంగా వుండే వారని, హిందూ రాజులు ఒకరిపై ఒకరు యుద్దాలు చేయడం వంటి సంఘటనలు జరిగినప్పుడు ఆమె బాధపడేవారని, ముస్లింలు హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి మజీదులు కట్టడం కాకుండా వేరే స్థలాల్లో కట్టుకోలేరా అని మదనపడేవారని చెప్పారు. తన అవసాన దశలో మహేశ్వరంలోని మహాదేవుని ఆలయంలో శివనామ స్మరణ చేస్తూ 1795 ఆగష్టు 13 న శివైక్యం చెందారని ఆయన స్పష్టం చేశారు. ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని తెలిపారు.



సామాజిక సమరసతా వేదిక గజ్వేల్ అధ్యక్షుడు డాక్టర్ మంద సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వక్రీకరించి రాయబడిన చరిత్రను మనకు బోధించారనీ, దాని వల్ల అనేక మంది దేశభక్తుల చరిత్ర మరుగున పడిందని తెలిపారు. సామాజిక సమరసత వేదిక సభ్యులు కొండపర్తి భాస్కరాచారి మాట్లాడుతూ మన హైందవ సంస్కృతి, సంప్రదాయాలు నాశనం చెయ్యడం కోసం మెకాలే ప్రవేశ పెట్టిన విద్యా విధానం వల్ల నేటి యువతరం ఇంగ్లీష్ కల్చర్ కు అలవాటు పడిపోయారని, హిందూ ధర్మ రక్షణ కోసం తన జీవితం అంకితం చేసిన లోకమాత అహిల్యా బాయి హెూల్కర్ ను ఆదర్శంగా తీసుకొని మన హిందూ ధర్మం, సంస్కృతీ, సంప్రదాయాలు ఆచరిస్తూ వాటిని కాపాడుకోవడం కోసం నేటి యువతరం కంకన బద్ధులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జ్యోతి, విద్యార్థినుల పాల్గొన్నారు.

## గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 50 బీజేపీ క్రియాశీల సభ్యత్వాలు



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 18, (తెలంగాణ పత్రిక):** గజ్వేల్ బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి, బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు, బీజేపీ సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ ఆఫీసర్ కుడిక్యాల రాములుకు గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి సంబంధించి 50 క్రియాశీల సభ్యత్వాలను బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సభ్యత్వ ఇంచార్జ్, గజ్వేల్ పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు నాయిని సందీప్ కుమార్, క్రియాశీల సభ్యత్వాల ఇంచార్జ్, గజ్వేల్ పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మద్దురి నరసింహా ముదిరాజ్ పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-** అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లో విధుల్లో ఉన్న పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి సూచించారు. సోమవారం ఆయన మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ తో కలిసి జిల్లాలోని కోటపల్లి మండలం రాపాన్ పల్లి వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని కోటపల్లి మండలం రాపాన్ పల్లి లో చెక్ పోస్ట్ ను గత కొద్ది రోజులుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చెక్ పోస్ట్ లో ఇద్దరు ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది ఆయుధాలను కలిగి, 24/7 పకడ్బందీగా, అప్రమత్తంగా ఉంటూ, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి, అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 4 లక్షల విలువ చేసిన మద్యాన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా పక్క రాష్ట్రాల నుండి ధాన్యం రవాణా కాకుండా సివిల్ సప్లై విభాగం చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంయుక్తంగా మహారాష్ట్ర నుండి ధాన్యం వాహనాలు వస్తే, వాటిని తనిఖీ చేసి, సివిల్ సప్లై అధికారుల ఆదేశాల మేరకు వాటిని తిరిగి పంపించడం జరిగిందని తెలిపారు. అనంతరం వాహన తనిఖీల సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడం తోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించడంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఎస్ఐ సుబ్బారావు, వెంకటకృష్ణ లు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:18( తెలంగాణ దినపత్రిక )**కౌడిపల్లి సమగ్ర కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటిని మినాయించకుండా పక్కాగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నిర్వాహకులకు ఆదేశించారు.సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల వివరాల కోసం నిర్వహిస్తున్న సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.సర్వే వివరాలను క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్ లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు,ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపీఓ కలిముల్లా,గ్రామ కార్యదర్శి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు



## డీలర్ల ఎంపిక గడువు పొడిగింపు

**సబ్ కలెక్టర్ నారాయణ అమిత్**

**తెలంగాణ పత్రిక మిర్యాలగూడ నవంబర్ 18:**రేషన్ దుకాణా డీలర్ల ఎంపిక నియామకమునకై ఆఖరు తేదీని తొలగిస్తున్నట్లు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు.మిర్యాలగూడ డివిజన్ లో గల మండలములలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న (30) ప్రభుత్వ చౌక ధరల దుకాణములను నడుపుటకు గాను డీలర్ల నియామకము కొరకు దరఖాస్తులను దాఖలు చేయుటకు 2004 నవంబర్ 1న తేదీన ప్రకటన జారీ చేయనైనది. దరఖాస్తులను నవంబర్ 4 నుండి 18 వరకు దరఖాస్తులు దాఖలుకు కోరటం జరిగినది.సమగ్ర కుటుంబ సర్వే,వరి పంట కోతల పనుల కారణాల వల్ల ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక ధరల దరఖాస్తులు దాఖలు చేయుటకు గడువు 2024 నవంబర్ 25 సాయంత్రం 5:00 గంటల వరకు పొడిగిస్తూ అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఇకముందు ఎలాంటి గడువు పొడిగింపు ఇవ్వబడదు.మిర్యాలగూడ డివిజన్ ప్రజలు సంబంధిత తహశీల్దార్,గ్రామ పంచాయతీ మండల పరిషత్ సబ్-కలెక్టర్ కార్యాలయం,జిల్లా కలెక్టర్ (పౌ.స.), నల్లగొండ కార్యాలయ,శాసన సభ్యులు, మిర్యాలగూడ ,నాగార్జున సాగర్ నియోజక వర్గం నోటీస్ బోర్డుల ద్వారా ప్రజలకు సమాచారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు.




## వడ్లకు 500 బోనస్ పడ్ల రైతులు ఎమ్మెల్యే కలసి ధన్యవాదాలు తెలిపిన బోర్లం గ్రామ రైతులు

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 18 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బోర్లం గ్రామ రైతులు రాష్ట్ర ప్రభుత్వంసన్న రకం వడ్లకు 500రూ ల బోనస్ ఇచ్చిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కలిసి రైతు కండువా సారుకు వేసి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపినబోర్లం రైతులు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు బాన్సువాడ సొసైటీ చైర్మన్ క్రిష్ణా రెడ్డి బాన్సువాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రే నర్సింలు,మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు,రాజేశ్వర్ గౌడ్,మంద శ్రీనివాస్,మన్నె చిన్న సాయిలు బోర్లం గ్రామ నాయకులు



సయ్యద్ సులేమాన్ గ్రామ రైతులు గాండ్ల దత్తు,మంద గంగాధర్,బాబూమోహన్ బేగరి బాలయ్య,ఖాసీం,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## .ముస్తఫానగర్ పాఠశాలలో మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులు..

**..బహిరంగంగానే మూత్ర విసర్జన..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 17:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో 170 మంది విద్యార్థులు చదువుతూ ఉండగా వారికి మూత్రశాలలు లేక వారు స్కూలు మైదానంలోని బహిరంగ ప్రదేశాలలో మూత్ర విసర్జన చేస్తున్నారు ఈ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినిలకు కూడా మూత్రశాలలు లేకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నారు అధికారులు వెంటనే స్పందించి ఇప్పటికైనా మూత్రశాలలను నిర్మించాలని స్థానికులతో పాటు ముస్తఫానగర్ స్థానికులతో పాటు మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ కోరారు



# సముద్రాలు దాటుతున్న చౌక బియ్యం!



ఖమ్మం: రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు వీటిని ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోంది. ఈ బియ్యం జిల్లా, రాష్ట్ర సరిహద్దులు దాటి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవులకు చేరుతోంది. అక్కడి నుంచి నౌకల్లో ఆఫ్రికా దేశాలకు దర్జాగా రవాణా అవుతోంది. బియ్యం మాఫియాలో రేషన్ డీలర్ల నుంచి అనేక మంది అక్రమ వ్యాపారులు, కొందరు మిల్లర్లు పాలుపంచుకుంటున్నారు. కార్డుదారులు చాలామంది ఉచిత బియ్యాన్ని రేషన్ డీలర్లకే ఇచ్చేసి కిలోకి రూ.5 చొప్పున తీసుకుంటున్నారు. డీలర్లు ఇలా పోగేసిన బియ్యాన్ని కొందరు అక్రమ వ్యాపారులు లారీల్లో ఓడరేవులకు తరలిస్తున్నారు. ఖమ్మంలో ఒక పేరుమోసిన వ్యాపారి, పొరుగున ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన మరో వ్యాపారి కలసి ఇలా ఉచిత బియ్యాన్ని సేకరించి లారీల్లో ఓడ రేవులకు తరలిస్తూ కొన్నేళ్లుగా రూ.కోట్లకు పడగలెత్తినట్లు తెలుస్తోంది. కొన్నాళ్ల క్రితం ఈ ఇద్దరు వ్యాపారులు విడిపోయినట్లు సమాచారం. ఖమ్మంలోని బియ్యం వ్యాపారి ఒక ప్రముఖ రేషన్ డీలర్‌తో కలిసి అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన వ్యాపారి ఉన్నతాధికారులకు ఉప్పందిస్తున్నట్లు ఖమ్మంలోని అక్రమార్కులు అనుమానిస్తున్నారు. ఇటీవల కాలంలో బియ్యం లారీలు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పట్టుబడ్డాయి. ఖమ్మంలోని జంట వ్యాపారులు రూటు మార్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ఇలాంటి బియ్యం లారీలు ఖమ్మం జిల్లా మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్లే సమయంలో అధికారులకు పట్టుబడుతున్నాయి. ఉచితంగా ఇచ్చే దొడ్డు బియ్యం తినేవారు తక్కువగా ఉన్నారు. అందుకే రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. జిల్లాలో బియ్యం అక్రమ రవాణా, చౌకధరల దుకాణాల తనిఖీ తదితర సంఘటనల్లో పౌరసరఫరాలశాఖ అధికారులు ఈ ఏడాది వరకు 129 కేసులు నమోదు చేశారు. 2264.48 క్వింటాళ్ల చౌక బియ్యం స్వాధీన పరుచుకున్నారు. ఇందులో బియ్యం అక్రమ తరలింపు సంఘటనల్లో 70 కేసులు నమోదయ్యాయి. రూ.16.30 లక్షల విలువైన బియ్యం, రూ.54.98 లక్షల విలువైన 26 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పీడీఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం) బియ్యం అక్రమ రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేశాం.మా సిబ్బంది రాత్రిళ్లు సంచరిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి ఖమ్మం జిల్లా మీదుగా ఏపీలోకి అక్రమ బియ్యం తరలిస్తున్నారు. వాటిని నిలువరించేందుకు ప్రయత్నిస్తున్నాం. మరోవైపు పోలీసులు దాడులు జరుపుతున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 129 కేసులు నమోదు చేశాం. వాహనాలను పోలీస్ స్టేషన్లలో అప్పగించాం. కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాతే వాహనాలు విడిచిపెడుతున్నాం.

# పనిచేసే వారికి గుర్తించి పదవులు ఇచ్చినట్లయితే ఆ పదవులకు న్యాయం జరుగుతుందని

## మాజీ కో ఆప్షన్ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ హకీమ్

**బాన్సువాడ ఆర్సి నవంబర్ 18 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెల్ల రవికుమార్ ను ఘనంగా సత్కరించారు తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెల్ల రవికుమార్ ను నియమించినందుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 25 ఏళ్లుగా ఉన్న ఆయన అందించిన సేవలను కొనియాడారు ఉపాధ్యాయునిగా పాఠశాల నిర్వాహకునిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని గుర్తు చేశారు సీనియర్ జర్నలిస్టుగా 25 సంవత్సరాల పాటు సమాజ సేవలో కొనసాగారని ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కథనాలు రాసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు పనిచేసే వారికి ఏ రంగంలో అయినా పదవులు లభిస్తే వాటికి న్యాయం జరుగుతుంది అన్నారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థ అధిపతికి రాష్ట్రస్థాయి పదవి లభించడం అభినందనీయ మన్నారు కాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ అర్షద్ సో హెల్ సమీర్ తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**కోరుట్ల తెలంగాణ పత్రిక నవంబర్ 18**కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురికి మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 189 మంది లబ్ధిదారులకు 1,89,21,924 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాలు ఇష్టారాజ్యం.. పనులు అస్తవ్యస్తం..?




మిర్యాలగూడ,:కోదాడ నుంచి జడ్చర్ల వరకు నిర్మిస్తున్న 167 నంబరు జాతీయ రహదారి విస్తరణ పనుల్లో విద్యుత్తు లైన్ల మార్పిడి ప్రక్రియలో నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. కోదాడ– జడ్చర్ల రహదారిని పట్టణంలో వంద అడుగుల మేరకు విస్తరించాలి. దీనికి రెండువైపులా మురుగు కాల్వ నిర్మించి విద్యుత్తు స్తంభాలను పక్కకు జరిపి, నూతన విద్యుత్తు టవర్లు అమర్చి, తీగలను ఏర్పాటు చేయాల్సి ఉంది. పట్టణంలో విస్తరణ పనులకు రూ.54 కోట్లు కేటాయించారు. పట్టణంలోని ఎఫ్‌సీఐ సమీపం నుంచి రాజీవ్ కూడలి మీదుగా ఈదులగూడెం వరకు రహదారి విస్తరించేందుకు నిర్ణయించారు. రహదారిని మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డు మీదుగా వెళ్లేలా ఏర్పాటు చేయగా.. నిబంధనల మేరకు మిషన్ భగీరథ పైపులైన్లు పక్కకు జరపటంతో పాటు విద్యుత్తు స్తంభాలను పక్కకు జరిపించటం, ఫుట్‌పాత్ నిర్మించి 7 అడుగుల మేరకు రెండువైపులా మురుగుకాల్వ నిర్మించాల్సి ఉంది. పాత విద్యుత్తు స్తంభాలు మార్చి వాటి స్థానంలో 79 ఎం–6 టవర్లు, 106 ఎం–3 టవర్లు, 11 మీటర్ల స్తంభాలు 180, 9.1 మీటర్ల స్తంభాలు 66 ఏర్పాటు చేయాలని గుత్తేదారుకు అధికారులు ఒప్పందం చేశారు. రహదారి విస్తరణలో విద్యుత్తు టవర్ల మార్పిడి పనులను గుత్తేదారు పలువురు సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించారు. సబ్‌కాంట్రాక్టులు పొందిన వారు కనీసం నిబంధనలు పాటించకుండా విద్యుత్తు లైన్ల పనులు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎం–6 టవర్లు వేయాల్సిన చోట ఎం– 3 వేయటంతో పాటు ఎత్తు తగ్గించి, లోపల భాగంలో దిమ్మెలు సైతం తగ్గించి నిర్మిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో పురపాలిక ఛైర్మన్ తిరునగరు భార్గవ అప్పటి కమిషనర్ పూర్ణచందర్, డీఈ సాయిలక్ష్మి మురుగుకాల్వ నిర్మాణ పనులను పరిశీలించి పనుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విస్తరణ పనులు ఒక్కోచోట ఒక్కో రకంగా జరుపుతున్నారని నిర్ణీత కొలతలు పాటించటం లేదని సైతం ఆరోపించటం సమస్య తీవ్రతకు అద్దం పడుతుంది. నిబంధనల మేరకు చేయకపోతే బిల్లులు నిలిపివేస్తాం.. నిబంధనల మేరకు పనులు చేయకపోతే బిల్లులు చేయకుండా నిలిపివేస్తాం. ఎం–6 టవర్ల స్థానంలో ఎం– 3 టవర్లు ఏర్పాటు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై ఒప్పందం ప్రకారం పరిశీలిస్తాము. పాత తీగలు అమర్చిన విషయం ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

# చెత్త సేకరణ సరే.. సేంద్రియ ఎరువు ఏది?




వేములవాడ: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చడంతో పాటు గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా డంపింగ్ యార్డు, కంపోస్ట్ షెడ్లను నిర్మించింది. అయితే వీటి నిర్వహణను గాలికి వదిలేయడంతో రూ.లక్షలు వెచ్చించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా మారాయి. మరోవైపు పంచాయతీలకు ఆదాయం సమకూరడం లేదు. జిల్లాలో 255 కంపోస్టు షెడ్లు ఉన్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి ఒక్కో గ్రామ పంచాయతీలో రూ. 2.50 లక్షల వ్యయంతో వీటిని నిర్మించారు. చెత్తను తరలించడానికి ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టరును కొనుగోలు చేశారు. రోజూ తడి, పొడి చెత్తను సేకరించిడంపింగ్ యార్డుకు తరలించాలి. అక్కడ తడి,పొడి చెత్తను వేరు చేసి తడిచెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేయాలి. ఎరువును హరితహారం మొక్కలకు వినియోగించాలని భావించారు. మిగిలిన ఎరువును రైతులకు కిలో రూ. 10 చొప్పున విక్రయించి వచ్చిన ఆదాయాన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు వినియోగించాల్సి ఉంది. అయితే ఆచరణలో మాత్రం ఇది అమలు కావడం లేదు. చెత్తను క్రమ పద్ధతిలో సేకరించాలని గ్రామ పంచాయతీ నుంచి ఇంటింటికీ రెండు బుట్టలు పంపిణీ చేశారు. తడి, పొడి చెత్తను వీటిలో వేర్వేరుగా వేయాలి. వీధుల్లోకి వచ్చే చెత్త సేకరణ వాహనాలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాల్సి ఉంది. షెడ్డులో కాయగూరలు, ఆకుకూరల వ్యర్థాలు, కుళ్లిన పండ్లు తడి చెత్తగా వేరు చేయాలి.ప్లాస్టిక్, అట్ట ముక్కలు తదితర వాటిని పొడి చెత్తగా వేరు చేయాలి. వీటిని విభాగాల వారీగా కేటాయించి అలా వేరు చేసిన వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువు తయారు చేయాలి. అధికారుల పర్యవేక్షణ లోపంతో మెజార్టీ పంచాయతీల్లో అమలు కావడం లేదు. పలు గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించడం లేదు. గ్రామాల్లో రోడ్ల వెంట, గ్రామ శివార్లలో దర్శనమిస్తుంది. ఉన్నతాధికారులు స్పందించి డంపింగ్ యార్డుల నిర్వహణను పూర్తిస్థాయిలో చేపట్టడంతోపాటు సేంద్రియ ఎరువు తయారీ ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తెల్లబంగారం.. అన్నింటికీ ఆధారం



హనుమకొండ:ప్రాముఖ్యాన్ని గుర్తించడంతో పాటు పత్తిపై అవగాహన పెంచేందుకు, సాగును ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏటా అక్టోబరు 7న ప్రపంచ పత్తి దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది పత్తి దినోత్సవం ఉద్దేశం 'కాటన్ ఫర్ గుడ్'. దీనిని ప్రపంచ వాణిజ్య సంస్థ, యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్, ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ సంయుక్తంగా నిర్ణయించారు. ఉమ్మడి వరంగల్‌వ్యాప్తంగా రైతులు పండించే ప్రధాన పంట పత్తి.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 5,13,289 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేయగా.. 4,10,632 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వస్తుం దని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. అంతర్జాతీయ పత్తి సలహా కమిటీ(ఐసీఏసీ) అంచనా ప్రకారం.. రైతు పండించిన ఓ టన్ను పత్తి అయిదుగురికి ఏడాది పొడువునా ఉపాధి కల్పిస్తోంది. వైద్య రంగం, పశుగ్రాసం, వంటనూనె పరిశ్రమలతో పాటు వస్త్ర పరిశ్రమలకు ఇది ముడిసరకు. వ్యవసాయం, తయారీ, రిటైల్ రంగాల్లో ఉద్యోగాలను సృష్టిస్తోంది. ఉమ్మడి జిల్లాలో ప్రత్యక్షంగా 10 వేల మందికి, పరోక్షంగా 20 వేల మందికి పైగా పత్తి పరిశ్రమ ఉపాధి కల్పిస్తుంది. రైతులు, కూలీలతో పాటు వ్యాపారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఫిట్టర్లు, ప్రెస్సింగ్, జిన్నింగ్ ఆపరేటర్లు, హమాలీలు, మార్కెటింగ్‌శాఖ, వస్త్ర పరిశ్రమ, తదితర అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న వారికి ఉపాధి లభిస్తోంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 55 జిన్నింగ్ మిల్లులుండగా.. ఒక్కో మిల్లులో సుమారు 150 మంది పనిచేస్తూ.. తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్‌లో పండిన పత్తిని వ్యాపారులు వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇక్కడి నుంచి స్పిన్నింగ్ చేసిన దూది బేళ్లు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, వియత్నాం, చైనా దేశాలకు ఎగుమతి అవుతుంది. పత్తి నుంచి వేరుచేసిన గింజలను వంట నూనె, పశువుల దాణా తయారీ కోసం హరియాణా, పంజాబ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు వ్యాపారులు ఎగుమతి చేస్తుంటారు. పత్తి అనగానే మనకు తెల్లని దూది మాత్రమే స్ఫురిస్తుంది. ఆ దూదిని రంగురంగుల్లో పండించేందుకు పరిశోధకులు ప్రయత్నిస్తున్నారు. నాగపూర్‌లోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రిసెర్చ్ సంస్థ, దార్వాడలోని అగ్రికల్చరల్ సైన్సెస్ యూనివర్సిటీలకు చెందిన నిపుణులు రంగుల పత్తి వంగడాలను సృష్టించి, ఏడేళ్లుగా వివిధ ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా పండిస్తున్నారు. సహజసిద్ధంగా పత్తికి రంగు రావడంతో.. అదనంగా పత్తి దారాలకు రంగు నీళ్లలో ముంచాల్సిన అవసరం ఉండదు. దాంతో జల కాలుష్యాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో పత్తి ఆధారిత, అనుబంధ పరిశ్రమలు లేకపోవడంతో ఇక్కడ పండిన దిగుబడులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. పరిశ్రమల ఏర్పాటుతో ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు రవాణా భారం తగ్గుతుంది. యూరియా సంచుల్లో రైతులు పత్తిని తీసుకురావడం వల్ల తెల్లని ప్లాస్టిక్ వ్యర్థాలు పత్తిలో కలిసిపోతున్నాయి. స్పిన్నింగ్ మిల్లులు అలాంటి పత్తిని తిరస్కరిస్తున్నాయి. ప్రభుత్వం యూరియా బస్తాల రంగును మార్చడం ద్వారా ఈ సమస్య పరిష్కరించవచ్చు.

# కాగిత రహిత సేవలకు శ్రీకారం



కొత్తగూడెం:పర్యావరణ హితానికి సింగరేణి పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఉపరితల గనుల కోసం అడవులను తొలగిస్తూ, భూగర్భంలో ఉత్పత్తిని వెలికితీస్తూ అనివార్యంగా పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తున్న ఆ సంస్థ.. మరోవైపు సాధ్యమైనంత మేర పచ్చదనం పెంపు, కాలుష్య నివా రణ చర్యలు చేపడుతోంది. మురుగు నీటిశుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసింది. పర్యావరణ హిత చర్యల్లో భాగంగా 'కాగిత రహిత సేవలకు' తాజా గా నాంది పలికింది. ఇందులో భాగంగా త్రీఇంక్లైన్‌లో ఏర్పాటైన ఏరియా జీఎం కార్యాలయంలో తొలిసారిగా ఈ సేవలను ప్రవేశపెట్టేందుకు నిర్ణయించింది. ప్రత్యేకంగా 'శాప్' తదితర సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధిపరుస్తున్న యాజమాన్యం ఉద్యోగులకు శిక్షణ ఇస్తోంది. కొత్తగూడెంలో రూ.2 కోట్లతో కొత్తగా ఏరియా జీఎం కార్యాలయం నిర్మించారు. ఏరియా పరిధిలోని అన్ని కార్యాలయాలు, గనులు దీనికి అనుసంధానమై ఉంటాయి. ఎలాంటి సమాచార లోపం లేకుండా పనులు కొనసాగించే ఉద్దేశంతో డిజిటలైజ్డ్ కార్యాలయంగా తీర్చిదిద్దుతున్నారు. ఉద్యోగుల హాజరు నుంచి జీఎం స్థాయి అధికారి వరకు జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇక ఆన్‌లైన్‌లో.. కాగితం ముక్కతో పని లేకుండా నిర్వహిస్తారు. దీంతో ఎక్కడేం జరుగుతుందో జీఎం కార్యాలయం నుంచి క్షణాల్లో పర్యవేక్షించే వెసులుబాటు ఏర్పడుతుంది. సమాచార జాప్యం, లోపం వంటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల్లో ఈ విధానాన్ని ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది.

సింగరేణిలో మాత్రం ఈ ఘనతను ఏరియా జీఎం కార్యాలయం తొలిసారి దక్కించుకోనుంది. మరికొద్ది రోజుల్లోనే ఈ కార్యాలయం అందుబాటులోకి రానుంది. కార్యాలయానికి వచ్చే ఉత్తర్వులు, సర్క్యులర్లు, నోట్ఫైల్స్ ఇక్కడి నుంచి ఇతర కార్యాలయాలు, అధికారులకు వెళ్లే ప్రతిపాదనలు, అభ్యర్థనలు వివిధ విభాగాలకు ఇకపై కాగితపు ఫైల్స్ రావు.

టేబుల్స్‌పై దస్త్రాలు కనిపించవు. కేవలం ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతా యి. ఇందుకోసం అధికారులు, సిబ్బంది తహసీల్దార్ తరహాలో డిజిటల్ సంతకాలు వాడతారు.

# ఖమ్మంలో వేగం.. భద్రాద్రిలో మందగమనం



కొత్తగూడెం:కొత్తగూడెం కలెక్టరేట్: ప్లాట్లు, లేఅవుట్ అనుమతి లేని స్థలాలను క్రమబద్ధీకరించేందుకు భారాస ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం అవకాశం కల్పించింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. క్రమబద్ధీకరణ చేపట్టే క్రమంలో తలెత్తిన వివిధ సమస్యల వల్ల ప్రక్రియ నిలిచిపోయిన విషయం విదితమే. గతేడాది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఎల్ఆర్ఎస్ అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది. అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తిచేయాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ ఏడాది ఆగస్టులో కలెక్టర్లను ఆదేశించారు. అధికారులు పరిశీలన ప్రక్రియలో నిమగ్నమైనా ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించటం లేదు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ఖమ్మం జిల్లాలో జోరందుకోగా.. భద్రాద్రి జిల్లాలో మందగమనంగా సాగుతోంది. ఖమ్మం కార్పొరేషన్, మున్సిపాలిటీలు, సుడా, గ్రామపంచాయతీల వారీగా మొత్తం 98,270 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ప్రస్తుతం సుమారు 7,500 దరఖాస్తులు మాత్రమేఅధికారుల పరిశీలనలో ఉన్నాయి. భద్రాద్రి జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు పురపాలికల పరిధిలో 9,461 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో3,328 దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. 419 దరఖాస్తులకు అనుమతులివ్వగా 331 దరఖాస్తులను తిరస్కరించారు. 6,133 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చిన వాటిలో 8,779 దరఖాస్తులు పాల్వంచ పురపాలికకు చెందినవి కావటమే గమనార్హం. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పురపాలిక, నీటిపారుదల, రెవెన్యూ శాఖల సమన్వయంతో సాగుతోంది. ధికారులు పరిశీలన ప్రక్రియలో నిమగ్నమైనా ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించటం లేదు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ఖమ్మం జిల్లాలో జోరందుకోగా.. భద్రాద్రి జిల్లాలో మందగమనంగా సాగుతోంది. ఖమ్మం కార్పొరేషన్, మున్సిపాలిటీలు, సుడా,గ్రామపంచాయతీల వారీగా మొత్తం 98,270 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ప్రస్తుతం సుమారు 7,500 దరఖాస్తులు మాత్రమే అధికారుల పరిశీలనలో ఉన్నాయి.గతంలో మూడు శాఖలకు సంబంధించిన అధికారులు ఒక్కొక్కరు ఒక్కోసారి పరిశీలనకు వెళ్లేవారు. ప్రస్తుతం మూడు శాఖల అధికారుల ఒకేసారి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశించింది. లేఅవుట్లు, ప్లాట్లు శిఖం భూమిలో లేనట్లు నీటిపారుదలశాఖ అధికారులు ఇచ్చే ఎన్ఓసీ (నిరభ్యంతర ప్రతం) జారీలో జాప్యం జరుగుతోందని యంత్రాంగం చెబుతోంది.అందుకే దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపరిశీలనకు దరఖాస్తుదారులెవరూ ఆసక్తి చూపటం లేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

# నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



గుండాల: ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి బిక్కేరు వాగు వద్ద బ్రాహ్మణపల్లి–పారుపల్లి చెక్ డ్యాం వద్ద ప్రవహిస్తున్న గోదావరి జలాలలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రాంతానికి గోదావరి జలాలే శరణ్యమని, ఈ ప్రాంతానికి గోదావరి జలాలు రప్పించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానన్నారు. రాష్ట్ర మంత్రుల చొరవతో గంధమల్ల రిజర్వాయర్ నుంచి గుండాల, ఆత్మకూరు మండలాలకు సాగు నీరు అందుతోందన్నారు. ఆలేరు ప్రాంతానికి సాగునీరు తెస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు గోదావరి జలాలు తీసుకువచ్చానని దీంతో తన కల సాకారం అయ్యిందన్నారు. చెరువులు, కుంటలు నిండడం వల్ల భూగర్భజలాలు పెంపొందుతాయని తద్వారా బోర్లు, బావుల్లో నీరు సమృద్ధిగా దొరుకుతాయన్నారు. ఆరు నెలల్లో బునాదిగాని కాలువ పనులు ప్రారంభించి ఆత్మకూరు మండలానికి సాగు నీరు అందివ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి, నూనెముంతల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, గుండాల, ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు ఏలూరి రాం రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణారెడ్డి, రావుల హరితాదేవి, తండ మంగమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉట్ల భిక్షం, మాజీ జడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా, ఆల్డా మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, ఆల్డా మాజీ డైరెక్టర్ ఇమ్మడి దశరథ, ఎస్సీ సెల్ అ?ధ్యక్షుడు కుమ్మరికుంట్ల రాజరత్నం, తుమ్మ డెన్నీసరెడ్డి, మాజీ ఎంపీటీసీ బండ హంసమ్మ, నాయకులు అయిలయ్య, యాదగిరి, సిద్దయ్య, నాగేష్, మల్లేశం, నర్సింహాచారి హనుమంతు, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## ఆడదూడలు పుట్టేలా.. కృత్రిమ గర్భధారణ

నల్గొండ: కృత్రిమగర్భధారణ(ఏఐ)తో ఆడదూడలే పుట్టేలాచేస్తున్న ప్రయోగాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో విజయవంతమయ్యాయి. లింగ నిర్ధారిత వీర్య నాళికలతో పశుగణాభివృద్ధి సంస్థ ఈ ఘనత సాధించిం ది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి 58 ఆడదూడలు పుట్టాయి. తక్కువ ఖర్చుతో 90 శాతం కచ్చితత్వంతో అధిక పాల దిగుబడి సామర్థ్యం గల మేలు జాతి ఆడదూడలు పుట్టించి పాడి రైతుల ఆదాయం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్‌ను తీసుకొచ్చింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డీఎల్‌డీఏ ఆధ్వర్యంలో గత ఏడాదిలో లింగ నిర్ధారిత కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ పథకంలో 2078 పశువులకు కృత్రిమ గర్భధారణ చేశారు. ఈ విధానంలో 90 శాతం ఆడ దూడలు పుట్టే అవకాశం ఉంది. ఆడ దూడల సంఖ్య పెరిగితే పాల దిగుబడి వృద్ధి చెంది పశు పోషకులకు ఆదాయం సమకూరుతుంది.